ఆగష్టు, 2009

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 1 సంచిక: 7 పేజీలు: 64 వెల: రూ. 20/-

## గ్రామీణ నీటి సరఫరాలో విప్లవాత్మక ప్రయోగం

ఆగష్టు 15న ప్రారంభం



రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి

శ్రీ వట్టి వసంత కుమార్

ంటం_ఇవ్వ ల ఎలి ఎజీల్ల....



# గామీణ ˆథలు, వ స ˆథల పోటీ

నవ్వు పుట్టించే మిమర్శక ˆథ సనం ˆథదే. అయితే, ఒ నుంచి ఒ నువా దయిట్లు... మంచి ˆథలు ˆంద్రయిపోతున్నాయి. అందువల్ల మంచి ˆథని ఎటం ˆటాల్సి ఉన్న ˆ ఎలన్' పిా ˆప్రఠిలుంచింది.

స దీప వళి సందర్భంగా గామీణ ˆథలు, వ స్య ˆథలు అనే రెండు విభాగాల్లో పోటీ ప్రరతున్నాము. గామీణ నేపథ్యం ' ఉండి, గామీణ వృ త్తి వంతుల్ని వా బింబించే ˆథలు ఒˆ విభాగంలను, వ స్య ˆథలను మరొˆ విభాగంలను పరిగణనల సోలుకోవటం ఋగ్తు తుంది.

## బహుమతుల వివరాలు



| | |
|---|---|
| రెండు విభాగాలకు విడివిడిగా ఈ క్రింది విధంగా బహుమతులుంటాయి. | |
| ప్రథమ గామీణ ˆథ | రూ 15,000 |
| ప్రథమ వ స్య ˆథ | రూ 15,000 |
| ద్వితీయ ప్రథమ గామీణ ˆథ | రూ 10,000 |
| ద్వితీయ ప్రథమ వ స్య ˆథ | రూ 10,000 |
| తృతీయ ప్రథమ గామీణ ˆథ | రూ 8,000 |
| తృతీయ ప్రథమ వ స్య ˆథ | రూ 8,000 |
| రెండు విభాగాలలో మ డు ˆనో లక్షన తివిాలు ఒలు (ఒకొˆˆథ ) | రూ 5,000 |
| సాధారణ ప్రచురణకు ఎంపికైన గామీణ, వ స్య ˆథలకు | రూ 2,000 |



**గామీణ, వ స ˆథల పోటీ నిబంధనలు ఎంపిక విధానం గురించి ఈ క్రింది సూచనలను గమనించాలి:**

★ˆథలు నింద ఎరొˆ చిరునామా కు ఉండాలి. 1వ తేదీ లోగా అందే విధంగా ఎంపాలి.

★ ఔ రీరీంల్పి ˆథలయిన ఎంపవచుు ★ రెండు విభాగాల పోటీలలను ఎల్లనవచుు

★ˆథ రాతప్రతి మీద ˆథ ఎవ్వ వస్తితుమే గిండ లి. ఒప్రతుతుత ఎవ్వ ˆథ స్తుతు ఎరిచే వమీ ప్తితులు వుంటటు లు.

★ˆథ్బ డవి చే రాతలు A4 సైజు పేజీల 6 పేజీలు మించకూడదు. తెలుక మించిన ˆథలను పరిశీలించటం ఉండదు.

★ పేజీని ఒక వైపు రీవే వ్రాయమే, దన్న అంక్షరయ్యే విధంగా, స్పష్టంగా రాయాలి.

★ సవ ˆ అంశిల్తో ఎటు అప్ప అంశిల ఉహాథలు ఎంపవచుు అశ్లీలత, అసభ్యతలు క లమ్మ లను ఒచకౌటపోంటులు, ంˆయతులు, వ్యన్నిగత దూషణ, మిలిత్తుతం లేకుండ 'ఉండే' ఉండాలి థలు ఎంపాలి.

★ పోటీని ఎంపˆ థలు ఎలు ్ లుగు సంసరా నిర్గంగా గిండ లి. అనువాదాలు చుటు న ˆథానుకరణలు, విదేశీ సంసరీతి ˆథలు వా ఎలించకూడదు. అను దృష్టి గానే గాఇ్రతతో కూడిన ˆథానుశిల క ద ర్లగా గిండ లి.

★ ఎంపˆ థలు ఉహాటువంటవంత్కి సత్యుతు లు గిండవు. ఎంపˆథాప ఎంపించినలు ˆథలనుంచి ఎంప ఎలప్ప సోఖుక నేప ఉ అందుక అవసరమైన స ంపులు అంటించిన ˆవర్లను కూడ పంపి చేయాలి.

★ న్యాయనిర్ణేతలు మిటి విమే తివిామా పొందే ˆథలను ప్రచురిస్తుంది.

★ ఎంపవాన థలు ఎవ్వ ఎలన్' పిా ల ఎచుత్తు కావు యి.

★ˆథల ఎలిత్తి లను తో తిర్ 2009 ఉన్న ఎలన్' పిాˆల చటవచుు

చిరునామా :
**ఎడిటర్, స ˆ ఎలన్'**
ఎ.ఎం. ఐ. అవ్ ర్, రాజభవనగర్,
హైదరాబాద-500 030. రిదిఎదేశ్, ఒడయిట
ఫోన్: 040-24018656, ఫ్యాక్స్: 040-24017005
E-mail: phanikumar@ap.gov.in



స్థానిక పాలన
గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 1 సంచిక: 7

ఆగష్టు, 2009

ఎడిటర్

**ఫణి కుమార్**

ఎడిటోరియల్ బోర్డు

**డి. రామకృష్ణ,** ఐ.ఏ.ఎస్. (రిటైర్డ్)
**కె. అంబరీష్,** ఐ.ఏ.ఎస్. (రిటైర్డ్)
**సెబాస్టియన్ రాజు** ఎ.పి.ఏ.ఎస్. (రిటైర్డ్)
**బ్రిగేడియర్ డి.వి. రావు**
**మహమ్మద్ తకీయుద్దీన్**
**ఎమ్.ఎ. కుమార రాజా**
**హెచ్. కూర్మారావు**
**డాక్టర్ ఆర్. అరుణ జ్యోతి**
**ఎన్. విజయ కుమార్**
**బి. నరేంద్రనాథ్ రావు**
**ఆర్. సూర్యనారాయణ రెడ్డి**
**డాక్టర్ వి.ఎస్.ఎస్. ప్రసాద్**
**డాక్టర్ సి. కృష్ణ మోహనరావు**
**డాక్టర్ వి.ఎన్.వి.కె.శాస్త్రి**

*కాన్సెప్ట్, ప్లానింగ్,*
*ఎడిటింగ్, డిజైనింగ్*
మాస్టర్ మల్టీమీడియా, హైదరాబాద్

ప్రచురణ
ఎ.ఎం.ఆర్. అపార్డ్
రాజేంద్రనగర్
హైదరాబాద్–500 030
ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 040–24018656
ఫ్యాక్స్ : 040–24017005

E-mail ID : Phanikumar@ap.gov.in

# విషయ సూచిక

సంపాదకీయం ........ 2
గ్రామీణ నీటి సరఫరాలో విప్లవాత్మక ప్రయోగం ........ 3
భూసేకరణ చట్టం – తరచుగా అడిగే ప్రశ్నలు ........ 9
వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లలో వినియోగిస్తున్న వివిధ సాంకేతిక పరిజ్ఞానాలపై వర్కుషాపు ........ 14
స్వచ్ఛంద సంస్థలకు చేయూత 'కపార్ట్' ........ 15
ఓ ఆరేళ్ళ బుడతడి అపూర్వ కృషి ........ 18
గడ్డి నీతి (హాస వికాసం) ........ 22
మా బడి విషయంలో మా అందరిదీ ఒకే బాట ........ 25
ఏకదంత ముపాస్మహే ........ 32
గోదావరి ఏజన్సీలో గిరిజనుల స్వాతంత్ర్య పోరాటాలు ........ 35
ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల సహాయ పునరావాస విధానం ........ 40
ఊరు వీడ్కోలు చెప్పింది (కథ) ........ 44
రాష్ట్రంలో గణనీయంగా పెరిగిన ఆహారధాన్యాల ఉత్పత్తి ........ 49
నకిలీ కుల ధృవీకరణ పత్రాల జారీని అరికడదాం! ........ 50
మహనీయుల చతురోక్తులు ........ 52
చెక్ డ్యామ్‌తో ఆదాయం పెరిగింది ........ 53
మినీ కేబినెట్ అద్భుతాలను ఆవిష్కరించిన గ్రామం ........ 54
అపార్డ్ వార్తలు ........ 56
ప్రతి కుటుంబానికి ఆదాయం పెంచటమే ప్రభుత్వ లక్ష్యం (గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి శ్రీ వట్టి వసంతకుమార్ గారితో ఇంటర్వ్యూ) ........ 57
కృష్ణాష్టమి ........ 60
కూలీ రైతుగా మారినవేళ రతనాలు పండిన నేల ........ 63

# సంపాదకీయం..

## సుజలాం...

ఈ జగత్తులో సర్వ ప్రాణికోటికీ, సమస్త మానవాళికి నీరే ప్రాణాధారం. ఆహారం లేకపోతే కొన్ని రోజుల వరకు జీవించి ఉండవచ్చేమో కాని, నీరు లేకపోతే, ఒక్కరోజు కూడా మనుగడ సాగించటం కష్టం. ప్రాణం నిలుపుకోవటానికే కాక, మన దైనందిన జీవితంలో అనేక అవసరాలు నీటితోనే ముడిపడి ఉంటాయి. అందుకే, మన జలవనరులను కాపాడుకోవటం, పెంపొందించుకోవటం చాలా అవసరం.

అనేక అందమైన నదులకు ఆలవాలంగా ఉన్న మన దేశంలో నదులని ఎంతో పవిత్ర భావంతో, భక్తితో పూజిస్తారు. అయితే, అదే సమయంలో నదులని ఎడాపెడా కలుషితం కూడా చేస్తుంటారు. మానవ, జంతు విసర్జితాలు, క్రిమి సంహారక మందులు, పారిశ్రామిక వ్యర్థాలతో మన నదులు ఉపయోగానికి వీల్లేనంతగా కలుషితమయిపోతున్నాయి. మన ఉపరితల నీటిలో 70 శాతం పైగా ఏదో ఒకరకంగా కలుషితమయిపోయిందని ఒక అంచనా. అట్లాగని, భూగర్భంలోని నీరు కూడా స్వచ్ఛంగా లేదు. వేలాది పరిశ్రమల నుంచి విడుదలయ్యే వ్యర్థాలను యథేచ్ఛగా, నిస్సంకోచంగా భూగర్భంలోకి వదలటం వల్ల భూగర్భజలం దారుణంగా కలుషితమయిపోతోంది.

ప్రకృతి ప్రసాదమైన నీటిని చేజేతులా ఇట్లా పాడుచేసుకోవటం వలన మనుషులకు తాగటానికి కూడా స్వచ్ఛమైన నీరు కరువవుతోంది. కలుషితమైన నీటితో పశువులకూ ప్రమాదమే. అంతెందుకు, కలుషిత జలాలు పంటలకు కూడా పనికిరావు. ఈ నీటితో పండించిన పంటలు మన ఆహారానికీ పనికిరావు. మన దేశంలో నీటి సంబంధిత వ్యాధుల కారణంగా ప్రతి ఏటా లక్షలాదిమంది మరణిస్తున్నారు. డయేరియాతో 7 లక్షలమందికి పైగా ఐదేళ్ళలోపు చిన్నారులు ప్రతి ఏటా అశువులు బాస్తున్నారు.

మన రాష్ట్రంలో కూడా మంచినీటి లభ్యతలో మనమెన్నో సమస్యలు ఎదుర్కొంటున్నాం. విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని భూగర్భజలం ఉప్పు నీటితో కలుషితమైపోయింది. కడప, గుంటూరు, నల్గొండ, ప్రకాశం, నెల్లూరు అనంతపురం జిల్లాల్లోని భూగర్భ జలంలో ఫ్లోరైడ్ శాతం విపరీతంగా ఉంది. విశాఖపట్నం, తూర్పుగోదావరి, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, మెదక్, ఆదిలాబాద్ తదితర జిల్లాల్లోని భూగర్భజలంలో నైట్రేట్ ప్రభావం అధికంగా ఉంది. ఇక అనంతపురం, మహబూబ్‌నగర్, ప్రకాశం, విశాఖపట్నం, కడప తదితర జిల్లాల్లోని భూగర్భజలంలో భారలోహాలు (హెవీ మెటల్స్) ఉన్నాయి. ఇటువంటి నీటిని తాగటం అంటే అనేక ఆరోగ్య సమస్యలను చేజేతులా తెచ్చుకున్నట్లే.

మనం ఆరోగ్యంగా ఉండాలంటే శుభ్రమైన ఆహారంతోపాటు, శుభ్రమైన నీరు తప్పనిసరిగా కావాలి. ఇది మనకు ప్రాథమిక అవసరం.

మన రాష్ట్రంలోని ప్రజలందరికీ శుభ్రమైన నీటిని అందించటం ప్రభుత్వానికి ఒక సవాలుగానే ఉంది. పెద్ద సంఖ్యలో ఉన్న పల్లెల్లో ఇది మరీ పెద్ద సవాలు. పల్లెల వరకూ ఎందుకు... పట్టణాల్లో కూడా ఇదొక సమస్యే. భారతదేశంలోని ఏ పట్టణం, నగరంలో కూడా రోజంతా నీటి సరఫరా జరగటం లేదు. రోజులో కొద్ది సమయం మటుకు నీటిని అందజేస్తున్నారు.

ఇటువంటి పరిస్థితుల్లో మన రాష్ట్రంలోని గ్రామాల్లో పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందించాలని మన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం ఒక విప్లవాత్మక ఆలోచనగా చెప్పవచ్చు. ఈ దిశలో ముందుకెళ్లడానికి రాష్ట్రంలోని 1100 మండలాల్లో ప్రతి మండలంలోని ఒక్కొక్క గ్రామంలో ఆగస్టు 15 నుంచి స్వచ్ఛమైన నీటిని అందజేసే కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టనున్నారు. తద్వారా అందులోని సాధకబాధకాలను అవగాహన చేసుకుని, అన్ని గ్రామాలకూ విస్తరించడానికి ప్రభుత్వం సమాయత్తమైంది. గ్రామీణ ప్రజలకు పరిశుభ్రమైన నీటిని అందించే ఈ విప్లవాత్మక కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిద్దాం.




# గ్రామీణ నీటి సరఫరాలో విప్లవాత్మక ప్రయోగం

మానవజాతి మనుగడకు నీరే జీవనాధారం. భూమి మీద అన్ని ప్రాంతాలలో ఒకే విధంగా నీరు అందుబాటులో లేదు. ప్రపంచవ్యాప్తంగా లభ్యమవుతున్న మంచినీటి వనరులలో భారతదేశం వాటా కేవలం 4 శాతం మాత్రమే. ఇది ప్రధానంగా భూగర్భజలాల ద్వారా, వర్షపాతం ద్వారా, హిమానీనదాలు కరగటం ద్వారా లభ్యమవుతుంది. అందుబాటులో ఉన్న జలవనరులను అభిలషణీయమైన రీతిలో వినియోగిస్తూ సురక్షిత నీటిని ప్రజలకు సరఫరా చేయటం ప్రభుత్వ ప్రధాన బాధ్యత.

## ప్రభుత్వం - ప్రజలు - పంచాయతీల భాగస్వామ్యంతో గ్రామాలలో నీటిశుద్ధి ప్లాంట్లు



పెరుగుతున్న జనాభా దృష్ట్యా భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశంలో ప్రజలకు సురక్షితమైన నీటిని సరఫరా చేయటం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకి తలకు మించిన భారమే. స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందచేయటానికి రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలకు సహాయకారిగా కేంద్రప్రభుత్వం కూడా



గ్రామీణ నీటి సరఫరా పథకం క్రింద నిధులను 1954 నుండి రాష్ట్రాలకు విడుదల చేస్తోంది. 1973 సంవత్సరంనుండి కేంద్రప్రభుత్వం గ్రామీణనీటి సరఫరా పథకాన్ని మెరుగుపర్చి, సత్వర గ్రామీణ నీటి సరఫరా పథకాన్ని (ఎ.ఆర్.డబ్ల్యు.ఎస్) అమలులోకి తీసుకొనివచ్చి, 2008 వరకూ, అంటే రమారమి 25 సంవత్సరాలపాటు అమలుచేసింది. శ్రీ కళ్యాణ్‌సింగ్ అధ్యక్షతన భారత పార్లమెంటు స్థాయి సంఘం అక్టోబరు 2008లో సమర్పించిన నివేదిక ప్రకారం, ఏప్రిల్ 2007 నాటికి దేశవ్యాప్తంగా మొత్తం 15,07,349 ఆవాస ప్రాంతాలలో 1,65,368 ఆవాస ప్రాంతాలకు రక్షిత నీటి సరఫరా లేనట్లు, 2,20,615 ఆవాస ప్రాంతాలకు నీటి సరఫరా పాక్షికంగా ఉన్నట్లు, 11,21,366 ఆవాస ప్రాంతాలకు పూర్తి స్థాయిలో రక్షిత మంచినీటి సరఫరా ఉన్నట్లు మనకు అర్థం అవుతుంది.

గ్రామీణ నీటిసరఫరా పథకం నుండి పొందిన అనుభవాల దృష్ట్యా, దేశంలోని గ్రామీణ ప్రాంతాలలోని ప్రతీ ఒక్క పౌరుడికి త్రాగటానికి, వంట చేసుకోవటానికి, ఇతర కుటుంబ అవసరాలకు సరిపడా సుస్థిర ప్రాతిపదికన నీటిని అందచేయటానికి సత్వర గ్రామీణ నీటి సరఫరా పథకాన్ని మరింత మెరుగు పరుస్తూ ఈ పథకానికి జాతీయ గ్రామీణ నీటి సరఫరా పథకంగా నామకరణం చేసి 2008 నుండి 2012 వరకూ ఈ కార్యక్రమాన్ని అమలు పరచటానికి లక్ష్యాలను నిర్దేశించుకొన్నది. ఈ పథకం క్రింద ప్రతీ మనిషికి రోజుకు త్రాగునీటి నిమిత్తం 3 లీటర్లు, వంటకు 5 లీ, స్నానానికి 15 లీ, వంట పాత్రలు శుభ్రపర్చుకొనటానికి 7లీ, ఇతర దైనందిన కార్యక్రమాలకు 10లీ చొప్పున మొత్తం 40 లీటర్లు నీటిని అందచేయాలనేది ప్రభుత్వ సంకల్పం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగా ఏ మాత్రం నీటి వసతి లేని నివాసిత ప్రాంతాలలో క్రొత్తగా నీటి సరఫరా పథకాలను ఒక ప్రక్క ప్రారంభిస్తుంటే, మరొక ప్రక్క గతంలో పూర్తి స్థాయిలో నీటి వసతి కల్గిన ఆవాసిత ప్రాంతాలలో ప్రకృతి జనిత, మానవ జనిత కారణాల వల్ల మంచినీటి వనరులు ఎండిపోతుండటం ప్రధాన సమస్యగా మారుతోంది. అందుకే మంచినీటి వనరులను సుస్థిర ప్రాతిపదికన సంరక్షించుకోవటానికి 11వ పంచవర్ష ప్రణాళికా కాలంలో పెద్దపీట వేయటం జరిగింది. ప్రజలకు రక్షిత మంచినీటి పథకాల ద్వారా రక్షిత నీరు అందచేస్తున్నప్పటికీ, వినియోగదారులకు నీటిని సరఫరా చేసే పంపిణీ వ్యవస్థలో గల పలు లోపాల వల్ల సరఫరా అయ్యే నీరు కలుషితమయ్యి ప్రజలు తరుచుగా కలరా, టైఫాయిడ్, డయేరియా వంటి నీటిద్వారా సంక్రమించే వ్యాధులకు గురికావటం జరుగుతోంది. ఇటువంటి నీరు ప్రధానంగా పాఠశాలలకు, అంగనువాడీ సెంటర్లకు సరఫరా కావటం వల్ల చిన్న పిల్లలు అనారోగ్యం పాలవటం, శిశు మరణాల శాతం కూడా పెరిగే అవకాశం ఉంది. కలుషిత నీరు సేవించటమే 80 శాతం వరకూ అనారోగ్యానికి కారణం అని, ప్రతీ 8 సెకన్లకు ఒక శిశువు చనిపోవటం జరుగుతోందని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అందుకే ఈ విషయాలన్నింటినీ దృష్టిలో వుంచుకొని గతంలో గ్రామీణ నీటి సరఫరా పథకం క్రింద ఏర్పరుచుకున్న లక్ష్యాలను పునర్నిర్వచించుకొని ఒక్కొక్కరికి కనీసం 3 లీటర్లయినా సురక్షితమైన, నాణ్యమైన, శుద్ధిచేసిన త్రాగునీటిని అందచేయాలని, ఇతర అవసరాలకు కొంత తక్కువ నాణ్యత కల్గిన నీటిని అందచేసినా సరిపోతుందనే ద్వంద్వ విధానాన్ని అమలు చేయటానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విధానంలో రక్షిత మంచినీటి పథకం ద్వారా శుద్ధి చేసిన త్రాగునీటిని లేదా మంచినీటి వనరులద్వారా లభించే నీటిని ప్రత్యేకంగా అల్ట్రా ఫిల్ట్రేషన్, అల్ట్రా వయొలెట్ ఫిల్ట్రేషన్, నానో ఫిల్ట్రేషన్ రివర్సు ఆస్మోసిస్ వంటి ప్రత్యేకమైన సాంకేతిక పరిజ్ఞానాలను అవసరమైన మేరకు వాడి నీటిని శుద్ధి చేసి ప్రత్యేక క్యాన్‌ల ద్వారా గ్రామాలలో ప్రజలకు నిర్ణీత ధరకు సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకొన్నది. ఇప్పటికే కేంద్రప్రభుత్వం **జలమణి** కార్యక్రమాన్ని అమలులోకి తీసుకొని రావటం ద్వారా గ్రామీణ నీటి సరఫరా శాఖ అందచేసే త్రాగునీటికి విలువను, నాణ్యతను జోడించి, అణగారిన వర్గాల ప్రజల నివాసిత ప్రాంతాలలోను, పాఠశాలలలో విద్యార్థులకు, అంగన్‌వాడీ సెంటర్లకు స్వచ్ఛమైన నీటిని అందచేయటానికి నీటిశుద్ధి ప్లాంట్లను ఏర్పాటుచేయటానికి నిధులను విడుదల చేస్తోంది.

## త్రాగునీటి సదుపాయాల కల్పనలో ఆంధ్రప్రదేశ్ పరిస్థితి

గత ఐదున్నర దశాబ్దాలుగా మన రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిలో భాగంగా రాష్ట్రంలో మొత్తం 72,091 అవాస ప్రాంతాలకు గాను 51,222 ఆవాసిత ప్రాంతాలకు పూర్తిస్థాయిలోను, 16,201 ఆవాస ప్రాంతాలకు పాక్షికంగాను రక్షిత నీటిని గ్రామీణ నీటిసరఫరా శాఖ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్తులు నీటిని సరఫరా చేస్తున్నాయి. ఇంకా 3571 ఆవాస ప్రాంతాలలో రక్షిత నీటి సరఫరా వ్యవస్థను ఏర్పరచవలసి ఉంది. మొత్తం 1097 ఆవాస ప్రాంతాలలో నీరు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా లేనట్లుగా రాష్ట్ర గ్రామీణనీటి సరఫరా శాఖ వద్దనున్న గణాంకాలు చెప్తున్నాయి. రాష్ట్రంలోని నల్గొండ, మహబూబ్‌నగర్, మెదక్, వరంగల్, రంగారెడ్డి, అనంతపురం, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాలలో భూగర్భజలాల ఫ్లోరిన్ పరిమాణం పరిమితికి మించి ఉండటంతో ప్రజలు ఫ్లోరోసిస్ వ్యాధిబారిన పడుతున్నారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న రక్షిత మంచినీటి పథకాలలో 38 శాతం ఉపరితల జలవనరుల ద్వారా, 54 శాతం భూగర్భజల వనరుల ద్వారా, 8 శాతం ఇతర జల వనరుల మీద ఆధారపడి ఉన్నాయి. త్రాగు నీరు, సాగునీటి

కోసం భూగర్భ జలాలపై అధికంగా ఆధారపడటంతో రాష్ట్రంలో భూగర్భ జలాల నిల్వలు తగ్గిపోతున్నాయి. భూగర్భ జలాల వినియోగం, నిల్వలను బట్టి 107 మండలాలలో భూగర్భ జలాలు అత్యధికంగా వినియోగిస్తున్నట్లు, 60 మండలాలలో అధికంగాను, 157 మండలాలలో ఒక మోస్తరు గాను భూగర్భ జలాలను వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. 784 మండలాలలో పరిస్థితి ప్రస్తుతానికి అదుపులోనే ఉన్నది.



## త్రాగునీటి సరఫరాలో పంచాయతీరాజ్ సంస్థల పాత్ర

1993 నుండి అమలులోకి వచ్చిన 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం గ్రామీణ నీటి సరఫరా, రక్షిత నీటి సరఫరా వ్యవస్థల నిర్వహణ రాజ్యాంగబద్ధంగా పంచాయతీరాజ్ సంస్థల పరిధిలోకి వచ్చింది. పంచాయతీరాజ్ సంస్థలకు బదలాయించబడిన అధికారాల ప్రకారం మన రాష్ట్రంలో ప్రస్తుతం రెండు లేదా అంతకంటే ఎక్కువ గ్రామాలకు నీటిని అందచేసే బాధ్యతను జిల్లా పరిషత్తులు, చేతి పంపుల నిర్వహణను మండల పరిషత్తు; రక్షిత మంచినీటి పథకాలను గ్రామ పంచాయతీలు నిర్వహిస్తున్నాయి. కేంద్రప్రభుత్వం విడుదల చేసే 12వ ఆర్థిక సంఘం నిధులు, గ్రామీణ నీటి సరఫరా పథకం క్రింద విడుదల చేసే నిధులతో చేపట్టే పనులను పంచాయతీ రాజ్ సంస్థలే నిర్వహిస్తున్నాయి. గ్రామ పంచాయతీ నిధులలో 15 శాతం, మండల, జిల్లా పరిషత్తు నిధులలో కూడా 9 శాతం చొప్పున ప్రత్యేకంగా నీటి సరఫరా వ్యవస్థ నిర్వహణ మరమ్మత్తులకు ప్రతీ ఏటా కేటాయించటం జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మండల పరిషత్తుల ఆధ్వర్యంలో 3,26,506 చేతిపంపులు, గ్రామపంచాయతీల నిర్వహణలో 47,839 రక్షిత మంచినీటి సరఫరా పథకాలు, జిల్లా పరిషత్తుల నియంత్రణలో 482 సమగ్ర రక్షిత మంచినీటి పథకాలు పనిచేస్తున్నాయి.

## గ్రామీణ నీటి సరఫరాలో సమస్యలు

మన రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థను, పారిశుధ్య నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించటానికి 1997లో ప్రత్యేక ఇంజనీరింగ్ విభాగాన్ని ఏర్పాటు చేసారు. ప్రతీ మండలస్థాయిలో గ్రామీణ నీటి సరఫరా శాఖకు చెందిన ఇంజనీరును ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వస్థాయిలో గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్య శాఖకు 2007లో ఒక ప్రత్యేక మంత్రివర్యులను, సెక్రటరీస్థాయి అధికారిని, ఏర్పరచి గ్రామీణ ప్రాంతాలలో రక్షిత నీటి సరఫరా వ్యవస్థల నిర్వహణకు పంచాయతీరాజ్ సంస్థలకు సాంకేతిక మద్ధతు అందచేసే వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట పరిచింది. రాష్ట్రంలో సాంకేతిక మద్దతు వ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పటికీ, రక్షిత మంచినీటి పథకాల ద్వారా గ్రామీణ ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించటం పంచాయతీ రాజ్ సంస్థలకు తలకు మించిన భారంగానే ఉన్నది. రక్షిత నీటిసరఫరాలో పంచాయతీరాజ్ సంస్థలు ఎదుర్కొనే సమస్యలలో ముఖ్యంగా –

- గ్రామంలో గల భూగర్భ జల వనరులోనే పరిమితులకు మించి మాలిన్యాలు, ఐరన్, స్ట్రాన్షియం, ఫ్లోరైడ్ వంటి ప్రమాదకర ఖనిజాలు, ఇతర లవణాలు ఉండటం, ఈ మాలిన్యాలను శుద్ధి చేసే సాంకేతిక పరిజ్ఞానం గ్రామపంచాయతీలలో అందుబాటులో లేక పోవటం.
- సాధారణంగా ఉపరితలంగా లభ్యమయ్యే నీటిని స్లోసాండ్ ఫిల్టర్ మీడియాలో శుద్ధి చేసి క్లోరినేట్ చేసి సరఫరా చేయటం జరుగుతుంది. ఐతే నీటిని శుద్ధి చేయటానికి వాడే ఇసుకను తరుచుగా మార్చకపోవటం, ఇసుక ఖరీదు పెరిగిపోవటం.
- రక్షిత నీటి సరఫరా వ్యవస్థద్వారా సరఫరా అవుతున్న నీటి నాణ్యత నీటి సరఫరా మొదలయిన ప్రాంతంలో నిర్ణీత ప్రామాణికాల ప్రకారం ఉన్నప్పటికీ, వినియోగ దారుని చెంతకు చేరే సరికి పంపిణీ వ్యవస్థలో గల పలు లోపాల వల్ల కలుషితమయ్యి ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా మారటం.
- రక్షిత మంచినీటి పథకం ద్వారా అందచేసే త్రాగు నీటిని క్లోరినేషన్ చేసే విధానాన్ని సక్రమంగా పాటించకపోవటం వల్ల అంటే నీటిలో ఒ.హెచ్.ఎస్.ఆర్. వద్ద క్లోరిన్ శాతం 2 పి.పి.ఎమ్ ఉండేటట్లు, చివరి నీటి సరఫరా పాయింట్ వద్ద 0.2 పి.పి.ఎమ్ ఉండాలంటే, తగు జాగ్రత్తలు తీసుకోకపోవటం వల్ల ప్రజలు తరుచుగా నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల బారిన పడటం జరుగుతోంది. బ్లీచింగు పౌడరు తగిన పరిమాణంలో కలపక పోవటం, ఐ.ఎస్.ఐ. గుర్తు గల్గిన బ్లీచింగ్ పౌడరు వినియోగించకపోవటం వంటివి ప్రధాన సమస్యలు.
- ప్రతీ 15రోజుల కొకసారి మంచినీటి ట్యాంకును శుభ్రపరచాల్సి ఉన్నప్పటికీ, గ్రామపంచాయతీలు వాటిని శుభ్ర పరచకపోవటం.
- గ్రామంలో పిట్ ట్యాపు కనక్షన్లను తొలగించకపోవటం.
- ట్యాంకు సామర్ధ్యాన్ని మించి ప్రైవేటు కుళాయి కనక్షన్లకు అనుమతి ఇవ్వటం వల్ల గ్రామంలో అంతర్గతంగా కృత్రిమ నీటి కొరత ఏర్పడి రక్షిత నీటి పథకం చివరన గల ప్రజలకు నీరు అందకపోవటం.
- నీటి సరఫరా పథకాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం ఆశించినమేర ఉండకపోవటం, పథక నిర్మాణ సమయంలో తయారు చేసుకొన్న నియమాల ప్రకారం నీటిని పొందేటప్పుడు నిర్ణీత రుసుమును చెల్లించటానికి ప్రజలు సుముఖంగా ఉండకపోవటమేకాక



పంచాయతీలు కూడా ఈ సొమ్మును వసూలు చేయటానికి సుముఖత చూపక పోవటం.

- నీటి సరఫరా కొరకై వినియోగించిన విద్యుత్తు వాడకం ఖర్చులు కూడా పంచాయతీల వద్ద లేకపోవటం, చెల్లింపుల కోసం ప్రభుత్వంపై ఆధారపడటం.
- రాష్ట్రంలో గ్రామీణ నీటి సరఫరా శాఖ వారు నేషనల్ డ్రింకింగ్ వాటర్ సర్వయిలెన్సు కార్యక్రమం క్రింద ప్రతీ గ్రామ పంచాయతీలో నీటి నాణ్యతను పరీక్షించటానికి అందచేసిన ప్రత్యేక పరికరాలను ఉపయోగించి ఋతుపవనాల ప్రారంభానికి ముందు, తరువాత నీటి నాణ్యతను పరీక్షించి ఆ సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచవలసిన బాధ్యత పంచాయతీలకు ఉన్నప్పటికీ, గ్రామపంచాయతీ స్థాయిలో అవగాహనా లోపం వల్ల ఈ కిట్లు నిరుపయోగంగానే ఉన్నాయని చెప్పవచ్చు.
- గ్రామ త్రాగునీటి ఆరోగ్య కమిటీలు ఆశించిన రీతిలో పనిచేయక పోవటం
- గ్రామపంచాయతీలలో నీటిసరఫరా సిబ్బంది కొరత, కొన్ని చోట్ల సిబ్బంది ఉన్నప్పటికీ వారిలో సామర్ధ్యాల కొరత, ఇలా విశ్లేషించుకుంటూపోతే మరెన్నో కారణాలు గోచరిస్తాయి. 2008లో యునైటెడ్ నేషన్స్ వాటర్ సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న ఐదు సంవత్సరాలలోపు చిన్నారుల మరణాలకు కారణమైన వ్యాధులలో అతిసార వ్యాధిని (డయేరియా) రెండవ అత్యంత ప్రమాదకరమైన వ్యాధిగా పేర్కొనటం జరిగింది. అంతేగాక, ఈ మరణాలలో 88 శాతం మరణాలు అపారిశుద్ధ్య పరిస్థితులవల్ల, ప్రజల వ్యక్తిగత పారిశుద్ధ్య అలవాట్ల వల్ల, కలుషితమైన త్రాగునీరు వినియోగంవల్ల సంభవిస్తున్నట్లు ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ అనుభవం కూడా ఇంచుమించు ఇదే కావటంతో రాష్ట్ర ముఖ్యమంత్రి 2009 జూలై నెలలో జిల్లా కలెక్టర్లతో, రాష్ట్ర ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పరచి ఈ సమస్యపై విస్తృతంగా చర్చించిన మీదట మంచినీటి సమస్యకు మధ్యే మార్గంగా గ్రామాలలో నీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పరచి కనీసం త్రాగునీటి నిమిత్తమైనా స్వచ్ఛమైన, సురక్షితమైన నీటిని ప్రత్యేకమైన క్యాన్‌ల ద్వారా అందచేయాలని సంకల్పించటం జరిగింది. నీటిని శుద్ధిచేసే ఖర్చును మాత్రం ప్రజలనుండి వినియోగ రుసుంగా నామమాత్రంగా లీటరుకు 15-20 పైసలు వసూలు చేయవచ్చన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది. ఐతే ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రయోజనాల నిమిత్తం రూపొందించిన ప్రణాళికలను యధాతధంగా అమలు చేస్తూ కేవలం మంచినీటిని అందచేయటానికి మాత్రం ఈ నీటిశుద్ధి ప్లాంట్లను నెలకొల్పటానికి ప్రభుత్వం సంకల్పించింది.

## నీటి శుద్ధికి పరిష్కారం రివర్సు ఆస్మోసిస్ ప్రక్రియేనా?

గ్రామాలలో రక్షిత మంచినీటి సరఫరా పథకం ద్వారా నీరు సరఫరా అవుతున్నప్పటికీ, ప్రస్తుతం వినియోగంలోఉన్న ఫిల్ట్రేషన్ పద్దతుల వల్ల ఫ్లోరైడ్, స్ట్రాన్షియం, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం వంటి హానికారక మూలకాలను, ఇతర మాలిన్యాలను ప్రజలకు సరఫరా అయ్యే నీటినుండి నిర్మూలించలేక పోతున్నాము. భూగర్భ జలాలను నేరుగా వినియోగించే ప్రదేశాలలో అసలు ఏమాత్రం శుద్ధి చేయకుండానే నీరు సరఫరా చేయటం కూడా జరుగుతోంది. ఈ నీటిని వినియోగించిన ప్రజలు ఫ్లోరోసిస్, కేన్సర్, కాలేయం, మూత్రాశయ సంబంధ వ్యాధులు, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, తదితర దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నారు. ఇంక ఉపరితల జలవనరులపై ఆధారపడిన ప్రజలు ఇసుక ఫిల్టర్ల ద్వారా వడకట్టిన నీటిని వినియోగించటంతో నీరు సరిగా వడకట్ట బడకపోవటం, క్లోరినేషన్ సరిగా జరగక పోవటం వల్ల సరఫరా మార్గమధ్యంలో ఇతర మాలిన్యాలు కలవటం వల్ల, సూక్ష్మక్రిముల ద్వారా సంక్రమించే కలరా, డయేరియా వంటి వ్యాధులకు గురువుతున్నారు. పేదప్రజలు తరుచగా అనారోగ్యాలకు గురవటం వల్ల వారి జీవన పరిస్థితులు కూడా ఛిద్రమవుతున్నాయి. అప్పుల ఊబిలో కూరుకుపోతుండటం కూడా జరిగి పేదరిక విష వలయంలో చిక్కుకుంటున్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం జాతీయ త్రాగునీటి సరఫరా పథకం లక్ష్యాలకనుగుణంగా ప్రజలకు కనీసం 3 లీటర్లయినా స్వచ్ఛమైన త్రాగునీటిని ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి శుద్ధి చేసిన పిదపనే అందించి జీవన ప్రమాణాల మెరుగుదలకు చేయూత నివ్వటానికి సంకల్పించింది.

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో గల రక్షిత నీటి సరఫరా పథకాలు ఆధారపడిన నీటి వనరులు దృష్ట్యా, ఆ సరఫరా వ్యవస్థల ద్వారా అందచేయబడే నీటి నాణ్యతను దృష్టిలో ఉంచుకొని నీటిలోని మాలిన్యాలను, అవాంఛనీయ మూలకాలను నిర్మూలించటానికి ఆయా ప్రాంతాలకు అనువైన సాంకేతిక పరిజ్ఞానాన్ని సూచించటానికి రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డు ఛీఫ్ ఇంజనీరు శ్రీ కొండలరావు నేతృత్వంలో బాబా ఆటామిక్ రీసెర్చి సెంటరు, నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్, ప్రపంచబ్యాంకు, యూనిసెఫ్ వంటి జాతీయ, అంతర్జాతీయ స్థాయి సంస్థలలోని

నిపుణులతోను, రాష్ట్ర ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతోను ఒక కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ ఇప్పటికే పలుమార్లు సమావేశమమై నీటిశుద్ధి ప్రక్రియలో వినియోగించే వివిధ రకాలయిన సాంకేతిక పరిజ్ఞానాలు, వాటి నిర్వహణా వ్యయంపై అధ్యయనం చేసింది. అంతేకాకుండా ప్రజా భాగస్వామ్యంతో నీటిశుద్ధి ప్లాంట్ల నిర్వహణను ఏ విధంగా నిర్వహించవచ్చో కూడా క్షేత్ర పర్యటనల ద్వారా ఈ కమిటీ ప్రత్యక్షంగా నిర్ధారించుకొన్నది. ప్రభుత్వానికి పలు సిఫార్సులు చేయనున్నది.

రాష్ట్రంలో ఇప్పటికే మంచినీటి శుద్ధి ప్లాంట్ల నిర్వహణలో పలు స్వచ్ఛంద సంస్థలు, కార్పోరేట్ సంస్థలు, పంచాయితీలు పాలు పంచుకుంటున్నాయి. 15 జిల్లాల్లో బాలవికాస్ 209 ప్లాంట్లను, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో బైర్రాజు ఫౌండేషను 60 ప్లాంట్లను, 16 జిల్లాలలో నాంది ఫౌండేషను 70 ప్లాంట్లను చురుగ్గా నిర్వహిస్తున్నాయి. ప్రభుత్వం కూడా కరీంనగర్, నల్గొండ, ప్రకాశం, రంగారెడ్డి వంటి పలు జిల్లాలలో మంచినీటిశుద్ధి ప్లాంట్ల నిర్మాణానికి నిధులను కూడా మంజూరు చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 700 గ్రామాలలో ఈ ప్లాంట్లు పనిచేస్తున్నట్లు అంచనా. ఈ ప్లాంట్లను ఏ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసినప్పటికీ, దానికి కావల్సిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించటంలో వాటర్ హెల్త్ ఇంటర్నేషనల్, టాటా, అక్వామాక్సు, సాయిరాం ప్యూరిఫైడ్ వాటర్ తదితర సంస్థలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. ఐతే ఈ నీటిశుద్ధి ప్లాంట్ల స్థాపనావ్యయంలో, సామర్థ్యంలో, సాంకేతిక పరిజ్ఞానంలో సంస్థకు, సంస్థకు వ్యత్యాసాలున్నాయి. గంటకు 250 లీటర్ల నీటిని శుద్ధి యూనిట్ల దగ్గరనుండి 5000 లీటర్ల నీటిని శుద్ధి చేసే సామర్థ్యం గల యూనిట్లు ప్రస్తుతం వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్నాయి.

మరొక విశేషం ఏమంటే, ఈ సంస్థలన్నీ నీటి శుద్ధి ప్లాంట్లను పంచాయతీ భాగస్వామ్యంతోనే ఏర్పాటు చేస్తున్నాయి. ప్లాంట్ల నిర్మాణానికి కావలసిన స్థలాన్ని, నీటి వనరును, పంచాయతీ పేరుమీద విద్యుత్తు కనక్షను, ప్రాజెక్టు అంచనా విలువలో 10-20 శాతం సొమ్ము ప్రజా భాగస్వామ్యంతో సమకూర్చటం, మొదలైన వాటిని గ్రామపంచాయతీ సమకూర్చితే, నీటి శుద్ధి ప్లాంటు ఏర్పాటుచేయటానికి ఈ సంస్థలు ముందుకు వస్తున్నాయి. ఈ సంస్థలు సమకూర్చిన పరికరాల ఖర్చులను రాబట్టుకొనేందుకు గ్రామపంచాయతీతో 6-10 సంవత్సరాలకు ఒప్పందం కుదుర్చుకొని శుద్ధి చేయబడిన నీటికి లీటరుకు 15-20 పైసలను నిర్వహణా ఖర్చులుగా వసూలు చేసుకొంటున్నాయి. వసూలు అయిన నిర్వహణా ఖర్చులనుండి కరెంటు ఛార్జీలు, సిబ్బంది ఖర్చులు ఇతర ఖర్చులను సంస్థలే భరిస్తున్నాయి.

## రివర్సు ఆస్మోసిస్ ప్రక్రియలో ఏం చేస్తారు?

నీటి శుద్ధి ప్రక్రియ ఒక క్లిష్టమైన ప్రక్రియ ఎందుకంటే నీరు ఒక ప్రత్యేకత కల్గిన రసాయనిక పదార్థం. ఏ ఒక్క సాంకేతిక పరిజ్ఞానంతోనూ నీటిలోని రసాయనిక, సూక్ష్మ క్రిములతో కూడిన మాలిన్యాలను తొలగించలేము. ఇందుకు గాను రెండు లేక మూడు పద్ధతులను అవలంబించాల్సి ఉంటుంది. సాధారణంగా నీటిని ఇసుక ఫిల్టర్ల ద్వారా వడకట్టి క్లోరినేట్ చేసిన పిదప ప్రజలకు సరఫరా చేస్తారు. రివర్సు ఆస్మోసిస్ ప్రక్రియలో నీటిని సూక్ష్మాతి సూక్ష్మమైన రంధ్రాలుగల నీటి పాక్షిక ప్రవేశ్యశీలత గల ప్లాస్టిక్ పొరద్వారా వడకడతారు. ఈ రివర్సు ఆస్మోసిస్ ప్రక్రియ వల్ల సాధారణ ఇసుక ఫిల్టర్లు వడకట్టలేని మాలిన్యాలు కూడా వడకట్టబడతాయి. రివర్సు ఆస్మోసిస్ పరికరంలోకి నీటిని శుద్ధి చేయటానికి పంపేముందు నీటిలోని ఇసుక, ఒండలి, మట్టి కణాలు తదితర మాలిన్యాలను ఇసుక ఫిల్టర్ ద్వారా ఒకస్థాయి వరకు వడకడతారు. తరువాత ఈ నీటిని కార్బన్ ఫిల్టర్ ఉపయోగించి ఫ్లోరైడ్, క్రోమియం, మెర్కురీ, కాపర్, క్లోరిన్, పురుగుమందు అవశేషాలు (పెస్టిసైడ్) వంటివాటిని నిర్మూలిస్తారు. ఈ విధంగా నిర్మూలించబడిన నీటిని రివర్సు ఆస్మోసిస్ పరికరంలోకి పంపి సూక్ష్మాతి సూక్ష్మమైన మాలిన్యాలను కూడా శుద్ధి చేయటం జరుగుతుంది. ఈ ప్రక్రియలో వెలువడిన వృధా జలాన్ని ప్రత్యేక ఏర్పాటు ద్వారా బయటకు పంపే ఏర్పాటు చేసి కేవలం శుద్ధి అయిన నీటిని ప్రత్యేకంగా నిల్వ చేస్తారు. ఈ విధంగా నిల్వచేసిన నీటికి మంచి రుచి, వాసన కోసం మరల యాక్టివేటెడ్ కార్బన్ ఫిల్టర్ ద్వారా వడకడతారు. మొత్తం మీద రివర్సు ఆస్మోసిస్ ప్రక్రియవల్ల ప్రధానంగా నీటి కాఠిన్యతను, నీటిలో అవాంఛనీయ పరిమాణంలో ఉన్న కర్బన రసాయనిక పదార్థాలు, నీటిలో కరిగిపోయి ఉన్న ఘనపదార్థాలు, లవణాలు, ఫ్లోరైడ్, క్రోమియం, మెర్క్యురీ, కాపర్, క్లోరిన్ వంటి మూలకాలు, ఇతర మాలిన్యాలను పూర్తిగా తొలగించవచ్చు. ఐతే రివర్సు ఆస్మోసిస్ ప్రక్రియద్వారా నీటిలోని రసాయనిక మాలిన్యాలను మాత్రమే పూర్తి స్థాయిలో శుద్ధి చేయగలం. నీటిలోని బాక్టీరియా ఇతర సూక్ష్మ క్రిములకు అతినీలలోహిత ఫిల్టర్లు వాడవలసి ఉంటుంది.

## అన్ని ప్రాంతాలలోనూ రివర్సు ఆస్మోసిస్ చాలదు

ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల మేరకు శుద్ధి చేయబడిన స్వచ్ఛమైన నీటిని అందచేయటానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించటంతో వివిధ ప్రాంతాలలో గల నీటి రసాయనిక, జీవ సంబంధమైన లక్షణాలను బట్టి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించవలసి రావచ్చు. కొన్ని ప్రాంతాలలో ఒక్క రివర్సు ఆస్మోసిస్ మాత్రమే సరిపోతే, మరికొన్ని ప్రాంతాలలో రివర్సు ఆస్మోసిస్, అల్ట్రా వయొలెట్ ఫిల్ట్రేషను, ఇంకొన్ని ప్రాంతాలో రివర్సు ఆస్మోసిస్, మైక్రో ఫిల్ట్రేషను వంటివి చేపట్టాల్సి ఉంటుంది. ఉపయోగించే సాంకేతిక పరిజ్ఞానాన్ని బట్టి నీటి శుద్ధి ప్లాంట్ల





యూనిట్ వ్యయం నిర్ధారితమవుతుంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం జలమణి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో, అంగనువాడీ కేంద్రాలలో ఏర్పాటుచేసే నీటి శుద్ధి ప్లాంట్ల మూలధనం రూ. నలభై వేలకు మించకుండా ఉండేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని సూచించింది. ఐతే ఆయా ప్రదేశాలకు ఆమోదయోగ్యంగా ఉండే సాంకేతిక పరిజ్ఞానాన్ని బట్టి యూనిట్ వ్యయాన్ని నిర్ణయించుకొనే స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నది.

## రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణ ప్రణాళిక

రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు ప్రజల భాగస్వామ్యంతో వివిధ స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలు జరుగుతున్న నీటి శుద్ధి ప్లాంట్ల నిర్వహణా పద్ధతులను కూలంకషంగా అధ్యయనం చేసిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మండలంలో ఒక మంచినీటి శుద్ధి ప్లాంటును 1097 మండలాలలో ప్రతీ ఒక్క మండలంలోని ఒక సమస్యాత్మక గ్రామంలో ప్రయోగాత్మకంగా 15 ఆగష్టు 2009 నుండి ప్రారంభించనున్నది. ఈ మంచినీటి శుద్ధి ప్లాంట్ల నిర్వహణను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలలోని మహిళల ద్వారా నిర్వహించటానికి కూడా ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకొన్నది. ఎక్కడైతే స్వయం సహాయక సంఘాల ద్వారా వీలు కాకున్నదో అటువంటిచోట్ల నిరుద్యోగ యువతను, ప్రత్యేకంగా షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్డు తెగలకు చెందిన యువతను ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనివల్ల సుమారు 3000 మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభించనున్నది. గుర్తించబడిన సంఘాలకు/ యువతకు బ్యాంకుల ద్వారా యూనిట్ వ్యయాన్ని అందచేయటానికి బ్యాంకర్లతో సంప్రదింపులు కూడా ఊపందుకున్నాయి.


## భవిష్యత్తులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

గ్రామీణ నీటి సరఫరా రంగంలో ప్రతిపాదించిన క్రొత్త విధానాన్ని అమలు పరిచే సందర్భంలో కొన్ని కొత్త సవాళ్ళ కూడా ప్రభుత్వానికి ఎదురవ్వనున్నాయి. వీటిపట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరిచి తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. వీటిలో ప్రధానంగా

- నీరు వ్యాపార వస్తువుగా మారకుండా పంచాయతీ చేతులనుండి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోవాలి
- పర్యావరణ అనుకూల సాంకేతికతను వినియోగించాలి. కేంద్ర ప్రభుత్వ నిపుణుల కమిటీ సూచనల ప్రకారం అల్ట్రా ఫిల్ట్రేషను, మైక్రో ఫిల్ట్రేషను ప్రక్రియల్లో విడుదల అయ్యే వ్యర్థాల నిర్వహణ గూర్చి ప్రత్యేక శ్రద్ధ తీసుకోనవసరంలేదు. ఐతే అయాన్ మార్పిడి, రివర్సు ఆస్మోసిస్ ప్రక్రియ, ఆర్సెనిక్, ఫ్లోరైడ్ వంటి మూలకాలను నిర్మూలించే ప్లాంట్లలో ఉత్పన్నమయ్యే వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు గ్రామ పంచాయతీలు బాధ్యత తీసుకోవాలి. రివర్సు ఆస్మోసిస్ ప్రక్రియద్వారా నీరు శుద్ధి చేసే సందర్భంలో 50-60 శాతం మరల భూగర్భంలోకి ఇంకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి.
- వ్యర్థ పదార్థాల నిర్వహణకు గ్రామ పంచాయతీలకు అవపరమయిన సామర్థ్యాలను పెంపొందించాలి. సాంకేతిక మద్దతు అందచేయాలి.
- సురక్షిత నీటిని వినియోగించటం వల్ల ప్రజలకు కలిగే లాభాలను గూర్చి అవగాహన కల్పించటంలో గ్రామ సభకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- గ్రామంలో తరతరాలుగా వాన్నటువంటి మంచినీటి వనరులను సంరక్షించాలి.
- సమ్మిళిత అభివృద్ధికి కట్టుబడి శుభ్రమైన రక్షిత నీటిని సమాజంలోని అట్టడుగు వర్గాలకు కూడా అందేట్లు తగు చర్యలు తీసుకోవాలి. నిరుపేదరికం సురక్షితమైన త్రాగునీటిని పొందటానికి అడ్డంకి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నీటిపై అధికారం ఏ ఒక్కరికో స్వంతం అనే భావన సమాజంలో రాకుండా శ్రద్ధ వహించాలి.

ఇప్పటికే ప్రభుత్వం ఈ దిశలో పలు చర్యలు కూడా ప్రారంభించింది. సంఘటితమైన మహిళా శక్తితో, గ్రామ పారిశుద్ధ్య నీటి కమిటీలతో సమాజంలో అవగాహన కల్గించటానికి ప్రణాళికలను సిద్ధం చేసుకొంటోంది. ఇప్పటికే నీటి సరఫరా రంగంలో పలు స్వచ్ఛంద సంస్థలు రంగంలోకి దిగటంతో భవిష్యత్తులో నీటి సరఫరా ప్రైవేటు వ్యక్తుల చేతిలోకి మారకుండా అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం - ప్రజలు - పంచాయతీ - భాగస్వామ్యంతో స్వచ్ఛమైన నీరు పొందటం పేదప్రజల హక్కు అన్న నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్న ఆర్వో ప్లాంట్లు గ్రామీణ నీటి సరఫరా రంగంలో ఒక విప్లవాత్మక ప్రయోగం అని చెప్పవచ్చు. ఈ ప్రయోగం విజయవంతమై గ్రామీణ ప్రజలు స్వచ్ఛమైన నీటిని వినియోగించటం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో మెరుగైన జీవన ప్రమాణాలను పొందుతారని ఆశిద్దాం.

*- డా॥ వి. శివశంకర ప్రసాద్,*
ఫ్యాకల్టీ, సి.డి.పి.ఎ, అపార్డ్



## భూసేకరణ చట్టం,1984

# తరచుగా అడిగే ప్రశ్నలు

### 1. భూసేకరణ చట్టం ఉద్దేశమేమిటి?

1894 నాటి భూసేకరణ చట్టం కేంద్ర చట్టం. ప్రజా ప్రయోజనం లేక కంపెనీ కోసం ప్రైవేటు భూములను సేకరించేందుకు ఈ చట్టం ప్రభుత్వానికి అధికారం ఇస్తుంది. ఇది తప్పనిసరైన భూసేకరణ.

### 2. ప్రజా ప్రయోజనం అంటే ఏమిటి?

కూలంకషంగా చెప్పాలంటే, వ్యక్తుల స్వప్రయోజనాలు కంటే సమాజం సాధారణ ప్రయోజనాలు, అంటే సమాజ బహుళ ప్రయోజనాలే ప్రజా ప్రయోజనాలని చెప్పవచ్చు.

### 3. భూసేకరణ అధికారి అని ఎవరిని పిలుస్తారు?

ఈ చట్టం కింద భూమి సేకరించే అధికారం వున్న అధికారి కలెక్టర్. కాని కలెక్టర్ విధులు నిర్వహించేందుకు ప్రభుత్వం కలెక్టర్, లేక మరో అధికారిని నియమించవచ్చు. ఆ అధికారిని భూసేకరణ అధికారి (సెక్షన్ 3(సి)) అని పిలుస్తారు.

### 4. ఈ చట్టం కింద ప్రైవేటు భూముల సేకరణకు ఏ విధమైన పద్ధతి పాటిస్తారు?

ఏదైనా డిపార్ట్‌మెంట్ లేదా సంస్థ నుండి భూమి కావాలని అభ్యర్ధన రాతపూర్వకంగా లభించిన అనంతరం ప్రజా ప్రయోజనం లేక కంపెనీ కోసం ఒక నిర్ధిష్ట ప్రాంతంలో (సర్వేనంబర్లు - విస్తీర్ణం - పట్టాదారులు) భూమి అవసరముందని లేక అవసరం వుండవచ్చునని ప్రభుత్వం/ కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేస్తుంది.

### 4. (ఎ) నోటిఫికేషన్ 4(1) ఉద్దేశం ఏంటి?

- ఒక నిర్ధిష్ట భూమిని సేకరించాలని ప్రభుత్వ ఉద్దేశం
- ఈ చట్టం కింద వచ్చే అన్ని చర్యలను చేపట్టేందుకు సేకరించవలసిన భూమిలో అడుగు పెట్టేందుకు ఆథరైజ్డ్ అధికారికి ఇది అధికారం కల్పిస్తుంది.
- నోటిఫికేషన్ 4(1) ప్రచురణ అయిన తేదినాటి మార్కెట్ విలువ ప్రకారం భూమి విలువ అంచనా వేస్తారు.
- డిక్లరేషన్ U/S(6) చేసేందుకు ఏడాది సమయం
- నోటిఫికేషన్ ప్రచురణయిన తేదినాటి నుండి మార్కెట్ రేటుకు అదనంగా 12 శాతం లెక్కింపు

### 4. (బి) నోటిఫికేషన్ 4(1) ప్రచురణకు ముందు సర్వే చేపట్టవచ్చా?

- లేదు, చట్టబద్ధంగా సర్వే చేపట్టకూడదు. అయితే నిజం చెప్పాలంటే రైతులు, ముఖ్యంగా సాగునీటి ప్రాజెక్టులను ప్రతిపాదించిన భూముల విషయంలో అభ్యంతరాలు చెప్పటం లేదు కాబట్టి ముందే సర్వే చేపడుతున్నారు.

### 4. (సి) ఏరూపంలో ప్రచురణ చేస్తారు?

అధికార గెజెట్, రెండు దినపత్రికల్లో ప్రచురిస్తారు. ఈ రెండు పత్రికల్లో ఒక పత్రిక ప్రాంతీయ భాషకు చెందినదై వుండాలి. ఏ భూమి గురించి అయితే మనం నోటిఫికేషన్ ప్రచురణకు సంబంధించిన భూమి పరిధి ఏరియాలో ఆ



- ప్రచురణ ఆఖరు తేదీయే ప్రచురణ తేదీగా భావించాలి.
- 4(1) నోటిఫికేషన్ (సెక్షను 24) ప్రచురణ తర్వాత భూమికి చేసిన మెరుగుదల మార్పులకు నష్టపరిహారం చెల్లించరు.

### 4. (డి) రెండు ప్రాంతీయ దినపత్రికల్లో నోటిఫికేషన్ 4(1)ను ప్రచురించవచ్చా?

అవును. రెండు ప్రాంతీయ దినపత్రికల్లో దీనిని ప్రచురించవచ్చు. అలాంటి సమయంలో ఆంగ్ల దినపత్రికలో ప్రచురించవలసిన అవసరం లేదు.

### 4. (ఇ) భూసేకరణకు ఆసక్తి వున్న వ్యక్తి అభ్యంతరం తెలపవచ్చా?

అవును, ఆసక్తి వున్న వ్యక్తి భూ సేకరణకు అభ్యంతరం తెలుపుతూ నోటిఫికేషన్ 4(1) విడుదలయిన 30 రోజుల్లోగా కలెక్టర్‌కు రాతపూర్వకంగా తెలియపరచాలి. ఈ అభ్యంతరాలపై కలెక్టరు విచారించి వాటిపై ప్రభుత్వానికి తమ సిఫార్సులు (సెక్షన్ 5 - A) పంపించాలి.

### 5. భూమిని సేకరించాలని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చినప్పుడు ఏ పద్ధతి అవలంబించాలని భావిస్తారు?

సెక్షన్ 4(1) నోటిఫికేషన్, ఎంక్వైరి యు/ఎస్ - 5A(సెక్షను 17(1) మరియు (4) అత్యవసర నిబంధనల ప్రకారం వదిలివేయకపోతే) కలెక్టర్ యు/ఎస్ 6 డిక్లరేషన్ ఇవ్వాలి. అలాగే పబ్లికేషన్ 4(1) నోటిఫికేషన్ ప్రకారం ప్రజా ప్రయోజనం కోసం భూములు సేకరిస్తున్నట్లు పైన చెప్పిన మూడు పద్ధతుల్లో నోటిఫికేషన్ ప్రచురించాలి. ప్రజా ప్రయోజనం కోసం భూమి అవసరమయిందనే చెప్పేందుకు చివరి రుజువు ఇదే.

### 5. (ఎ) డ్రాఫ్ట్ డిక్లరేషన్ యు/ఎస్ 6 ప్రచురణ కోసం ఎంత నిర్ణీత వ్యవధి ఇస్తారు?

కోర్టు స్టే ఉత్తర్వులు ఏమైన వుంటే వాటి కాల పరిధిని మినహాయించి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ యు/ఎస్ 4(1) ప్రచురించిన తేది నుంచి గరిష్టంగా ఒక సంవత్సరంలోగా డ్రాఫ్ట్ డిక్లరేషన్‌ను ప్రచురించాలి. లేకపోతే ప్రొసీడింగ్స్ (Proceedings) చెల్లవు.

### 6. ఖచ్చితంగా ఎంత మేరకు భూమిని సేకరించాలని నిర్ణయిస్తారు?

- వాస్తవ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని సేకరించవలసిన భూమిని ఖచ్చితంగా కొలిచి వాటికి సరిహద్దు గుర్తులు పెట్టుకోవాలి. భూమి విస్తీర్ణం, వివరణలో ఖచ్చితత్వమే భూసేకరణలో ప్రధానాంశం (సెక్షన్. 8).
- అనంతరం నోటిఫికేషన్ 4(1) కు ముందు మూడు సంవత్సరాలలో ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో భూమి విక్రయాలను సంబంధించిన రిజిస్ట్రేషన్ గణాంకాల ఆధారంగా ప్రాథమిక వాల్యుయేషన్ ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలి. ప్రాథమిక వాల్యుయేషన్ పత్రం మీద సంబంధిత జాయింట్ కలెక్టర్/ స్పెషల్ కలెక్టర్ ఆమోదం తీసుకోవాలి.

### 7. (ఎ) విచారణ ఉద్దేశం, అవసరం ఏంటి?

భూములను కొలవటం, డిక్లరేషన్‌ను ప్రచురించిన అనంతరం విచారణ కోసం రెండు రకాల నోటీసులు ఇవ్వాలి. భూముల వివరాలు, ఈ భూముల్లో ఆసక్తి వున్నవారు తమ అభిప్రాయాలు చెప్పమని కోరటం, నష్టపరిహారంపై క్లెయిముల, కొలతలు పట్ల అభ్యంతరాలు తదితర అంశాలను ఈ నోటీసులలో పొందుపరచాలి.

- ఈ భూమిని తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు భూమికి దగ్గరలో, అనువైన ప్రదేశంలో ఒక నోటీసును ప్రదర్శించాలి.
- ఈ భూమిలో ఆసక్తివున్న లేక ఆసక్తి వున్నట్లు కనబడుతున్న వ్యక్తులందరికి విడివిడిగా నోటీసులు పంపించాలి.
- విచారణ జరిగే తేది, సమయం, ప్రదేశం గురించి తెలియపరచాలి.
- ప్రచురణ తేది లేక నోటీసుల జారీ చేసిన తేది నుండి కనీసం 15 రోజుల తర్వాత అటువంటి విచారణ చేపట్టాలి.

### 7 (బి) నోటీసు యు/ఎస్ 9(1) మరియు 10ల ప్రచురణకు ముందుగా భూములను కైవసం చేసుకోవచ్చా?

అవును. సెక్షన్ 9(1) మరియు 10ల కింద నోటీసులు జారీ చేసిన

15 రోజుల తర్వాత సెక్షను 17(1), 17(4) ల కింద అత్యవసర నిబంధన మేర సెక్షను 17-3 ఎ(ఎ) కింద ఏ భూములనయినా తీసుకునే ముందు ఆ భూముల్లో ఆసక్తి వున్నవారికి అంచనా వేసిన ప్రకారం భూసేకరణ అధికారి 80 శాతం నష్టపరిహారాన్ని చెల్లించాలి.

### 8. (ఎ) భూసేకరణకు సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పుడు తయారుచేస్తారు?

విచారణ ముగిసిన అనంతరం భూమి ఖచ్చిత విస్తీర్ణం, పరిధులు, చెల్లించవలసిన నష్టపరిహారం, భూమి యజమానుల మధ్య నష్టపరిహారం చెల్లింపు తదితర వివరాలతో ఒక నివేదికను రూపొందించాలి.

### (బి) నష్టపరిహారం పంపిణిలో ఏదైనా వివాదం వస్తే ఏం చేయాలి?

నష్టపరిహారం పంపిణి లేక భూమి యాజమాన్య హక్కులపై ఏదైన వివాదం వచ్చిన సమయంలో సెక్షన్ 30 కింద భూసేకరణ అధికారి ఆ వివాదాన్ని సివిల్ న్యాయస్థానం నిర్ణయానికి వదిలివేయవచ్చు. అలాగే సెక్షను 31 కింద సివిల్ న్యాయస్థానంలో నష్టపరిహారం మొత్తాన్ని జమచేయవచ్చు.

### 8(సి) సివిల్ న్యాయస్థానం దృష్టికి వివాదాన్ని తీసుకువెళ్ళేందుకు ఏదైనా కాలపరిమితి ఉందా?


ఎటువంటి కాలపరిమితి లేదు. అయితే అనవసరంతా జాప్యం జరగకుడదు.

### 8.(డి) నష్టపరిహారం చెల్లింపుకు కాల పరిమితి ఌందా?

సెక్షను 6 (సెక్షను 11(ఎ)) పరిధి కింద డిక్లరేషన్ ప్రచురించినా తేది నుండి రెండు సంవత్సారాల్లోగా నష్టపరిహారం చెల్లించాలి. భూమిని ముందే సేకరిస్తే కాలపరిమితి వర్తించదు.

### 9. అత్యవసర పరిస్థితుల కింద భూమిని స్వాధీనం చేసుకుంటే వడ్డీ చెల్లింపునకు ఏదైనా అవకాశముందా?

ఉంది. సెక్షను 17(1) మరియు (4) కింద అత్యావసర నిబంధనలు ఉపయోగించి భూమిని సేకరించిన సందర్భాల్లో నష్టపరిహారంపై వడ్డీ చెల్లిస్తారు. భూమిని తీసుకున్నప్పటి నుండి వడ్డీ చెల్లించాలి. నష్టపరిహారం చెల్లించినంత వరకు ఏటా 9 శాతం చొప్పున వడ్డీ చెల్లించాలి మొదటి సంవత్సరానికి, అనంతరం ఏటా 15 శాతం చొప్పున (సెక్షన్ 34) కోర్టులో జమ చేసినపుడు నష్టపరిహారంపై 9 శాతం చొప్పున వడ్డీ చెల్లించాలి.



### 10. (ఎ) భూసేకరణకు ఆమోదం తెలుపుతూ ఏదైనా ప్రకటన చేస్తారా? చేస్తే ఏ నిబంధనలు పాటిస్తారు?

అవును. యు/ఎస్ 9 విచారణ పూర్తయ్యి ప్రాథమిక వాల్యుయేషన్ ఆమోదం తీసుకున్నాక, వాల్యుయేషన్‌కు భూమి యజమానులు రాతపుర్వాకంగా అంగీకరిస్తే యు/ఎస్ 11(2) ప్రకారం ఆమోద అవార్డు (consent award) ను జారీ చేయవచ్చు. అటువంటి సమయంలో నష్టపరిహారం పెంపు కోసం భూమి యజమానులు యు/ఎస్ 18 ప్రకారం సివిల్ కోర్టులను ఆశ్రయించటానికి వీలుండదు.

### 10. (బి) ప్రాథమిక భూమిరేటు నిర్ధారణను పెంచేందుకు ప్రత్యామ్నాయ మార్గం ఉందా?

ఉంది. ప్రాథమిక భూమి రేటు విలువకు అదనంగా 50 శాతంకు పైగా నష్టపరిహారాన్ని పెంచేందుకు జిల్లాస్థాయి సంప్రదింపుల కమిటికి అధ్యక్షత వహిస్తున్న జిల్లా కలెక్టరుకు అధికారం వుంటుంది. 50 శాతానికి మించి నష్టపరిహారం పెంచేందుకు సిసిఎల్ఎ అధ్యక్షతన ఏర్పడిన రాష్ట్రస్థాయి సంప్రదింపుల కమిటీకి అధికారముంటుంది.

### 11. నష్టపరిహారాన్ని ఎలా చెల్లిస్తారు?

యు/ఎస్ 11 ప్రకారం నష్టపరిహారాన్ని ప్రకటించిన అనంతరం యు/ఎస్ 12(2) కింద భూసేకరణ అధికారి భూమి యజమానులకు విడివిడిగా నోటీసులు పంపిస్తారు.

### 12. నష్టపరిహారంలో ముఖ్యమైన అంశాలు ఏమిటి?

నోటిఫికేషన్ 4(1) ప్రచురణ తేదినాటి మార్కెట్ విలువ ప్రకారం భూమి విలువ, సేకరణ సమయంలో భూమికి కలిగిన నష్టాన్ని యజమానికి నష్టపరిహారం కింద చెల్లిస్తారు (సెక్షన్ 23(11).

నోటిఫికేషన్ 4(1) ప్రచురణ అయిన తేది నుండి నష్టపరిహారంకు సంబంధించిన ఉత్తర్వులు జారీ అయిన తేది వరకు లేక భూమిని స్వాధీనం చేసుకున్న తేది వరకు ఏది ముందు జరిగితే దాని ప్రకారం మార్కెటు విలువకు ఏడాదికి అదనంగా 12 శాతం చొప్పున నష్టపరిహారం చెల్లిస్తారు. (సెక్షన్ 23-1ఎ).

### 13. భూమి టైటిల్‌కు సంబంధించి వివాదం ఉంటే ఏం చేయాలి?

భూమి టైటిల్ విషయంలో గాని నష్టపరిహారం చెల్లించే సమయంలో వివాదం నెలకొన్న పక్షంలో యు/ఎస్ 30 కింద నష్టపరిహారం సొమ్మును

యు/ఎస్ (18) ప్రస్తావనతో సివిల్ కోర్టులో భూసేకరణ అధికారి జమ చేయవలసి వుంటుంది.

### 14. (ఏ) పరిహారాన్ని ఆమోదించని వ్యక్తుల విషయంలో పరిష్కారం ఏమిటి?

యు / ఎస్ 11(1) కింద ఏ వ్యక్తి అయినా నష్టపరిహారం ఆమోదించని పక్షంలో ఆ వ్యక్తి నష్టపరిహారం సొమ్మును 'నిరసన' తో తీసుకోవచ్చు. ఆ తర్వాత సివిల్‌కోర్టులో యు/ఎస్ (18) కింద ఇచ్చిన 12(2) నోటీసును ప్రస్తావిస్తూ దాన్ని జారీ చేసిన తేదీకి రెండు నెలల్లోగా భూసేకరణ అధికారికి రాతపూర్వక దరఖాస్తును చేసుకోవలసి వుంటుంది.

### 14(బి) నష్టపరిహారం సొమ్మును పెంచాల్సిందిగా పరిహార గ్రహీత సివిల్ కోర్టులో నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చా?

సాధ్యంకాదు. ఇది వాజ్యం కాని కారణంగా నిర్ణీత కాల పరిమితికి లోబడి భూసేకరణ అధికారికి మాత్రమే రాతపూర్వక దరఖాస్తును చేసుకోవలసి వుంటుంది.

### 14(సి). కలెక్టరు ప్రదానం చేసిన మొత్తం కంటే తక్కువ పరిహారాన్ని సివిల్‌కోర్టు మంజూరు చేసే అవకాశం ఉందా?

లేదు. కోర్టు ఈ విధంగా చేయలేదు. కానీ, భూసేకరణ అధికారి కేటాయించిన పరిహారాన్ని పెంచగలదు. (సెక్షన్ 25)

### 14(డి). పరిహార పెంపుకోసం తను చేసుకున్న దరఖాస్తును సివిల్ కోర్టు ఆమోదించని పక్షంలో నిర్వాసితునికి మిగిలిన కార్యాచరణ మార్గాలేంటి?

సివిల్‌కోర్టు ఆదేశాలు నచ్చని పక్షంలో, క్రిందిస్థాయి న్యాయస్థానం ఇచ్చిన తీర్పు లేదా నిర్ణయం కాపీని అందుకున్న 90 రోజుల్లో హైకోర్టులో అప్పీలు చేసుకోవచ్చు. (సెక్షన్ 54)

### 15. సెక్షన్ 18, సెక్షన్ 30ల మధ్య తేడా ఏంటి?

నోటిసును U/S 12(2) క్రింద జారీచేసిన రెండునెలల్లో పరిహారాన్ని పెంచాలని కోరుతూ భూసేకరణ అధికారికి అవార్డులు దరఖాస్తు చేసుకోవాలి. పరిహారంలేదా టైటిల్ విషయంలో వివాదం నెలకొన్న సందార్భాంలో భూసేకరణ అధికారి సివిల్‌కోర్టుకు ప్రతిపాదించాల్సి ఉంది. అలాగే U/S 31 క్రింద పరిహారం మొత్తాన్ని జమ చెయ్యాల్సి వుంది. మరోలా చెప్పాలంటే, భూసేకరణ అధికారి నిర్ణయించే పరిహారం పెంపునకు సంబంధించిన క్లెయిమ్‌లతో వ్యవహరిస్తే, సెక్షన్ 30 పరిహారం నిర్ణయంపై నెలకొన్న వివాదాలు లేదా సేకరించిన భూమికి సంబంధించిన టైటిల్ వివాదాలతో వ్యవహరిస్తుంది.

### 16. సేకరణలో ఉన్న భూమిని ఎప్పుడు స్వాధీనం చేసుకోవచ్చు?

సెక్షన్ 11 క్రింద అవార్డు జారీ అవడంతోనే భూసేకరణ అధికారి భూమిని స్వాధీనం చేసుకోవచ్చు. అప్పటినుంచీ భూమి అన్ని స్వాధీనాల ముందే విముక్తి చెంది పూర్తిగా ప్రభుత్వ స్వాధీనం అవుతుంది. (సెక్షన్ 16)

అత్యవసర నిబంధనలైన సెక్షన్ 17(1),(4) ల క్రింద అవార్డు జారీ చేసిన పక్షంలో సెక్షన్ 9 (1),(10) క్రింద ప్రచురించిన నోటిసు పరిమితి ముగిసిన 15 రోజుల తరువాత ఎప్పుడైనా, భూమిని ముందస్తు స్వాధీనం చేసుకోవచ్చు.

భూమిని స్వాధీనం చేసుకోనే ముందు, అలాంటి భూమికి పరిహారంగా అంచనా వేసిన మొత్తంలో 80 శాతాన్ని భూసేకరణ అధికారి చెల్లించాల్సి ఉంటుంది. (సెక్షన్ 17-3 ఎ (ఎ))

### 17(ఎ). పరిహారం పెంపునకు క్లెయిము చేయని మార్పుల విషయంలో సివిల్ కోర్టు ఆదేశాల ఆధారంగా పరిహారాన్ని పునఃనిర్ణయించే అవకాశం ఏదైనా ఉందా?

ఉంది. సెక్షన్ 28-ఎ క్రింద ఉంది. నిర్ణీత పరిహారాన్ని సివిల్‌కోర్టు పెంచినప్పుడు, అదే నోటీసు క్రింద గుర్తించిన ఇతర భూముల యజమానులు, కలెక్టర్ నిర్ణయించిన పరిహారంపై ఆమోదించిన వ్యకులు తమ భూముల పరిహారాన్ని తిరిగి నిర్ణయించాలని క్లెయిములను దాఖలుచేసీ వెసులుబాటు ఉంటుంది.


- ❐ సెక్షన్ 18 క్రింద, తను భూముల పరిహార పెంపు కోసం క్లెయిములను అంతకు ముందు దాఖలుచేసి ఉండకూడదు.
- ❐ సంబంధిత భూసేకరణ అధికారికి పరిహారాన్ని పునః నిర్ణయించాల్సిందిగా, సివిల్ కోర్టు ఆదేశాలు వెలువడిన 3 నెలలలోగా క్లెయిము చేయవలసి ఉంది.

### 17(బి) పరిహారాన్ని పునఃనిర్ణయించాలని దాఖలయిన క్లెయిములపై భూసేకరణ అధికారి ఎలాంటి చర్యలు తీసుకోగలరు?

సంబంధిత వ్యకులు చేసుకున్న దరఖాస్తులపై భూసేకరణ అధికారి పూర్తిస్థాయి విచారణ జరిపించి, దరఖాస్తు చేసుకున్న భూములు - సివిల్ కోర్టు పరిహారం పెంచిన భూములను పోలిన భూములయిన పక్షంలో, దరఖాస్తు దారునికి చెల్లించే మొత్తాన్ని పునః నిర్ణయిస్తూ ఆదేశాలు జారీ చేయవచ్చు. (సెక్షన్ 28-ఎ (2))

### 17(సి) పరిహారాన్ని పెంచుతూ పునఃనిర్ణయించిన అవార్డుపై కూడా సంతృప్తి చెందని వ్యక్తుల విషయంలో పరిష్కారం ఏమిటి?

పునఃనిర్ణయించిన అవార్డును కూడా ఆమోదించని వ్యక్తులు సెక్షన్




28-ఎ (3) క్రింద నిర్ణీత పరిహారాన్ని పెంచాలని కోరుతూ భూసేకరణ అధికారికి దరఖాస్తు చేసుకోవలసి ఉంటుంది.

**17(డి) యు/ఎస్ 28-ఎ ప్రకారం నష్టపరిహారాలను తిరిగి నిర్ధారించాలని పెట్టుకున్న దరఖాస్తును భూసేకరణ అధికారి తిరస్కరించవచ్చా?**

తిరస్కరించవచ్చు. సివిల్‌కోర్టు నష్టపరిహారం పెంచిన భూములకు సారూప్యత లేని భూములకు నష్టపరిహారం తిరిగి పెంచాలని పెట్టుకున్న దరఖాస్తులను తిరస్కరించవచ్చు.

**17(ఇ). నష్టపరిహారం తిరిగి నిర్ధారింపు యు/ఎస్ 28-ఎ నిబంధన సివిల్ కోర్టులకే కాకుండా ఉన్నత న్యాయస్థానాల ఉత్తర్వులకు వర్తిస్తుందా?**

లేదు. సివిల్ కోర్టుపెంచిన నష్టపరిహారానికీ ఇది వర్తిస్తుంది.

**18. భూసేకరణ ప్రక్రియను ఉపసంహరించుకోవచ్చా?**

అవును భూమిని స్వాధీనం చేసుకునే లోపల భూసేకరణ ప్రక్రియను ఉపసంహరించుకోవచ్చు. అయితే అవసరం ఉన్నా లేకపోయినా భూమిని స్వాధీనం చేసుకున్నాక భూసేకరణ ప్రక్రియను ఉపసంహరించుకోకూడదు.

**19. భూమి లేక భవనంలోగాని కొంతభాగాన్ని మాత్రమే సేకరించిన పక్షంలో యజమానికి ఆస్థి విభజనను నివారించే వెసులుబాటు వుందా?**

ఉంది. సాగుదలకు పనికిరాని లేక ఉపయోగంలేని భూమిని వదిలి మిగిలిన భూమిని సేకరించే సమయంలో ఆస్థి విభజనను నివారించవచ్చు. (సెక్షను 49).

**20. ఈ చట్టం కింద నోటీసుల జారీ చేసేందుకు సమర్థమైన పద్ధతి ఏమిటి?**

(డి) నోటీసు పేర్కొన్న వ్యక్తికి సంతకం చేయబడిన నోటీసు ప్రతిని జారీ చేయాలి.

(బి) ఆ వ్యక్తి దొరకని పక్షంలో అతని కుటుంబానికి చెందిన మరో మగ వ్యక్తికి నోటీసులు పంపించాలి (సెక్షన్ 45(2)). ఆ వ్యక్తి కూడా లేని పక్షంలో నోటీసులను ఈ విధంగా జారీ చేయవచ్చు.

- నోటీసులో పేర్కొన్న వ్యక్తి నివసిస్తున్న లేక వ్యాపారం చేస్తున్న ఇంటి బయిట ద్వారానికి నోటీసు ప్రతి అంటించాలి.
- అవసరమయితే కలెక్టర్ కార్యాలయం లేక కోర్టు ఆవరణలో నోటీసు ప్రతిని ప్రదర్శించాలి. అలాగే స్వాధీనం చేసుకుంటున్న భూమి పరిధిలోకూడా అందరికీ కనిపించేలా నోటీసు ప్రతిని ప్రదర్శించవలసిన అవసరముంది.

**బట్వాడా ద్వారా నోటీసు:** కలెక్టర్ లేక న్యాయమూర్తి ఆదేశాల మేరకు నోటిసు ప్రతిని పోస్టు ద్వారా పంపించాలి. చివరిసారిగ భూమి యజమాని నివశిస్తున్న ఇంటికి లేక అతను వ్యాపారం చేసుకుంటున్న ఇంటికి పోస్టుద్వారా ఆ ఉత్తరాన్ని పంపించాలి. అకనాలెడ్జిమెంట్‌ను జతపరిచి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా ఆ కవర్‌ను పంపించాలి (సెక్షను 45 (3)).

**21. భూసేకరణ కింద స్వాధీనం చేసుకొంటున్న భూములు ప్రభుత్వ భూములయితే ఆ అసైన్డ్ భూముల పట్టాదారులకు నష్టపరిహారం చెల్లించేందుకు ఏదైనా నిబంధన వుందా?**

ఉంది. మార్కెట్ విలువకు సమానంగా, మరియు మార్కెట్ విలువపై 30 శాతం పరిహారంగా నష్టపరిహారం పొందేందుకు ప్రభుత్వ భూముల పట్టాదారులు అర్హులవుతారు. (జి.ఒ.ఎమ్.ఎస్ నంబర్;1307 డివిజన్. (అసైన్1), డిపార్ట్‌మెంట్ 23-12-1993)

**22. అసైన్డ్ భూములను కొనుగోలు చేసినవారు నష్టపరిహారం పొందేందుకు అర్హులా?**

కాదు. భూకేటాయింపుల నియమాలను అనుసరించి ఆ భూములను వారసత్వంగా సంక్రమించేవి తప్ప, బదిలి చేయగలిగినది కాని కారణంగా నియమ ఉల్లంఘనగా పరిగణిస్తారు. 1997 నాటి POT చట్టం కింద చర్యలు తీసుకుంటారు.

***- బి. వెంకటేశ్వరరావు***
*కన్సల్టెంట్, ల్యాండ్‌సెల్,*
*(అనువాదం - ప్రశాంతి)*



# వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లలో వినియోగిస్తున్న వివిధ సాంకేతిక పరిజ్ఞానాలపై వర్క్‌షాపు

పేద ప్రజలకు సురక్షితమైన త్రాగునీటిని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల మేరకు అందచేయటానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని రాష్ట్ర గ్రామీణ నీటిసరఫరా శాఖామాత్యులు శ్రీ పి. విశ్వరూప్ అన్నారు. ఈ ఏర్పాట్లలో భాగంగా వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లలో వియోగిస్తున్న వివిధ సాంకేతిక పరిజ్ఞానాలను కూలంకషంగా పరిశీలించటం కొరకు ప్రభుత్వం శ్రీ ఆర్. కొండలరావు నేతృత్వంలో ఏర్పాటుచేసిన నిపుణుల కమిటీతో రాష్ట్ర మంత్రి ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి అకాడమీలో జులై 9న ఒకరోజు వర్కుషాపు నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానంతో శుద్ధి చేసిన నీటిని అందచేయాన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి ఆశయం అని, ఈ ఆశయ సాధనకు తొలివిడతగా ఈ కార్యక్రమానికి ఈ సంవత్సరం ఆగస్టు 15 నుండి అంకురార్పణ చేయనున్నట్లు తెలియచేసారు. తొలివిడతగా రాష్ట్రంలోని అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక మంచినీటి శుద్ధి ప్లాంటును ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు, అందుకోసమై నియోజక వర్గాల వారీగా గ్రామాల ఎంపిక సత్వరమే చేపట్టాలని ఆయన సూచించారు.

మంచినీటిని శుద్ధి చేసే యూనిట్ల నిర్వహణను ఇందిరా క్రాంతి పథం మహిళా సంఘాలకు అప్పగించనున్నట్లు, ఈ యూనిట్ల నిర్మాణానికి వ్యయమయ్యే మూలధనాన్ని బ్యాంకు ఋణాల ద్వారా పావలా వడ్డీపై అందచేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆయన తెలియచేసారు. ఈ మంచినీటి శుద్ధి ప్లాంట్ల ద్వారా అందచేసే నీరు గ్రామీణ నీటిసరఫరా వ్యవస్థకు ప్రత్యామ్నాయం కాదని, ఎక్కడైతే పి.డబ్ల్యు.ఎస్. పథకం ద్వారా నీటిని శుద్ధి చేయటానికి అవకాశం లేదో, అక్కడ ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తామని తెలియచేసారు. ఈ ప్రయోగం విజయవంతమైతే దశలవారీగా ఈ విధానాన్ని రాష్ట్రమంతా వర్తింపచేస్తామని వివరించారు.

ఈ వర్కుషాపులో పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ ఎం.వి.పి.సి. శాస్త్రి, గ్రామీణాభివృద్ధి శాఖా ముఖ్య కార్యదర్శి శ్రీ కె. రాజు, గ్రామీణ నీటి సరఫరా శాఖ కార్యదర్శి శ్రీమతి చిత్రా రామ్‌చంద్రన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వివిధ జిల్లాలనుండి ఇంజనీరింగు అధికారులు, రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు నిర్వహిస్తున్న వివిధ ఎన్.జి.ఓ.లు, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందచేస్తున్న కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

ఉదయం జరిగిన సెషనులో వివిధ జిల్లాలలో ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు నిర్వహిస్తున్న వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు పనిచేస్తున్న విధానాన్ని గ్రామీణ నీటిసరఫరా విభాగపు ఇంజనీర్లు పవర్ పాయింట్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలలో గ్రామీణ నీటిసరఫరా శాఖ సెక్రటరీ శ్రీమతి చిత్రా రామచంద్రన్ మాట్లాడుతూ, కేంద్రప్రభుత్వం 2008లో విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా పథకం ద్వారా సరఫరా చేసే నీటిని కూడా మరింత నాణ్యతతో గ్రామీణ ప్రజలకు అందచేయటానికి అవసరమైన చోట మంచినీటి శుద్ధి ప్లాంట్ల ద్వారా శుద్ధి చేయబడిన నీటిని అందచేయటానికి 'జలమణి' పథకాన్ని ప్రవేశపెట్టినదనీ, 'జలమణి' నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఈ నూతన ప్రక్రియను ప్రయోగాత్మకంగా చేపట్టనున్నట్లు తెలియచేసారు.

గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ రాజు మాట్లాడుతూ, నీటి శుద్ధిప్రక్రియలో వెలువడే మాలిన్యాల వల్ల పరిసరాలు కాలుష్యం కాకుండా తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అంతే కాకుండా ఈ పథకాల ద్వారా ఏ కొద్ది మందికో లబ్ధి చేకూరేలా కాకుండా, పేద నిరుపేద ప్రజలకు సురక్షిత నీటిని అందచేసేందుకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి శ్రీ ఎం.వి.పి.సి. శాస్త్రి మాట్లాడుతూ ఈ పథక నిర్వహణకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన గ్రామ పంచాయతీలకు ప్రాధాన్యత ఇచ్చి ఎంపికచేయాలని, పథక నిర్వహణకు అవసరమయిన సామర్థ్యాలను శిక్షణ ద్వారా అందచేయాలని అన్నారు. మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో వివిధ కార్పొరేట్ సంస్థలనుండి వచ్చిన ప్రతినిధులు నీటిశుద్ధికై తమ సంస్థలు అందచేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని గూర్చి వివరించారు.

నిపుణుల కమిటీ ఛైర్మన్ శ్రీ ఆర్. కొండలరావు మాట్లాడుతూ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న వివిధ రకాల సాంకేతిక పరిజ్ఞానాలను కూలంకషంగా పరిశీలించిన మీదట, నిర్మాణ, నిర్వహణ వ్యయాలను లెక్కలోనికి తీసుకొని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు అనువైన పరిజ్ఞానాన్ని సిఫారసు చేయనున్నట్లు, ఒక ప్రత్యేక నివేదికను ప్రభుత్వానికి అందచేయనున్నట్లు తెలియచేసారు.

ఈ కార్యక్రమంలో కమిటీలోని ఇతర సభ్యులైన ఇంజనీర్ ఇన్ చీఫ్ శ్రీ బి. రాజేశ్వరరావు, కన్సల్టెంట్ శ్రీ కుల్లప్ప, యూనిసెఫ్ ప్రతినిధి సలాత్తియల్ ఆర్. నల్లి, 'నీరి' సంస్థ ప్రతినిధి డా. ఎం. నానోటి, బాబా ఆటామిక్ రీసెర్చి సెంటరు ప్రతినిధి పాణిక్కర్, తదితరులు పాల్గొన్నారు.

*– డా. వి. శివ శంకర ప్రసాద్,*
*జూనియర్ ఫాకల్టీ, అపార్డ్*

# స్వచ్ఛంద సంస్థలకు చేయూత 'కపార్ట్'

**జల జీవన ప్రమాణాల మెరగుదలను అభివృద్ధిగా భావించవచ్చు. చాలాకాలం ఆర్థికాభివృద్ధి మీదనే ముఖ్యంగా సమగ్రాభివృద్ధి ఆధారపడి ఉంటుందని, దేశ ఆర్థికాభివృద్ధితో పేదల స్థితిగతులు వాటంతటవే మెరుగవుతాయని భావించేవారు. అయితే సమగ్రాభివృద్ధి అంటే కేవలం ఆర్థికపరమైన పురోగమనం మాత్రమే కాదు. అభిలషణీయమైన సంస్థాగతమైన మార్పులు రావాలి, మానవ వనరుల అభివృద్ధి జరగాలి, మౌలిక సదుపాయాల రూపకల్పన జరగాలి. విభిన్న రంగాలలో ఉత్పత్తి, ఉత్పాదకత పెరగాలి. ప్రజా సంస్థల నిర్మాణంలో, విధాన నిర్ణయాలలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడం అన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనేక పథకాలను అమలు జరుపుతోంది. మచ్చుకు పేర్కొనడానికి, గ్రామీణ ఉపాధి హామి పథకం, స్వర్ణజయంతి గ్రామ స్వరోజ్ గారి పథకం, ఇందిరా ఆవాస్ పథకం, ప్రధాన మంత్రి గ్రామ సడక్ పథకం, రాజీవ్ గాంధీ గ్రామీణ్ విద్యుత్ పథకం మొదలగునవి.**

పేదరికం, లేమి, వివక్షత, వెలి వంటి అంశాలలో చైతన్యం పెంపొందించటం, సామాజిక సమీకరణ, సేవలు అందించటం, శిక్షణ, పరిశోధన, అడ్వకసీ వంటి వాటి ద్వారా సృజనాత్మక పరిష్కారాలను కనుగొనటంలో స్వచ్ఛంద సంస్థల రంగం గణనీయంగా దోహదం చేసింది. ప్రజలకీ, ప్రభుత్వానికీ మధ్య సమర్థ రాజకీయేతర అనుసంధానంగా స్వచ్ఛంద సంస్థల రంగం ఎనలేని సేవలు చేసింది.

స్వచ్ఛంద సంస్థల రంగంతో ప్రభుత్వమూ, ప్రైవేటు రంగమూ స్థానిక, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో కలిసి పని చేయాల్సిన ఆవశ్యకతను గుర్తించి ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలో ప్రజల కార్యాచరణ గ్రామీణ సాంకేతిక విజ్ఞాన వికాస సంస్థ (కపార్ట్) అనే సంస్థను నెలకొల్పి ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలతో పనిచేయటానికి దోహదపడుతోంది.

సమగ్ర గ్రామీణాభివృద్ధి కోసం 12000కుపైగా స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో పనిచేస్తున్న కీలక సంస్థ ప్రజల కార్యాచరణ, గ్రామీణ సాంకేతిక విజ్ఞాన వికాస సంస్థ (కపార్ట్) అభివృద్ధి ప్రక్రియలో లక్షలాది మంది ప్రజలను భాగస్వాములను చేసింది. సమర్థవైనదిగా నిరూపించుకున్న అనేక పథకాలకు ఆర్థిక సహకారం, వసతుల కల్పన, విధి విధానాలను కూడా 'కపార్ట్' సంస్థ అందిస్తోంది.

భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రాలయం ద్వారా సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టం – 1860 క్రింద 'కపార్ట్' సంస్థను ఈ క్రింది ఆశయాలతో రిజిష్టర్ చేశారు.

✧ స్థిరమైన అభివృద్ధికి దోహదపడే గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల అమలుకు సహకరించడం

✧ స్వచ్ఛంద సంస్థలు, వాటి కార్యక్రమాలకు సంబంధించి జాతీయ స్థాయిలో "సమాచారం కేంద్రం" (డాటా బ్యాంక్) గా పనిచేయడం

✧ అవసరాలకు అనుగుణంగా సరైన గ్రామీణ సాంకేతిక విజ్ఞానాన్ని అభివృద్ధి పరచడం, గ్రామ ప్రాంతాలకు విస్తరింపచేయడంలో జాతీయ స్థాయిలో కీలక సంస్థగా పనిచేయడం.


✧ ప్రజల భాగస్వామ్యాన్ని, స్వచ్ఛంద కార్యాచరణను ప్రోత్సహించడం.

✧ జాతీయ, అంతర్జాతీయ సంస్థలలో సంబంధాలు నెలకొల్పడం.

✧ 'కపార్ట్'/'సంస్థ' కార్యక్రమాలన్నీ ప్రజలను సమాయత్త పరచడం (సోషల్ మొబిలైజేషన్), సామర్థ్యాలను అభివృద్ధి పరచడం (కెపాసిటి బిల్డింగ్), గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించడం, సాంప్రదాయక విజ్ఞానాన్ని ఆదరించడం, ప్రోత్సహించడం, గ్రామీణ సామాజిక వ్యవస్థల మధ్య సంబంధాలను పెంపొందించడం, ప్రోత్సహించడం కోసం రూపొందించబడతాయి.

## ప్రజల సహకారం

ప్రజలకు సహకారం (పీపుల్స్ కో– ఆపరేషన్) అనే ఈ పథకం ద్వారా, అవసరం, సృజనాత్మకత అనే విస్తృత ప్రాతిపదికన, ప్రజల ఆదాయ అభివృద్ధి, ఉపాధి, ఉత్పాదకత పెంపుదల వంటి పథకాల రూపకల్పనకు ప్రాధాన్యం ఇస్తూ, అవసరాన్నిబట్టి గ్రామీణ ఆరోగ్యం, విద్య వంటి అంశాలతో కూడిన పథకాలను కూడా రూపొందించడం జరుగుతుంది. ఈ విధమైన సమీకృత పథకాల ద్వారా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా గ్రామాలు, పంచాయితీలలో కార్యక్రమాలు నిర్వహించడానికి స్వచ్ఛంద సంస్థలను (VOs) ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ పథకాల కోసం గ్రామ సభల ద్వారా ప్రజల భాగస్వామ్యంతో గ్రామ అధ్యయన కార్యక్రమం



(PRA) నిర్వహించి, స్వచ్ఛంద సంస్థల సామర్థ్యాన్ని అంచనాచేసి, నిర్ధారించిన పిదప, ఫలితాల మదింపునకు వీలుగా ఈ పథకానికి మూడు సంవత్సరాల కాల పరిమితి కేటాయించడం జరుగుతుంది.

## గ్రామీణ సాంకేతిక విజ్ఞాన వికాసం

గ్రామీణ ప్రాంత అవసరాలకు అనుగుణంగా నూతన సాంకేతిక విజ్ఞాన రూపకల్పనకు, అభివృద్ధికి 'కపార్ట్' సంస్థ, ఇతర జాతీయ స్థాయి సంస్థలతోను, సాంకేతిక పరిశోధనా సంస్థలతోను ఎన్. జి. ఓ లతోను కలిసి పని చేస్తుంది. నూతనంగా అభివృద్ధి పరచబడిన సాంకేతిక విజ్ఞానాన్ని ప్రయోగశాలల నుండి గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపచేయడానికి, ఉత్పాదకతను పెంచడానికి, గ్రామీణ ప్రజల కష్టాలను దూరం చేయడానికి ఈ కార్యక్రమం ద్వారా 'కపార్ట్' పనిచేస్తుంది. సంస్థలను బలోపేతం చేయడం, ప్రయోజనకరమైన, నిరూపితమైన గ్రామీణ సాంకేతిక విజ్ఞానానికి మార్కెట్ ప్రాచుర్యం కల్పించడం, సమాచారాన్ని అందుబాటులో వుంచే వ్యవస్థను అభివృద్ధి పరచడం, 'గ్రామీణ సాంకేతిక విజ్ఞాన భాండాగారం'గా ఉపయోగపడడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం.

**లబ్ధిదారుల పథకాల నిర్వహణ**

దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తున్న ప్రజలలో వారి సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కులకు సంబంధించిన అవగాహన పెంచడం ద్వారా వారిలో సాధికారతను పెంపొందించడం ద్వారా వారి జీవితాలలో నాణ్యతను పెంచుకోవడానికి ఈ పథకం దోహదపడుతుంది.

ప్రజల వెనుకబాటు తనానికి కారణమైన సామాజిక, ఆర్థిక, పర్యావరణ అంశాలపట్ల అవగాహన పెంచడానికి సదస్సులు, చర్చా వేదికలు నిర్వహించడం జరుగుతుంది.

## వికలాంగులు - కార్యాచరణ

ప్రభుత్వం అందిస్తున్న వివిధ సౌకర్యాలు, సేవలు, సమాచారం, అభివృద్ధి కార్యక్రమాలను సమస్థాయిలో అందుకోలేకపోతున్న గ్రామీణ ప్రాంతాలలోని వికలాంగుల కోసం ఈ పథకం రూపొందించబడింది. ఈ పథకం ద్వారా వికలాంగులకు సామాజిక స్థాయి పునరావాస కార్యక్రమాలను రూపొందించి, అనుభవమున్న స్వచ్ఛంద సంస్థల ద్వారా అమలు పరచడం జరుగుతుంది. వికలాంగుల అభివృద్ధికి అవకాశాలు కల్పించగలిగి, ఆంక్షలు, అవరోధాలు లేని వాతావరణంలో అమలు జరుపగలిగే సమర్థత వున్న స్వచ్ఛంద సంస్థలకు ఈ పథకం అమలు బాధ్యతలు అప్పగిస్తారు.

## మార్కెట్ సదుపాయాలు

స్వచ్ఛంద సంస్థల సహకారంతో 'గ్రామీణ మేళా' లను 'కపార్ట్' సంస్థ, ఏర్పాటు చేస్తుంది. అందుకు అవసరమైన ఆర్థిక సహకారం అందిస్తుంది. గ్రామీణ ఉత్పత్తిదారులకు వృత్తిదారులకు, పట్టణ ప్రాంత కొనుగోలు దారుల పరస్పర కలయికకు ఈ మేళా ఉపయోగపడుతుంది. తద్వారా పట్టణ ప్రాంత వాసులకు గ్రామీణ ప్రాంతాల పట్ల, వాటి పరిస్థితుల పట్ల సరైనా, సానుకూలన దృక్పథం ఏర్పాడడానికి అవకాశం ఏర్పడుతుంది. గ్రామీణ ఉత్పత్తిదారులకు పట్టణ ప్రాంత వినియోగదారులతో పరిచయం ఏర్పడటం ద్వారా, వారి అవసరాలు సరికొత్త డిజైన్‌లు వంటి వాటి గురించి తెలుసుకునే అవకాశం ఏర్పడుతుంది. కొత్త పరిచయాల మూలంగా కొత్త రిటైల్ మార్కెట్ విస్తరణ అవకాశాలు మెరుగుపడతాయి. ఇతర గ్రామీణ రాత్పత్తిదారులతో పరిచయాలవల్ల ఒకరి విజ్ఞానం, అనుభవం మరొకరితో పంచుకొని, నాణ్యమైన, మన్నికైన ఉత్పత్తుల కొరకు, మార్కెట్ విస్తరణకు ఈమేళాలు దోహదపడతాయి.

## యంగ్ ప్రొఫెషనల్స్

'కపార్ట్' ప్రతి సంవత్సరం, వృత్తి విద్యా కోర్సులు నిర్వహించే సంస్థలలో కాంపస్ రిక్రూట్‌మెంట్ జరుపుతోంది. తద్వారా యంగ్ ప్రొఫెషనల్స్‌ను ఎంపిక చేసి, వారిని ఆయా సంస్థలలోను, డి. ఆర్. డి. ఎలలోను, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలోను, దేశ వ్యాప్తంగా వున్న 'కపార్ట్' ప్రాంతీయ కార్యాలయాల్లోను నియమిస్తుంది. యువతకు గ్రామీణాభివృద్ధి పట్ల అవగాహన పెంచడం కోసం, వృత్తి నైపుణ్యాలను నేర్పడం కోసం 'అపార్డ్' ప్రయత్నిస్తోంది. యంగ్ ప్రొఫెషనల్స్‌గా వారు తమ నియామక కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న తరువాత, యువత తమంత తాముగా సంస్థలను ఏర్పాటు చేసుకోవడానికి, ఆర్థిక సహకారం అందించడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తుంది, వారిని ప్రోత్సహిస్తుంది.

**'కపార్ట్' పథకాలు పొందడానికి అర్హతలు**


'కపార్ట్' పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి వి. ఓ. లకు ఉండవలసిన అర్హతలు:

- సంబంధిత వి.ఓ సొసైటీ రిజిస్ట్రేషన్ చట్టం, 1860 కిందగాని, రాష్ట్రాల సవరణలో కూడిన ఇండియన్ ట్రస్ట్ చట్టం 1852 ననుసరించికాని, రిలిజయస్ లేదా చారిటబుల్ సంస్థల రిజిస్ట్రేషన్ చట్టం 1920 కిందగాని రిజిస్టర్ అయి వుండాలి.
- బ్యాంకులోగాని, పోస్టాఫీసులోగాని మూడు సంవత్సరాలుగా అకౌంట్ వుండాలి.
- గ్రామీణ ప్రాంతాలలో లబ్దిదారులతో పనిచేస్తుండాలి.
- ప్రజల భాగస్వామ్యంతో పనిచేస్తున్నట్లు నిరూపించే రికార్డు దాఖలాలు కలిగి వుండాలి. పరిమిత అనుభవం కలిగిన వి.ఓ.లు మొదటగా ప్రాంతీయ కార్యాలయాలకు (ఆర్.సి) 10 లక్షలకన్న తక్కువ విలువ వున్న ప్రాజెక్టు కొరకు దరఖాస్తు చేసుకొనవచ్చును.
- ఆర్థిక ఆంక్షలు విధించబడివున్న మూడు ప్రాజెక్టులకన్న మించి ప్రస్తుతం పని చేస్తుండరాదు. పై ప్రాథమిక నిబంధనలు కనీస అర్హతలు మాత్రమే. ఈ పై అర్హతలున్నంత మాత్రాన ఆర్థిక సహకారం తప్పక అందించబడుతుందనే గ్యారంటీ ఏమీ లేదు.

గమనించవలసిన విషయమేమంటే, ప్రభుత్వనిధులు దుర్వినియోగం జరిపిన సంస్థలపై ఆర్థిక ఆంక్షలు విధించబడతాయి. అది 'కపార్ట్' లోనే కాదు. అన్ని ప్రభుత్వశాఖలు, సంస్థలకు సంబంధించి కూడా వర్తిస్తుంది.

**పర్యవేక్షణ, మూల్యాంకన మరియు నిధుల విడుదల**

సమర్పించిన ప్రాజెక్టుల ప్రతిపాదన పరిశీలించబడి 'ప్రీ ఫండింగ్ అప్రైజల్' పూర్తయిన తరువాత మాత్రమే వి. ఓ లకు నిధులు విడుదల చేయబడుతాయి. తరువాత విడతల నిధుల విడుదలకు, మధ్యంతర, తుది మూల్యాల్యంకనాలను చేపట్టడం జరుగుతుంది. ఈ క్రమంలో ఇమిడి వాన్న ప్రాథమిక చర్యలు ఇలా ఉంటాయి. వి. ఓ. తమ సంస్థకు సంబంధించిన 'అర్హతల పత్రం' (ప్రొఫైల్) ను సమర్పించాలి. ఆ వివరాలను




పరిశీలించిన మీదట సంతృప్తికరంగా వున్నచో, సమర్పించిన ప్రాజెక్ట్ ప్రతిపాదన పరిశీలనకు స్వీకరించబడుతుంది.

✧ ప్రాజెక్ట్ ప్రతిపాదన సంతృప్తికరంగా వున్నట్లైతే, వి. ఓ కు. ప్రాజెక్టుకు సంబంధించి 'ప్రీ ఫండింగ్ అప్రయిజల్' జరుపబడుతుంది.

✧ ప్రాంతీయ కమిటీ గాని, జాతీయ స్టాండింగ్ కమిటీ గాని 'ప్రీ ఫండింగ్ రిపోర్ట్' ను పరిశీలిస్తుంది. అటు తర్వాత వారి సలహాలను అనుసరించి, మొదటి విడత నిధులు విడుదల చేయబడతాయి.

✧ తదుపరి విడత నిధులను, మధ్యంతర మూల్యాంకనం జరిపిన తరువాత మాత్రమే విడుదల చేస్తారు.

✧ వి. ఓ తుది ముల్యాంకన నివేదిక (పోస్ట్ ఇవాల్యుయేషన్ రిపోర్ట్) సంతృప్తికరంగా వున్నప్పుడు మాత్రమే, వి. ఓ. కు సంబంధించిన తదుపరి ప్రాజెక్టులకు ఆమోద లభిస్తుంది.

✧ కాలానుగుణమైన మూల్యాంకనలు మాత్రమే కాక, వి.ఓ.కు సంబంధించిన అన్ని విషయాలపై సమగ్ర మూల్యాంకనాన్ని కూడా 'కపార్ట్' సవివరంగా జరిపిస్తుంది.

✧ ఆసక్తి కలిగిన సంస్థలు 'కపార్ట్' కేంద్ర కార్యాలయాన్ని గాని, దగ్గరలో వున్న ప్రాంతీయ కేంద్రం మెంబర్ కన్వీనర్ గారిని కాని వివరాల కోసం సంప్రదించవచ్చు.

పశ్చిమ మండల ప్రాంతీయ కమిటీ – కపార్ట్
నవజీవన్ ట్రస్ట్ కాంప్లెక్స్, ఆశ్రం రోడ్,
అహ్మదాబాద్ – 380014 (గుజరాత్)
ఫోన్ – (079) 27545073, ఫ్యాక్స్ (079) 27545072
ఇ– మెయిల్ : rc_ahd@hotmail.com

కార్యక్షేత్రాలు : గుజరాత్, మహారాష్ట్ర, ధమన్ & డివ్యూ, దాదర్ & నాగర్ హవేలి

తూర్పు మండల ప్రాంతీయ కమిటీ – కపార్ట్
యస్. ఐ. ఆర్. డి, కాంపస్, యూనిట్ – 8
భువనేశ్వరం – 751012 (ఒరిస్సా)
ఫోన్– (0674) 2565850, ఫ్యాక్స్ (0674) 2565860
ఇ– మెయిల్ : capart_rcbhub@sify.com

కార్యక్షేత్రాలు : పశ్చిమ బెంగాల్, ఛత్తీష్ఘడ్, ఒరిస్సా, అండమాన్ & నికోబార్ ద్వీపం

ప్రాంతీయ కమిటీ – కపార్ట్
యస్. సి. ఓ/179 – 180 రెండవ అంతస్తు,
విభాగం : 17 – సి, ఛండీఘర్ – 160017
ఫోన్ – (0172) 2720465, ఫ్యాక్స్ (0172) 2700457
ఇ– మెయిల్ : capart_chd@rediffmail.com

కార్యక్షేత్రాలు : హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్ము & కాశ్మీర్, ఛండీఘర్ & పంజాబ్

ఈశాన్య మండల ప్రాంతీయ కమిటీ – కపార్ట్
ఆశోక్ పథ్, వశిష్ట రోడ్,
గౌహతి – 781028 (అస్సాం)
ఫోన్ (0361) 2268369, ఫ్యాక్స్ (0361) 2222118
ఇ– మెయిల్ : capartrcghy@yahoo.co.in

కార్యక్షేత్రాలు : అస్సాం, నాగాల్యాండ్, మిజోరాం, సిక్కిం, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్, త్రిపురా & మేఘాలయ

దక్షిణ మండల ప్రాంతీయ కమిటీ – అపార్డ్ ఫ్యాకల్టీ బిల్డింగ్ నెం.11
జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ (ఎన్.ఐ.ఆర్.డి) రాజేంద్రనగర్, హైదరాబాద్ –500030
ఫోన్– (040) 24017851, ఫ్యాక్స్ (040) 24018669
ఇ– మెయిల్ : capartrchyd@కపార్ట్hotmail.com

కార్యక్షేత్రాలు : ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పాండిచ్చేరి

ఉత్తర మండల ప్రాంతీయ కమిటీ – కపార్ట్
టాంబి టవర్, 3వ అంతస్తు, సంసార్ చంద్ర రోడ్,
జైపూర్ – 302001 (రాజస్థాన్)
ఫోన్– (0141) 2373460, ఫ్యాక్స్ (0141) 2379783
ఇ– మెయిల్ : capart.rcjapur@gmail.com

కార్యక్షేత్రాలు : ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్

మధ్య మండల ప్రాంతీయ కమిటీ – కపార్ట్
పి. ఐ. సి. యు. పి. భవనం, 6వ అంతస్తు, బ్లాక్ –ఎ,
విభూది ఖండ్, గోంతినగర్, లక్నో – 226010 (ఉత్తర ప్రదేశ్)
ఫోన్– (0522)2721695, ఫ్యాక్స్ (0522) 2721696
ఇ– మెయిల్ : capart_rcluck@yahoo.co.in

కార్యక్షేత్రాలు : ఉత్తరప్రదేశ్, ఉత్తరాంచల్


జాతీయ కమిటీ – కపార్ట్
కమాన్ భవన్, 5వ అంతస్తు, వెస్ట్ గంధీ మైదాన్, పాట్నా – 800001 (బీహార్)
ఫోన్ – (0612) 2211648, ఫ్యాక్స్ (0612) 2203669
ఇ– మెయిల్ : rcpatna@yahoo.com

కార్యక్షేత్రాలు : బీహార్, జార్ఖండ్

ప్రాంతీయ కమిటీ – కపార్ట్
ఇ. నెం. 304, ఇందిరా నివాస్, భారతతినగర్, 3వ మెయిన్ రోడ్, దాసనకొప్పసర్కిల్,
ధార్వాడ్ – 508001 (కర్నాటక)
ఫోన్ – (0836) 2440309, ఫ్యాక్స్ (0836) 2770810
ఇ– మెయిల్ : capartrcwd@hotmail.com

కార్యక్షేత్రాలు : కర్నాటక, కేరళ, లక్షద్వీప్, గోవా

***– డా. ఆర్. అరుణ్ జ్యోతి,***
*సెంటర్‌హెడ్, మహిళా శిశుఅభివృద్ధి.*




# ఓ ఆరేళ్ళ బుడతడి అపూర్వ కృషి

ఎక్కడో చీకటి ఖండం ఆఫ్రికాలోని ఓ మారుమూల ప్రదేశంలో ప్రజలు రక్షిత మంచినీరు లేక రోగాల బారిన పడి ఒకరు తరువాత ఒకరు మృత్యుముఖంలోకి వెళ్తుంటే, వందల మైళ్ల దూరంలో అట్లాంటిక్ మహా సముద్రం అవల ఉన్న ఓ చిరు హృదయం రగిలిపోయింది, కదిలిపోయింది. ఆ చిన్న కదలికే జలధారగా మారి శతాబ్దాలుగా తడి ఆరిపోయివున్న గొంతుకలను తడిపి, వారి దాహార్తినీ తీర్చింది. ఎందరికో ప్రేరణ ఇచ్చిన ఈ మహత్తర విజయం వెనక ఓ ఆరేళ్ళ బాలుడి కృషి ఎంతో వుంది. ఆ కృషి ఏమిటో, ఆ కథ ఏమిటో మనమిప్పుడు తెలుసుకుందాం.

అది 1998వ సంవత్సరం జనవరి నెల కెనడాలోని ఓ చిన్న పట్టణంలోని ఒక వీధిబడి. అది ఒకటోతరగతిలో ఉన్న ఆరేళ్ల ర్యాన్ తన క్లాస్ టీచర్ చెబుతున్న మాటలను చాలా ఏకాగ్రతతో వింటున్నాడు.

“మీరిచ్చే సెంట్ (పైసాలాంటిది) తో ఒక పేదవిద్యార్థికి ఒక పెన్సిల్‌ను కొనవచ్చు. 25 సెంట్స్‌తో 175 విటమిన్ టాబ్లెట్స్, 60 సెంట్స్‌తో ఒక్కో శిశువుకు రెండు నెలల పాటు కావాల్సిన మందులు కొనవచ్చు. 70 డాలర్లతోనైతే ఒక గ్రామమంతటికీ అవసరమైన మంచినీటిని అందించే ‘బోర్‌వెల్’ (గొట్టపుబావి) ను అమర్చవచ్చు”.

టీచర్ ఇలా చెప్పుకు పోతోంది. ర్యాన్ శ్రద్ధగా ఆలకించి ఇంటికి వచ్చాడు. చీకటి పడిన తరువాత అమ్మ సుసాన్, నాన్న మార్క్ తమ ఆఫీసు పనులు ముగించుకొని ఇంటికి చేరుకున్నారు.



టీచర్ చెప్పిన విషయాన్ని అమ్మకు చెప్పాడు ర్యాన్. మూడేళ్ల తమ్ముడు కీగన్ అమ్మను అతుక్కొని అల్లరి పెడుతుంటే 'దట్స్ నైస్' అని అమ్మ ఊరుకొంది. భోజనాలు చేస్తున్నప్పుడు ర్యాన్ ఆ విషయాన్ని మళ్ళీ చెప్పాడు.

"డెబ్బై డాలర్లా" ఆశ్చర్యంగా అంది సుసాన్.

"చాలా పెద్ద మొత్తం. అంతడబ్బు మన వల్ల కాదు" అని కూడా అంది. ర్యాన్‌లో కాస్త నిరాశ. మరుసటిరోజు సాయంత్రం మళ్లీ అదే ప్రస్తావన తెచ్చాడు ర్యాన్.

"మీకు అర్థం కావడంలేదు. సరైన మంచినీరు లేక ఎంతోమంది పిల్లలు చనిపోతున్నారట" కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ ర్యాన్ చెప్పాడు. సుసాన్ ఒక్కసారి భర్త మార్క్ వైపు చూసి ర్యాన్‌ను సముదాయించింది.

"నీకు నిజంగా 70 డాల్లర్లు కావాలంటే నీవు ఇంట్లో కొన్ని అదనపు పనులు చేయాల్సి ఉంటుంది" అని షరతుపెట్టింది సుసాన్. ఒక్కసారే ర్యాన్ ముఖం ఆనందంతో వెలిగిపోయింది.

ర్యాన్ చేయాల్సిన పనుల జాబితాలతో సుసాన్ ఒక పట్టికను తయారు చేసింది. ఒక కాగితంపై క్షుణ్ణంగా 35 గళ్ళు గీచి, ఒక్క గడిలోని పనిని పూర్తి చేస్తే, 2 డాలర్ల చొప్పున ఇస్తానంది. ఈ అదనపు పనులు చేయడానికి ర్యాన్ వెంటనే అంగీకరించాడు.

ఇంటిలో దుమ్ము దులపటంతో ర్యాన్ మొదటిపని ప్రారంభమైంది. అన్న జోర్డన్, తమ్ముడు కీగన్ బయట ఆడుతుంటే ర్యాన్ ఇంట్లో పనులు చేస్తుండేవాడు. సోదరులు సోఫాలో పడుకొని టీవీ చూస్తుంటే, తను కిటికీ అద్దాలు తుడుస్తూ ఉండేవాడు. ర్యాన్ 'బోర్‌వెల్' లక్ష్యం గురించి తెలుసుకున్న తాత మరో పని అప్పగించి 10 డాలర్లు ఇచ్చాడు. క్లాస్‌లో మంచి మార్కులు తెచ్చుకొన్న ర్యాన్ తన రిపోర్టు కార్డును తల్లిదండ్రులకు చూపించి మరో 5 డాలర్లు కొట్టేశాడు. తను డబ్బును దాచుకొనే బిస్కెట్లు టిన్‌లో ఇప్పుడు 30 డాలర్లు చేరాయి. కానీ స్కూల్లో 'ఫండ్‌రైజింగ్' ఉద్యమం గడువు పూర్తయిందని ప్రకటించినప్పుడు, "నేనింకా బోర్‌వెల్ కోసం నిధులు సేకరిస్తూనే ఉన్నాన"ని ర్యాన్ స్కూల్లో చెప్పాడు.

కొన్నాళ్ల తరువాత, సుసాన్ ఆఫీస్‌కెళ్తూ, ఫ్రిజ్ మీద ర్యాన్ అతికించిన పట్టిక వైపు ఒక్క సారి దృష్టి మరల్చింది. అప్పటికి మూడింట రెండువంతుల గళ్లు పూర్తయ్యాయి. "వీడి పిచ్చిగానీ ఎక్కడో ఆఫ్రికాలో బోర్‌వెల్ కోసం ఇక్కడ ఎవరు డబ్బిస్తారు వీడికి" అని ఓ సారి నిట్టూర్చి వెళ్లిపోయింది సుసాన్.

ర్యాన్ తలపెట్టిన ఉద్యమం గురించి ఆరా తీయాలని సుసాన్ అనుకొని, స్కూలుకు ఫోన్ చేసింది. ఎవరికీ ఆ వివరాలు తెలియవని చెప్పారు. చేసేదిలేక, ఒక అంతర్జాతీయ సంస్థలో పనిచేస్తున్న తన స్నేహితురాలు బ్రెండా కౌచ్‌కు సుసాన్ ఫోన్ చేసింది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బోర్‌వెల్స్ నిర్మించి రక్షిత తాగునీరు అందించే 'వాటర్ క్యాన్" అనే స్వచ్ఛంద సంస్థ గురించి బ్రెండా చెప్పింది. 'వాటర్ క్యాన్' కు బ్రెండానే ఫోన్ చేసి, ర్యాన్ చేస్తున్న ప్రయత్నాలను వివరంగా చెప్పింది.

"మీకు 70 డాలర్లు పెద్ద మొత్తం కాక పోవచ్చుగానీ, ఆ చిన్నారికి ఎంతో శ్రమతో సంపాదించిన డబ్బు అది. వాడి చేతుల మీదుగానే ఆ సొమ్మును మీకందిస్తాను" అని బ్రెండా ఆ సంస్థకు చెప్పింది.


ఆ ఏడాది ఏప్రిల్‌లో ఏర్పాటు చేసిన ఓ చిన్న ఫంక్షన్‌లో ర్యాన్ తన బిస్కట్ టిన్‌ను మారుతున్న చేతులతో 'వాటర్ క్యాన్' అధికారి నికోలెబోస్లేకి అప్పగించాడు. అందులోని నాణాలను లెక్కపెట్టి ఇందులో 5 డాలర్లు ఎక్కువున్నాయే అని నికోలె అనడంతో,

"అయితే ఫరవాలేదు లెండి, ఆ బోర్ వెల్స్ వేసే కార్మికులకు వేడివేడి టిఫిన్స్ కొని ఇవ్వండి" అని ర్యాన్ అన్నాడు.

'వాటర్‌క్యాన్' చేపడుతున్న కార్యకలాపాల గురించి వివరిస్తూ "నీవిచ్చిన 70 డాలర్లు చేతిపంపు కొనడానికి మాత్రమే సరిపోతుంది. అసలు బోర్‌వెల్ తవ్వటానికి 2000 డాలర్లు ఖర్చువుతుంది" అని నికోలె చల్లగా చెప్పింది. అంత పెద్ద మొత్తం సంపాదించడం కష్టమని తెలుసుకొనే వయస్సు కూడా ర్యాన్‌కు లేదప్పుడు. కానీ వెంటనే, "అయితే నేనిక మరిన్ని ఎక్కువ ఇంటిపనులు చేస్తాన"ని నికోలెకు చెప్పాడు ర్యాన్.

వాస్తవానికి వాటర్‌క్యాన్ బోర్‌వెల్స్ నిర్మాణానికి 1000డాలర్లు ఖర్చుపెడితే, కెనడా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ మరో 2000 డాలర్లు మ్యాచింగ్ గ్రాంట్‌గా ఇస్తోంది. ఒక్కో బోర్‌వెల్‌కు 2000 డాలర్లు ఖర్చువుతుందంటే, ర్యాన్ 700 డాలర్లు పోగు చేస్తే సరిపోతుందని నికోలె వివరించి చెప్పింది.

ఆ రాత్రి ర్యాన్ అమ్మానాన్నలు ఇప్పుడేం చేయడమా అని తలపట్టు కొని ఆలోచించసాగారు. ర్యాన్ పక్క మీదకు చేరి, కొడుక్కి నచ్చచెప్పడం ప్రారంభించాడు. "నీవిప్పటికే చాలా గొప్ప పనిచేశావు. నీలాంటి చిన్న పిల్లలు ఇంట్లో పనులు చేసి 700 డాలర్లు సంపాదించడం మామూలు



విషయమనుకొన్నావా? సాధ్యమయ్యే పనికాదు నాన్నా! "అని ఎన్నో విధాలా చెప్పాడు. కానీ ర్యాన్ మాత్రం సాధ్యమేనని అనుకొని నిద్రలోకి జారుకున్నాడు.

ఆ తరువాతి వారంలో సుసాన్ స్నేహితురాలు బ్రెండా తనకు తెలిసిన వాళ్లందరికీ ర్యాన్ ప్రాజెక్టు గురించి వివరించి తోచిన సాయం చేయమని ఈ-మెయిల్స్ పంపించింది. ఆ మర్నాడే బ్రెండా మెయిల్‌కు సమాధానం వచ్చింది. "ర్యాన్ ఆలోచన తననెంతో ముగ్దుణ్ణి చేసిందని, ఈ ప్రాజెక్టులో ర్యాన్ తన స్వశక్తితో ఎంత సంపాదిస్తే, అంతే మొత్తం తనవంతు సాయం అందిస్తానని బ్రెండా కజిన్ బ్లెయిన్ తన రిప్లై మెయిల్‌లో రాశాడు.

మరో మిత్రుడు ఫోన్ చేసి ర్యాన్ ప్రాజెక్టుగురించి న్యూస్ పేపర్లో రాయిస్తానని ప్రామిస్ చేశాడు. అనుకున్నట్టుగానే ఓ స్థానిక పేపరులో ర్యాన్ గురించి పెద్ద పెద్ద అక్షరాలతో వార్త అచ్చయింది. ఈ వార్తకు దాతల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది.

కొన్నాళ్ల తర్వాత 'వాటర్‌క్యాన్' సంస్థనుంచి ర్యాన్‌కు, సుసాన్‌కు పిలుపొచ్చింది. 'ర్యాన్‌వెల్' కు కావల్సిన 700 డాలర్లు పోగయ్యాయి. సెప్టెంబర్ నెలలో జరిగే బోర్డుమీటింగ్‌కు ప్రత్యేక ఆహ్వానితులుగా రావాలని ఆసంస్థ కోరింది. ఆ సమావేశానికి వాటర్ క్యాన్ అధికారులతో పాటు క్షేత్ర స్థాయిలో పనిచేసే కెనెడియన్ ఫిజిషియన్స్ ఫర్ ఎయిడ్ అండ్ రిలీఫ్ సంస్థ ఉగాండా శాఖ డైరెక్టర్ షిబ్రూ కూడా వచ్చారు. ఉగాండాలో బోర్‌వెల్స్ తవ్వాల్సిన గ్రామాల జాబితాను షిబ్రూ చూపించారు. చాంతాడంత పొడవున్న ఆ జాబితాలో ఎక్కడ 'ర్యాన్‌వెల్' తవ్వాలో సూచించమని షిబ్రూ కోరాడు. "ఏదైనా పాఠశాలకు అతి దగ్గరలో బోర్‌వెల్ కోసం నిర్ధారించిన స్థలం ఉంటే దాన్ని సెలక్ట్ చేయమని" ర్యాన్ కోరాడు. జాబితానంతా తిరగేసి, ఉత్తర ఉగాండాలో ఒక గ్రామంలో స్కూల్ దగ్గర లొకేషన్ ఉన్నట్లు షిబ్రూ చెప్పగా దాన్నే ర్యాన్ ఖరారు చేశాడు.

బోర్‌వెల్ ఎలా తవ్వుతారో ఆ సమావేశంలో షిబ్రూ వివరిస్తూ, 20 మంది వర్కర్లు 10-12 రోజులు కష్టపడితే గానీ బావి పూర్తికాదని చెప్పాడు. అదే డ్రిల్లింగ్ మిషన్లు ఉంటే ఆ పదిరోజుల్లో ఎన్నో బావులు తవ్వ సాధ్యమవుతుందని షిబ్రూ వివరించాడు. డ్రిల్లింగ్ యంత్రం ఉన్న ఓ పెద్ద వాహనాన్ని కొనాలంటే ఎంత లేదన్నా 25 వేల డాలర్లు ఖర్చువుతాయని షిబ్రూ చెప్పాడు.

"ఆ యంత్రానికి కావల్సిన 25వేల డాలర్లను నేను సేకరిస్తాన"ని ర్యాన్ చాలా ధీమాగా, పూర్తి ఆత్మవిశ్వాసంతో అన్నాడు. ఆఫ్రికాలో ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే తన లక్ష్యమని ర్యాన్ ప్రకటించాడు.

ఇంటికి తిరిగొచ్చాక, "మనమిప్పుడు ఇక 25వేల డాలర్లను సేకరించాలి" అని సుసాన్ తన భర్త మార్క్‌తో అంది. ఒక్కసారే మార్క్ ముఖం ఎర్రబారిపోయింది. వీడి అసాధ్యమైన పనులన్నీ తలకెత్తుకొని ఏదో దశలో విఫలమయ్యేదాకా ఇలానే చేస్తాడులే అనుకొని మార్క్ మిన్నకుండి పోయాడు.

సుసాన్ 'అట్టావా సిటిజన్' పత్రికకు ఓ లేఖరాస్తూ, వాటర్ క్యాన్ అధికారులతో ర్యాన్ కలిసిన విషయాన్ని తెలియజేసింది. తన పాత జర్నలిస్టు మిత్రుడు ర్యాన్‌ను గతంలో ఇంటర్వ్యూ చేసిన విషయాన్ని చెప్పి, దాన్ని పత్రికలో ఎప్పుడు ప్రచురిస్తారని అడిగింది. మర్నాడే ఆ వార్తాపత్రిక సంపాదకుని నుంచి సుసాన్‌కు ఫోన్ వచ్చింది. రేపే ర్యాన్ గురించి ఆ ఇంటర్వ్యూ పేపర్లో వస్తోందని ఆయన చెప్పారు.

అనుకున్నట్టుగానే, ఆమర్నాడు పేపర్లో ఇంటర్వ్యూ వచ్చింది. టీవీ స్టేషన్ల నుంచి ర్యాన్ ఇంటర్వ్యూకోసం ఎన్నో ఫోన్ కాల్స్, కెనడాలోని అనేక వార్తపత్రికలు 'అట్టావా సిటిజన్' లో వచ్చిన వార్తను పునర్ముద్రించాయి.

నాలుగురోజులు గడిచాక, ర్యాన్ ఇంటి ముందున్న మెయిల్ బ్యాక్స్‌లోకి ఓ కవర్ వచ్చింది. 25 డాలర్ల చెక్‌తో ఓ లేఖ అందులో వుంది. "నేనింకా ఎక్కువ మొత్తం ఈ ప్రాజెక్టుకు ఇవ్వాలనుకొంటున్నా" అన్నది ఆ లేఖలోని సారాంశం. అప్పటినుంచి ఆ మెయిల్ బాక్స్‌లోకి ఎన్నో కవర్లు వస్తూనే ఉన్నాయి. కెనడాలోని డ్రిల్లింగ్ యంత్రాల యజమానుల బృందం ర్యాన్ ప్రాజెక్టుకు 2700 డాలర్లు పంపింది. రెండు నెలల్లో 7000 డాలర్లు ర్యాన్ అకౌంట్‌లోకి చేరాయి.

రెండో తరగతిలోని తన క్లాస్‌మేట్స్ అంతా ర్యాస్ ప్రాజెక్టుకు విరాళాలను అందజేయడాన్ని చూసిన ఆ క్లాస్ టీచర్, 'వాటర్ క్యాన్' సంస్థను సంప్రదించి, తమ విద్యార్థులు మరో బోర్‌వెల్‌కు నిధులను సమకూర్చుతారని ప్రకటించింది. విదార్థులు తమ విరాళాలను వేయడానికి క్లాస్‌లో ఆమె ఓ వాటర్‌క్యాన్‌ను ఉంచింది. ఉగాండాలోని విద్యార్థులతో తమ క్లాస్ విద్యార్థులు కలం స్నేహం చేసే ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆమె 'వాటర్ క్యాన్' అధికారులను కోరింది. తన క్లాస్ విద్యార్థులు రాసిన లేఖలను వాటర్‌క్యాన్‌కు అందజేస్తే, వారు ఉగాండాలో విద్యార్థులకు పంచిపెడతారు. అక్కడి విద్యార్థులు రాసిన రిప్లై లెటర్స్‌ను తిరిగి 'వాటర్ క్యాన్' ద్వారా కెనడా విద్యార్థులకు అందుతాయి. ఇదీ వారు చేసుకొన్న ఏర్పాటు. అందరు

విద్యార్థులకు మాదిరిగానే ర్యాన్‌కూ ఓ లేఖ ఉగాండానుంచి వచ్చింది.

*డియర్ ర్యాన్!*

*నా పేరు అకనా జిమ్మీ, నాకు 8 ఏళ్లు, నాకు ఫుట్‌బాల్ అటంటే ఎంతో ఇష్టం. మా ఇల్లు ఎండు గడ్డితో కట్టుకొన్నాము. అమెరికా ఎలా వుంది?*

*నీ స్నేహితుడు*

అకనా జిమ్మీ.

ఆ లేఖతోపాటు జిమ్మీ ఫొటో ఒకటి వుంది.

ఆ ఉత్తరం చదివాక, ర్యాన్ తనకొత్త స్నేహితుడి గురించి ఎంతగానో ఆలోచించాడు. "జిమ్మీని నేను వెళ్లి కలువొచ్చా"? అని సుసాన్‌ను అడిగాడు ర్యాన్. "నీకు 12 ఏళ్లు వచ్చాక డబ్బులు పోగేసి అక్కడికి పంపే ఏర్పాటు చేస్తాంలే" అని మార్క్, సుసాన్‌లు ర్యాన్‌ను సమాధానపరిచారు.

జిమ్మీకి ర్యాన్ సమాధానం ఇలా రాశాడు.

డియర్ జిమ్మీ!

గడ్డితో చేసిన ఇంట్లో చాలా చల్లగా ఉంటుందిగదూ! నాకిప్పుడు 8 ఏళ్లు. నా బోర్‌బావి నీళ్లు నీవు రోజూ తాగుతావా? బళ్లో నీకిష్టమైన సబ్జెక్టు ఏమిటి? నాకు 12 ఏళ్ళు వచ్చాక ఉగాండా వస్తాను. మా ఇల్లు ఇటుకలతో కట్టారు. లెటర్స్ రాస్తూవుండు. ఉంటా

నీ స్నేహితుడు, ర్యాన్

ర్యాన్ ప్రాజెక్టుకు స్కూలంతా మద్దతు పలికింది. పిల్లలు డోనేషన్ల కోసం చేత్తో ఉత్తరాలు రాయడం, అడ్రసులు సేకరించి పంపడం వారికి నిత్యకృత్యం అయిపోయింది. నవంబర్ కల్లా డ్రిల్లింగ్ యంత్రానికి కావాల్సిన నిధులు సమకూరాయి.

క్రిస్‌మస్ దగ్గర పడుతోంది. ర్యాన్ పొరుగింట్లో ఉండే బ్రూస్, "ఈ ఏడాది క్రిస్‌మస్ గిఫ్ట్ ఏం కావాలని" భార్యను అడిగాడు "నాకేమీ గిఫ్ట్ వద్దు, ర్యాన్‌ను ఉగాండా పంపించేందుకు అయ్యే ఖర్చులో కొంత ఇద్దామనుకొంటున్నా" నంది. బ్రూష్ చాలా ఎక్కువ విమాన ప్రయాణాలు చేస్తాడు. కాబట్టి తన వద్ద పోగైన 'ఎయిర్-కిలోమీటర్' (రాయితీలు) ఇవ్వటానికి అంగీకరించాడు. మరిన్ని 'ఎయిర్-కిలోమీటర్స్' కోసం 'అట్టావా సిటిజన్' లో ఇచ్చిన ఓ విజ్ఞప్తికి ఎందరో స్పందించి., విరాళంగా వాటిని పంపారు. ర్యాన్ కుటుంబ సభ్యులకు అయ్యే విమాన చార్జీలు, ఇతర ఖర్చులూ తాము భరిస్తామని 'వాటర్‌క్యాన్' సంస్థ ముందుకొచ్చింది.

**ఆ రోజు జులై 27, 2000.**

ఉగాండా అధికారి షిబ్రూ, ర్యాన్, అతని తల్లిదండ్రులు వున్న ట్రక్కు దుమ్మురేపుకుంటూ ఉత్తర ఉగాండాలోని ఓ ప్రాంతంలో వెళ్తోంది. అంగోలో కుగ్రామం సమీపిస్తుండగా, నల్లగా అర్ధనగ్నంగా వున్న నలుగురు చిన్నపిల్లలు ట్రక్కును చూడగానే, "ర్యాన్, ర్యాన్, ర్యాన్" అంటూ పరుగుతీశారు. "వీళ్లకు నాపేరు ఎలా తెలిసి పోయింది" అని ఆశ్చర్యపడటం ర్యాన్ వంతైంది.

"ఇక్కడి నుంచి 100 కిలోమీటర్ల దూరంలో ఉండే ప్రతి ఒక్కరికి నీపేరు తెలుసున"ని షిబ్రూ చెబితే ర్యాన్ తల్లిదండ్రులు మరింత ఆశ్చర్యపోయారు. అంగోలో గ్రామపెద్దలు ర్యాన్‌ను సాదరంగా ఆహ్వానించి స్కూలు సమీపంలో వున్న బోర్‌వెల్ దగ్గరికి తీసుకెళ్లారు. బోర్‌వెల్‌ను పూలతో అలంకరించారు.


బోర్‌వెల్ బేస్ మీద "ర్యాన్స్‌వెల్" అని రాసి ఉంది. అకనా జిమ్మీ బోర్‌వెల్ పక్కనే నిల్చొని ర్యాన్ కోసం ఎదురుచూస్తున్నాడు. ర్యాన్‌ను చూడగానే 'హలో' అని సిగ్గుపడతూ జిమ్మీ ర్యాన్‌ను పలుకరించాడు. 'హాయ్ జిమ్మీ' అంటూ ర్యాన్ బదులిచ్చాడు. ర్యాన్‌తో రిబ్బన్ కటింగ్ చేయించాక, వారంతా ఒక వేదిక వద్ద సమావేశమయ్యారు. గ్రామపెద్ద ముందుగా మాట్లాడుతూ, "మా పిల్లలంతా ఇప్పుడు ఆరోగ్యంగా ఉన్నారు. దానిక్కారణం ర్యాన్, ఆయన మిత్రులేనని మేం విశ్వసిస్తున్నాం" అన్నాడు.

అనంతరం గ్రామవాసులు, స్కూలు పిల్లల ఆటాపాటలతో ఆ గ్రామం అంతా మారుమోగింది. ఆ రోజు తమ జీవితాల్లో మరిచిపోలేని రోజని ర్యాన్, సుసాన్, మార్క్ ఆ రాత్రి ప్రార్థనలు జరిపారు. ఆఫ్రికన్ ప్రజలందరికీ రక్షిత మంచినీటి సదుపాయం కల్పించాలన్న తన సంకల్పం నెరవేర్చాలని ర్యాన్ దేవుణ్ణి ప్రార్థించాడు.

ఆ తర్వాత కూడా ర్యాన్ తన విరాళాల సేకరణ ఉద్యమాన్ని ఆపలేదు. మరో 60 వేల డాలర్లను సేకరించి మరికొన్ని డ్రిల్లింగ్ యంత్రాలను కొనుగోలు చేసి ఉగాండాలో 2001 నాటికి 30 బోర్‌వెల్స్ తవ్వించడంలో విజయం సాధించాడు.

***– కె.ఎస్. రెడ్డి***

'రీడర్స్ డైజెస్ట్' సౌజన్యంతో,



# గుడి నీతి



రామాపురం గ్రామానికి ఒకసారి వేదాంత పండితుడైన వాగేశ్వరావధానిగారు వస్తారు. ఆ గ్రామ ప్రజలకు భారత, భాగవత, రామాయణ గాథల నుంచి తమ ప్రవచనాల ద్వారా భక్తి భావన కలిగిస్తూ, వారిని ప్రభావితం చేయాలన్నది ఆయన తాపత్రయం. ఆయన తలబెట్టిన ఈ కార్యక్రమాన్ని ఆ ఊరి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించడానికి అక్కడి గ్రామ పెద్దలు దానికి తగ్గ ఏర్పాట్లన్నీ పూర్తి చేసారు. అలాగే ఆ కార్యక్రమం ఫలానా రోజున ప్రారంభం కాబోతోందని ఆ గ్రామంలో టముకు వేయించి, ప్రకటనలు అచ్చు వేయించి, పోస్టర్లు అతికించి విశేష ప్రచారం జరిపారు.

చివరికి ఎప్పుడెప్పుడా అని అందరూ ఎదురు చూసిన ఆ రోజు రానే వచ్చింది. ఆ రోజు సాయంత్రం 6 గంటలకు ఆ ఆధ్యాత్మిక కార్యక్రమం ఆరంభం కావల్సి వుండగా దాన్ని నిర్వహించాల్సిన వాగేశ్వరావధానిగారు మాత్రం ఆ సాయంత్రం 5 గంటలకే ఆ వూరి ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. భక్తుల రాక మందకొడిగా జరుగుతున్నా, వచ్చిన వాళ్ళు వచ్చినట్టు, దైవదర్శనం చేసుకొని తిరిగి పోతున్నారు. కనీసం ఒక్కరైనా, పొరబాటుగానైనా ఆయన కార్యక్రమం వినడానికి ఆసక్తి చూపకపోవడం వాగేశ్వరావధానిగారికి మనస్తాపం కలిగించింది. సరిగ్గా 6 గంటలకు ఓ పావు గంట ముందు చిన్న విచిత్రం జరిగింది.

సరిగ్గా ఆ సమయానికి ఆ వూరి రైతు పోలయ్య ఆ ఆలయం వైపు వెళ్తూ అక్కడి ప్రహరీ గోడకి అతికించిన ప్రకటన పోస్టరు చూస్తాడు. చదువు రానివాడు కావటం మూలాన అక్కడ ఏమి రాసి వుందో అర్థం కాక అటుగా వస్తున్న ఓ పెద్ద మనిషిని ఆ ప్రకటన గురించి వివరం అడుగుతాడు.

***పోలయ్య :*** దండాలండి బాబూ దండాలండి. . . . ఇదేదో పెద్ద పెకటన లాగుంది, దేని గురించి సామీ ?

***పెద్ద మనిషి :*** దేని గురించా ? ఈ గుళ్ళో జరగబోయే పురాణ కార్యక్రమం గురించిలే.

***పోలయ్య :*** ఆయ్. . అలాగాండీ. . . .?

***పెద్ద మనిషి :*** ఆ (. . . . ఆయనెవరో మహా పండితుట్ట. . . . పై వూరి నుంచి వచ్చి మన గ్రామ ప్రజలకి భారత, భాగవత, రామాయణాల మీద ఇవాల్టినుంచి పురాణ పాఠం చెప్తున్నాట్ట. . . .

***పోలయ్య :*** ఆయ్. . . .


***పెద్ద మనిషి :*** నాకు వేరే పని వుంది. . నేను మరో సారి వస్తాన్లే. . . .

***పోలయ్య :*** ఆయ్. . . . నేనెల్లి ఇంటానండి. . . .

* * * * * *


అలా గుళ్ళోకి వెళ్లిన పోలయ్య ధ్వజ స్తంభం చుట్టూ ఓ ప్రదక్షిణ చేసి పురాణ కార్యక్రమం జరిగే మండపం దగ్గరికి వెళ్తాడు. అక్కడ ఓ వేదిక మీద ఓ మహా పండితుడు మఠం వేసుకుని కూర్చొని, భక్తి భావం గల శ్రోతల కోసం ఎదురుచూస్తూ కనబడ్డాడు. కానీ అక్కడి పరిస్థితికి పోలయ్య నిర్ఘాంత బోతాడు. అంత విశాలమైన సభాస్థలంలో కనీసం ఒక్క భక్తుడైనా కనబడకపోడమే పోలయ్యని అంతగా ఆశ్చర్య పరచింది.

ఐతే, తనైతే వచ్చాడు గదా, కనీసం తనైనా కాసేపు ఆ



హాస వికాసం
శంకు

పురాణం వింటే బావుంటుందనిపించి, ఆ పండితుడి దగ్గరికి వెళ్తాడు.




***పోలయ్య :*** దణ్ణాలండీ. . నా పేరు పోలయ్యండీ. . . తమరు మహా పండితులంటగా. . . పురాణాల గురించి బాగా సెప్తారంటగా.

***పండితుడు :*** అవును పోలయ్యా. . . మీ గ్రామానికి రావడం ఇదే ప్రథమం. . . ఇక్కడి ప్రజలకి భక్తి భావం పెంచాలని పురాణ కార్యక్రమం నిర్వహించాలనుకున్నాను. . . ఇవాళే, ఇంకాసేపట్లో అంటే సరిగ్గా 6 గంటలకి ప్రారంభించాల్సి వుంది. . .. . .

***పోలయ్య :*** అది సరే కానిండి, మీ పురాణం ఇనడానికి యిడకొక్క పురుగైనా రాలే దేంటండీ?

***పండితుడు :*** అదే నేనూ చూస్తున్నా పోలయ్యా. . . మీ గ్రామ ప్రజలకి ఈ పురాణాలు నచ్చకో, ఈ కార్యక్రమానికి సరైన ప్రచారం జరగకనో ఏమో ఈ క్షణం దాకా ఎవరూ ఇక్కడికి రాకపోవడం నాక్కూడా బాధగానే వుంది. . నేనైతే 5 గంటలకే వచ్చి కూర్చున్నా. . . నా ప్రవచనం ప్రారంభించటానికి 6 వరకు, కాక పోతే మరో పావు గంట కూడా చూసి, ఆ తర్వాతేంచెయ్యాలో అప్పుడు ఆలోచిస్తా.

***పోలయ్య :*** ఆయ్. . . అలాగైతే, ఈలోగా నేను యిడున్న నాలుగు దేవుళ్ళకి దణ్ణాలెట్టు కొత్తానండి. . .

అలా వెళ్ళిన పోలయ్య దైవదర్శనం పూర్తి చేసుకొని మరో పావు గంట తర్వాత మళ్ళీ ఆ పండితుడి దగ్గరకొస్తాడు. అప్పటికీ అక్కడ భక్తులెవరూ కనబడక పోయే సరికి, తను ముందుగా నిర్ణయించుకున్నట్టు ఆ పండితుడి ముందు వినయంగా కూర్చుంటాడు. ఆయన్ని చూసి ఓ వెర్రి నవ్వు ప్రకటిస్తాడు. దాంతో, ఏం చెయ్యాలో తోచని ఆ పండితుడు ఆ గుడి నాలుగు వేపుల దీర్ఘంగా చూసి, దీర్ఘంగా నిట్టూర్చి ఇలా విచారం వ్యక్తం చేస్తాడు.

***పండితుడు :*** ప్చ్. . రాను రాను ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన అడుగంటి పోతోంది. . .ఇక ఈ మూఢ జన్మాన్ని ఆ భగవంతుడే రక్షించాలి. . . గోవిందా. . . గోవింద. . .

అలా తలపోసి, ఆయన అక్కణ్ణించి నిష్క్రమించడానికే నిర్ణయించుకొని, తన ముందున్న వ్యాస పీఠాన్ని మూసి వేస్తూ, పోలయ్యతో అంటాడు.

***పండితుడు :*** చూడు పోలయ్యా. . . ఇంక నువ్వు కూడా ఇంటికి బయల్దేరు. . . (అని లేవబోతాడు). దాంతో నిర్ఘాంతబోయిన పోలయ్య ఒక్క ఉదుటన తిరగబడుతూ. . .

***పోలయ్య :*** ఆగండి సామీ ఆగండి. . ఇదేమన్నాయం సామీ. . . బయట ఆ గోడమీద పురాణం సెప్తామని పెకటించి, ఇప్పుడిలా ఆపేత్తానంటే ఎలా కుదురుద్దండీ?

***పండితుడు :*** భలే వాడివే పోలాయ్యా. . . ప్రకటించిన సమయాన్ని దాటి మరి కాసేపు ఎదురు చూసినా ఎవరూ నా పురాణాన్ని వినడానికి రాకపోయె గదా. . ఇంక ఎవరికి చెప్పమన్నావ్ నా పురాణాన్ని?

దీనికి పోలయ్య మండిపడుతూ, . . . .

***పోలయ్య :*** ఎవరూ లేకపోవడమేంది సామీ. . . నేనున్నాగా. . నాకు సెప్పండి. . . ఆ. . నిజానికీ, మా గడ్డినీతి ప్రకారం, ఇక్కడున్నది నేనొక్కణ్ణే ఐనా, మీరు నాకు పురాణం సెప్పాల్సిందే. . . ఆ...సెప్పాల్సిందే. . .

***పండితుడు :*** ఆ. . . .ఏవిటీ. . గడ్డీ నీతా. . . అది నేనెప్పుడూ వినలేదే. . . . . అదేం నీతి. . . .

***పోలయ్య :*** అంత పేద్ద మహా పండితులు. . . ఇంత సిన్న గడ్డి నీతిని మీరినక పోడవేటండీ. . . సరే. . ఇనండి సెప్తా. . .

దాంతో ఖంగు తిన్న పండితుడు పోలయ్య చెప్పే గడ్డి నీతి గురించి శ్రద్ధగా వినసాగాడు.

***పోలయ్య :*** ఇప్పుడు నేను నాకున్న 10 పాడి గేదెల మేత కోసం పొలానికెల్లి, ఓ పేద్ద మోపెడు మేత గడ్డి ఇంటికేసుకొత్తాననుకోండి. . .

***పండితుడు :*** ఆ...?

***పోలయ్య :*** ఆ టయానికి నా గొడ్లన్నీ గరిక మేసేందుకని బయటికెల్లిపోయి, నా గొడ్ల సావిట్లో ఒకే లేగదూడ మాత్రం బిక్కు బిక్కుమని ఎనకుండి పోయిందనుకోండి. . .

పండితుడు : ఆ ..వుంటే. . .?

***పోలయ్య :*** అలా ఒక్కటే వుంది గదా. . . అంచేత ఆ పిచ్చిముండకి మేత ఎందుకెయ్యాలని ఊరుకుంటామా సెప్పండి. . ?. . పాపం దానికి తెచ్చిన మేత ఎయ్యాలా వద్దా?

***పండితుడు :*** అవును వెయ్యాల్సిందే. . .

***పోలయ్య :*** )కదా. . ? అదీ మా గడ్డి నీతంటే. . . ఇప్పుడా గడ్డినీతి పెకారం ఇక్కడున్నది నేనొక్కణ్ణే ఐనా మీరు నాకు పురాణం సెప్పాల్సిందే. . . ఆ ! సెప్పాల్సిందే సామీ. . . అంచేత నాకు సెప్పండి. .

* * * * * *

**దీం**తో పోలయ్య చేతికి గట్టిగా చిక్కిపోయిన ఆ పండితుడికి తన

పురాణం చెప్పక గత్యంతరం లేదని అర్థమైపోయింది. దాంతో లేవబోయిన వాడు కాస్తా మళ్ళీ చతికిలబడి, తనకెదురుగా కూర్చున్న పోలయ్యనే ఓ పెద్ద జన సమూహంగా వూహించుకుంటూ తన పురాణ ప్రవచనాన్ని ప్రారంభిస్తాడు. అదలా ఓ అరగంట కొనసాగిందో లేదో, పోలయ్య హటాత్తుగా అడ్డుపడి. . . .

***పోలయ్య :*** ఆపండి బాబూ. . . ఆపండి. . . సామీ. . .మీ పురాణం నాకోసం సెప్పడం ఇంక ఆపేసెయ్యండి సామీ. . .

***పండితుడు :*** ఏమిటిది పోలయ్యా. . . పురాణం చెప్పమని నిలదీసి మరీ నా చేత పఠనం చేయిస్తూ మధ్యలో ఇలా అడ్డుపడ్డం దేనికి. . . అపమనడం దేనికి. . నాతో ఆడుకోవాలని చూస్తున్నావా? ఆ.. ?

***పోలయ్య :*** అదేం లేదండీ. . . మా గడ్డి నీతి పెకారం తవరు పురాణం ప్రారంభించినట్టే, మళ్ళీ మా గడ్డినీతి పెకారవే దాన్ని ఆపేయాలంటున్నానండి. . ఆయ్. . .

***పండితుడు :*** ఏవిటీ. . . . మళ్ళీ నీ గడ్డినీతి ప్రకారమా. . .. అంటే?

అర్థం కానట్టు చూస్తాడు.

***పోలయ్య :*** అర్థం కాలేదా? ఐతే యినండి. . ఇందాకా నేను సెప్పినట్టు, ఎనక మిగిలి పోయిన ఒక్క లేగదూడకైనా గడ్డిమేత ఎయ్యాల గదండీ. . .

***పండితుడు :*** అవును వెయ్యాల్సిందే. . . అదే ధర్మం అని వొప్పుకున్నా గదా. . .

***పోలయ్య :*** గదా. . . ఐతే, ఇక్కడ ఇంకో పాయింటుందండీ. . . అలా వున్న లేగదూడకి, పిచ్చి ముండ దొరికింది గదాని, తెచ్చిన మోపెడు గడ్డీ మొత్తం దాని మోహానే కొట్టం గదాండి. . అదన్న మాట మా గడ్డి నీతంటే. . . అంచేత. . .

***పండితుడు :*** చాల్చాల్లే పోలయ్యా. . . చెప్పింది చాలు. . . అంటే నువ్వు నిన్నో గొడ్డుతోనూ, నా పురాణాన్ని గడ్డితోనూ పోల్చావన్న మాట. . . . మా గొప్ప సిద్ధాంతమే. . . .ఐనా పోయి పోయి నేనెందుకు వినాలి నీ గడ్డినీతి?

***పోలయ్య :*** ఇదిగో సామీ. . మీకు నచ్చినా నచ్చక పోయినా, మీరు కూడా ఈ గడ్డి నీతిని ఇనాల్సిందే. . దీన్ని పాటింసాల్సిందే. . అంతే మరి . . ఆయ్. . . వస్తా మరి. . దణ్ణాలండీ. . . (తల గుడ్డతీసి ఓసారి దులిపి వెళ్ళిపోతాడు.)

***పండితుడు :*** (తనలో) మొత్తానికి వీడెవడో గానీ, నాచేత ఇంత గడ్డీ తినిపించాడే. . .


* * * * * *

అందుకే అన్నారు –

*వినదగు నెవ్వరు చెప్పిన*
*వినినంతనె వేగపడక వివరింప దగున్*
*గనికల్ల నిజము దెలిసిన*
*మనుజుడె పో నీతి పరుడు మహిలో సుమతీ. .* .

*(ఈ కార్యక్రమాన్ని శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానెల్ ప్రతి సోమవారం సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేస్తున్న 'హాస వికాసం' కార్యక్రమంలో చూడవచ్చు*
*– సంపాదకులు)*

☆



# మా బడి విషయంలో మా అందరిదీ ఒకే బాట




## గ్రామస్థులు, ఉపాధ్యాయులు, పిల్లల

# సమిష్టి విజయగాధ

**మంచి పనికి కావల్సింది హృదయం. ఆస్తిగాదు, అంతస్తుగాదు, చదువూ గాదు, హృదయముందని నిరూపించిన వారు రంగారెడ్డి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం బాచుపల్లి గ్రామస్థులు. 'ఇంతింతై వటుడింతై' అన్నట్లు ఇద్దరు ఉపాధ్యాయులు ఒక గది, ఒక వరండాలో ఉన్న ప్రాథమిక పాఠశాల గత 8 సంవత్సరాలలో నేడు ఒక ప్రాథమిక పాఠశాల (తెలుగు మీడియం), మరొక ప్రాథమిక పాఠశాల (ఉర్దూ మీడియం)లతో కూడిన ఉన్నత పాఠశాలగా మారింది. 6వ తరగతి నుంచి ఇంగ్లీష్ మీడియంతో 15 గదులతో 18 మంది ఉపాధ్యాయులతో ఒక ఉన్నత పాఠశాలగా ఉన్నత స్థాయికి వచ్చింది. దీని వెనుక గ్రామస్థులు, ఉపాధ్యాయుల కృషి ఎంతయినా ఉంది.**

పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్‌గా పని చేసిన స్వర్గీయ కాసాని కృష్ణ విద్యాభిమానులు. తాను చదువు కోలేదని, కనీసం గ్రామంలోని అందరూ పిల్లలు చదువుకోవాలని ఎంతగానో పాఠశాల అభివృద్ధికి కృషి చేసి పాఠశాలను ఈ స్థితికి తెచ్చారు. గత సంవత్సరం ఆయన అకాల మరణం




పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్‌గా పని చేసిన స్వర్గీయ కాసాని కృష్ణ విద్యాభిమానులు. తాను చదువు కోలేదని, కనీసం గ్రామంలోని అందరూ పిల్లలు చదువుకోవాలని ఎంతగానో పాఠశాల అభివృద్ధికి కృషి చేసి పాఠశాలను ఈ స్థితికి తెచ్చారు. గత సంవత్సరం ఆయన అకాల మరణం పొందినా ఆయన, గ్రామస్థులు కలిసి చేసిన కృషిని మీ ముందుకు తీసుకువస్తే అది మరి కొందరికి స్ఫూర్తినివ్వగలదని మా ఆశ.

పొందినా ఆయన, గ్రామస్థులు కలిసి చేసిన కృషిని మీ ముందుకు తీసుకువస్తే అది మరి కొందరికి స్ఫూర్తినివ్వగలదని మా ఆశ.

విద్యాకమిటి సమావేశాలకు పిలిచిన వెంటనే తప్పక హాజరు కావడమే




## పిల్లల ప్రపంచం

చిన్న పిల్లల్లానే వాళ్ళ ప్రపంచమూ ఎంతో చిన్నది. వాళ్ళ ఆనందం, ఆసక్తీ, ఆకాంక్షా కూడా ఎంతో చిన్నవి. ఎంత చిన్నదైతేనేం ఆ ప్రపంచం వాళ్ళకి అంత అద్భుతమైంది, సంపూర్ణమైనది. ఎంత చిన్నదైతేనేం వాళ్ళ అనుభూతులు వాళ్ళకి అంత మహత్తరమైనవి, మరువలేనివి.

మనం పెద్దలం తెలిసీ, తెలియకా వాళ్ళనా ప్రపంచం నుండి దూరం చేస్తుంటాం. మన ఇంత పెద్ద ప్రపంచం భవిష్యత్తు వాళ్ళ ఇంత చిన్న ప్రపంచం మీదే ఆధారపడి వుందని, మనం మరచిపోతుంటాం. వాళ్ళ ప్రపంచంలో అడుగుబెట్టి వాళ్ళలో కలిసిపోవడం, వాళ్ళలా అనుభూతి పొందడంలో ఎంత ఆనందముందో అంత పరమార్థమూ వుందని పెద్దలుగా మనం గుర్తుంచుకొంటే ఎంత బాగుంటుంది!




కాక, సర్పంచిని, వార్డుమెంబర్లను, గ్రామపెద్దలను శ్రీ కాసాని కృష్ణ స్వయంగా తీసుకుని వచ్చేవారు. 1వ తరగతి విద్యార్థులకు 100 కుర్చీలు, టేబుళ్ళు ఇప్పించడం జరిగింది. 10 టేబుళ్ళు, 10 కుర్చీలు ఉపాధ్యాయులకు ఇప్పించడం జరిగింది. గాలి పటాల పండుగ సందర్భంగా 5000 రూపాయలతో ప్రతి విద్యార్థికి గాలిపటం, కండె ఇప్పించారు. తాను ఇవ్వడమే కాక గ్రామస్థులను బడికి అవసరమైన వస్తువులు ఇవ్వవలసిందిగా విజ్ఞప్తి చేసేవారు. ఆయన ప్రోద్బలంతో శ్రీ నర్సింహాగౌడ్ గారు 8000 రూపాయల విలువచేసే మైక్‌సెట్, ఆటవస్తువులను పాఠశాలకు ఇప్పించడం జరిగింది.

తరగతులు అప్‌గ్రేడు అయినకొద్దీ శ్రీ కాసాని కృష్ణ డిపెప్ అధికారులను, మండల అధికారులను కలిసి అదనపు తరగతుల నిర్మాణం జరిగేందుకు కృషి చేసి, స్వయంగా వాటి నిర్మాణ బాధ్యతలు చేపట్టి సకాలంలో విద్యార్థులకు అందజేసేవారు. విద్యార్థులు ఆట పాటల్లో ప్రతిభ చూపితే ముచ్చటపడి తన జేబులో ఎంత ఉంటే అంత దానం చేసేవారు. ఏ చిన్న




**ఈ పాఠశాల గురించి ఇంకొక మాట చెప్పాలని ఉంది. చిన్న పిల్లల నుండి పెద్ద పిల్లల వరకు ఎవరూ ఉపాధ్యాయులను చూసి భయపడరు. మైకులో చక్కగా భయం లేకుండా పాడతారు. మాట్లాడతారు. ఇది తప్పు అని ధైర్యంగా చెప్పగలుగుతారు. బడికి రావడానికి ఇష్టపడతారు. బడి లేదంటే బాధపడతారు.**




పిల్లవాడిని అడిగినా ఆయన పేరు చెప్పని వారు ఉండేవారు కాదు. ఒకసారి క్విజ్‌లో భాగంగా విద్యాశాఖామంత్రి ఎవరు? అంటే కాసాని కృష్ణగారు అనే సమాధానం వింటే, పిల్లల మనస్సుల్లో ఆయన ఎంత బాగా నాటుకుపోయారో అర్థమవుతుంది. ఆయన తమ్ముడయిన శ్రీ కాసాని జానేశ్వర్ పాఠశాలకు అదనపు ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేయించారు. విద్యార్థులందరికీ ఉచిత యూనిఫారాలు ఇచ్చారు.

ప్రైవేటు కళాశాలల అనుమతి విషయంలో వారి నుండి డబ్బు ఆశించక పాఠశాలకు ఉపాధ్యాయుల కొరత ఉన్నందున, వారి సహకారంతో పాఠశాలలో ప్రైవేటు ఉపాధ్యాయుల నియామకం చేపట్టారు. గోకరాజు రంగరాజు ఇంజనీరింగ్ కళాశాల సహకారంతో నియమించబడ్డ ఇద్దరు ప్రైవేటు ఉపాధ్యాయులు నేటికీ పని చేస్తున్నారు.

ఉపాధ్యాయ కేంద్ర సమావేశాలకు దూరంగా ఉన్న భౌరంపేటకు ఉపాధ్యాయులు వెళ్ళడం కష్టమవుతున్నందున సమావేశ నిర్వహణకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించి బాచుపల్లిని ఉపాధ్యాయ కేంద్రంగా మార్చటంలో ఆయన సహకారం అందజేశారు.

ముస్లిం విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున వారికొరకు 2003లో ప్రత్యామ్నాయ పాఠశాల ఏర్పాటు కావించడం జరిగింది. బడిబయట పిల్లల కోసం చదువుల పండుగ, పదండి బడికి, బడిబాట వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని బడి వయస్సు పిల్లలందరూ బడిలో చేరేలా కృషి చేశారు. ఆయన చేసిన పనుల వల్ల స్ఫూర్తి పొంది తరువాత వచ్చిన ప్రజాప్రతినిధులు కూడా పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం జరిగింది. వార్డు సభ్యులు శ్రీ సలీం దజను కుర్చీలు, అల్మారా ఇప్పించడం జరిగింది. వార్డు సభ్యులు శ్రీ కొలను కృష్ణారెడ్డి మార్చ్‌ఫాస్ట్‌కు అవసరమైన సామాగ్రి, లెజమ్స్, డంబుల్స్ తెలుగుమేళాలో విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఎంపిటిసి సత్యనారాయణ తెలుగుమేళాలో స్టాల్స్ ఏర్పాటు, విహారయాత్రకై బస్సు ఏర్పాటు వంటివి చేయడం జరిగింది. ఇన్‌చార్జి సర్పంచ్‌గా పనిచేసిన శ్రీ సుధాకర్ విద్యార్థులకు త్రాగునీటి సౌకర్యార్థం ఓవర్ హెడ్ ట్యాంక్, మోటారు, నల్లాలు ఏర్పాటు చేసి విద్యార్థుల దాహాన్ని తీర్చడం జరిగింది. ఎస్ఇసి ఛైర్మన్ శ్రీ కృష్ణ మరణానంతరం, శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ ఆయన జ్ఞాపకార్థంగా విద్యార్థులందరికీ తెల్ల యూనిఫారాలు ఇప్పించడం జరిగింది. అంతేకాక ఒక తరగతికి సరిపడా బెంచీలు ఇప్పించడం జరిగింది. జెడ్‌పిసి సభ్యురాలు శ్రీమతి శ్వేత 'తెలుగుమేళా' సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు భోజన సౌకర్యాలు కల్పించి రాష్ట్ర స్థాయిలోనే 'తెలుగుమేళా' విజయవంతమవటానికి కృషి చేశారు.

వేసవి కాలంలో విద్యార్థులు చెప్పులు లేకుండా వెళుతుండడం చూసి రెడ్డిల్యాబ్‌లో పని చేసే ఆఫీసర్లు (పేరు చెప్పడానికి కూడా వారు ఇష్టపడలేదు) విద్యార్థులందరికీ దాదాపు 500 జతల తెల్ల బూట్లు, సాక్సులు అందజేశారు. కుడిచేత్తో దానం చేస్తే ఎడమ చేతికి తెలియకూడదంటారు పెద్దలు. అది వారి విషయంలో నిజమనిపించింది. పాఠశాల భవన నిర్మాణ సమయంలో

**ఉపాధ్యాయులు ఏ సమస్యనయినా చెప్పిన తడువే స్పందించి ఒక్క సమస్య కూడా లేకుండా చేసి రాష్ట్ర స్థాయిలోనే ఒక ప్రత్యేక గుర్తింపును పాఠశాలకు తీసుకురావడం జరిగింది.**





**వేసవి కాలంలో విద్యార్థులు చెప్పులు లేకుండా వెళు తుండడం చూసి రెడ్డిల్యాబ్‌లో పని చేసే ఆఫీసర్లు (పేరు చెప్పడానికి కూడా వారు ఇష్టపడలేదు) విద్యార్థులందరికి దాదాపు 500 జతల తెల్ల బూట్లు, సాక్సులు అందజేశారు. కుడిచేత్తో దానం చేస్తే ఎడమ చేతికి తెలియకూడదంటారు పెద్దలు. అది వారి విషయంలో నిజమనిపించింది. పాఠశాల భవన నిర్మాణ సమయంలో రెండు తరగతుల కిటికీలకు రెక్కలు పెట్టించడం జరిగింది**

**ఇక ఉపాధ్యాయుల విషయానికి వస్తే ఉపాధ్యాయులందరిదీ ఒకే మాట, ఒకే బాట. పెద్ద, చిన్న, ఎక్కువ, తక్కువ తారతమ్యాలు లేకుండా పని చేస్తారు. గ్రామస్థుల సహకారం అంత ఉంటే మేము ఇంకెంత కృషి చేయాలి అదే ఆలోచనతో ఉపాధ్యాయ బృందం విద్యార్థుల గుణాత్మక విద్యపై దృష్టి సారించి మండలంలోనే మంచి పాఠశాలగా గుర్తింపు తీసుకురావడం జరిగింది.**

విద్యార్థులకు వారానికి రెండు గుడ్లు ఇచ్చేలాగా ఏజెన్సీ వారికి నెలకు 2000 రూపాయలు ఇవ్వడం జరుగుతుంది. ఉపసర్పంచి శ్రీ వీరేందర్‌రెడ్డి తరగతి గదులు, బయట పెయింటింగ్స్, సూక్తులు రాయించడం జరిగింది. విద్యార్థులందరికీ పళ్లేలు, గ్లాసులు ఇవ్వడం జరిగింది. శ్రీ కొలను హన్మంతరెడ్డి ట్రస్టు తరపున విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు ఇప్పించడం జరిగింది.

రేషను డీలరు శ్రీ శంకర్ అల్మారా ఇచ్చారు. బైర్రాజు ఫౌండేషన్, రెండు తరగతుల కిటికీలకు రెక్కలు పెట్టించడం జరిగింది

మరుగుదొడ్లు, మూత్రశాలలకు తలుపులు సరిగా పట్టేవి కావు. ఇతరులు వాటిని పాడు చేస్తుండేవారు. అదే పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసి, బిల్డర్‌గా మారిన శ్రీ నారాయణరెడ్డి అన్నింటికి కలిపి గేటు, మెట్లు ఏర్పాటు చేశారు.

తరువాత సర్పంచిగా ఎన్నికయిన శ్రీమతి కౌసల్య పాఠశాల భవనానికి వెల్ల వేయించారు. పాఠశాల శుభ్రత కోసం గ్రామపంచాయితీ నుండి ఆయా నియామకం, మధ్యాహ్న భోజనంలో





ఎన్ఎస్ఎస్ఏ సహకారంతో పాఠశాలకు రెండు కంప్యూటర్లు, టు-ఇన్-వన్ టి.వి., సిడి ప్లేయర్ అందజేయడం జరిగింది.

చిన్నపిల్లలను ఎత్తుకోవడానికి పెద్దపిల్లలు బడి మానివేస్తున్నారని చెప్పిన వెంటనే ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాలలో ఇసిఇ ఏర్పాటు చేయించడానికి కృషి చేశారు. ఆయా, ఇన్‌స్ట్రక్టర్ నియామకం జరిపి బడి పిల్లలు బాలకార్మికులుగా మారకుండా చేయడం జరిగింది.

ఉపాధ్యాయులు ఏ సమస్యనయినా చెప్పిన వెంటనే స్పందించి ఒక్క సమస్య కూడా లేకుండా చేసి రాష్ట్ర స్థాయిలోనే ఒక ప్రత్యేక గుర్తింపును పాఠశాలకు తీసుకురావడం జరిగింది.

ఇంకొక పెద్ద సమస్యను పరిష్కరించేవని కార్యరూపంలో ఉంది. బడికి చెందిన దాదాపు 5 ఎకరాల స్థలంలో పెద్దకొండ ఉంది. విద్యార్థులకు ఆడుకోవడానికి స్థలం లేదని, రక్షణ లేదని భావించి అంత పెద్ద కొండని కూడా తొలగించటానికి గ్రామస్థుల శక్తి మేర కృషి చేసి ముప్పావు వంతు తొలగింప జేయడం జరిగింది. కొండ తొలగించి స్థలం చదును చేసి ప్రహరీ గోడ నిర్మాణం జరిగే రోజులు ఇంకెంతో

**చిన్నపిల్లలను ఎత్తుకోవడానికి పెద్దపిల్లలు బడి మానివేస్తున్నారని చెప్పిన వెంటనే ప్రజాప్రతినిధులు స్పందించి పాఠశాలలో ఇసిఇ ఏర్పాటు చేయించడానికి కృషి చేశారు. ఆయా, ఇన్‌స్ట్రక్టర్ నియామకం జరిపి బడి పిల్లలు బాలకార్మికులుగా మారకుండా చేయడం జరిగింది.**






టీం, ఢిల్లీ టీం, పాత్రికేయుల బృందాలు పాఠశాలను సందర్శించడం జరిగింది. అనేక మార్లు పాఠశాలలో అమలవుతున్న వినూత్న కార్యక్రమాలపై డాక్యుమెంటరీలు తీసి టెలివిజన్‌లో ప్రసారం చేశారు. రేడియో పాఠాలు, కంప్యూటర్ పాఠాలు, సహపాఠ్య కార్యక్రమాలు, వినూత్న కార్యక్రమాలు, బాలల సంఘాలు, తల్లిదండ్రుల సమావేశాలు, విజ్ఞాన యాత్రాలు, క్లస్టర్ స్థాయిలో పాఠశాలల పిల్లలకు వివిధ అంశాలలో క్విజ్, పాటలు, డాన్స్, ఆటలు, సృజనాత్మక రచన, డ్రాయింగ్, ఉపన్యాస సామర్థ్యాలపై పోటీలు నిర్వహింపజేసి బహుమతులు ఇవ్వడం జరుగుతుంది.

గతంలో నవోదయ ఎంపిక పరీక్షల్లో అర్హత సాధించి దూరం లేదని చెప్పడానికి సంతోషిస్తున్నాము. ఇది ఎంతో గర్వకారణమయిన విషయం.

ఇక ఉపాధ్యాయుల విషయానికి వస్తే ఉపాధ్యా యులందరిదీ ఒకే మాట, ఒకే బాట. పెద్ద, చిన్న, ఎక్కువ, తక్కువ తారతమ్యాలు లేకుండా పని చేస్తారు. గ్రామస్థుల సహకారం అంత ఉంటే మేము ఇంకెంత కృషి చేయాలి అదే ఆలోచనతో ఉపాధ్యాయ బృందం విద్యార్థుల గుణాత్మక విద్యపై దృష్టి సారించి మండలంలోనే మంచి పాఠశాలగా గుర్తింపు తీసుకురావడం జరిగింది.

1 నుండి 5 తరగతుల విద్యార్థులతో అక్షరం గుర్తు పట్టి చదవలేని విద్యార్థులు ఒకరు కూడా ఉండరు. రాష్ట్రానికి విచ్చేసిన ఇతర రాష్ట్రాల అధికారులు ఈ పాఠశాలను సందర్శించి అమలవుతున్న కార్యక్రమాల పట్ల సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. రాజస్థాన్ టీం, పశ్చిమ బెంగాల్

ప్రస్తుతం ఒక విద్యార్థిని ఏడవ తరగతి చదువుతున్నది. ఉత్తమ ప్రదర్శనతో పాఠశాల బహుమతులు గెలుచుకోవడం జరిగింది.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పాఠశాల స్థాయిలో నిర్వహించి గ్రామంలోని మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి, ఆరోగ్యంపై, ఆహారంపై, పిల్లల చదువుపై వారిని చైతన్యవంతులను చేస్తున్నాము. ఉపాధ్యాయుల మధ్య కూడా పోటీలు, క్షేత్ర ప్రదర్శనలు పెట్టి వారిని ఎప్పుడూ చైతన్యంగాఉండేలా కృషి చేయడం జరుగుతుంది. విద్యార్థులకు బైర్రాజు ఫౌండేషన్ సహకారంతో ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహింపజేసి అవసరమైన ఔషధాలు, సూచనలు ఇప్పిస్తున్నాము. పర్యావరణం గురించి పిల్లలో అవగాహన కల్పించి వారు పర్యావరణ ప్రేమికులుగా మారేందుకు కూడా కృషి చేయడం జరుగుతోంది. ఈ స్కూలు బాగుంది, టీచర్లు బాగా చెప్తుతారు అనే చిన్న ప్రశంసే ఉపాధ్యాయులకు ముందుకు పోవడానికి ఎంతో ధైర్యాన్నిస్తోంది. ఈ పాఠశాల గురించి ఇంకొక మాట చెప్పాలని ఉంది. ఇసిఇ పిల్లల నుండి పెద్ద పిల్లల వరకు ఎవరూ ఉపాధ్యా యులను చూసి భయపడరు. మైకులో చక్కగా భయం లేకుండా పాడతారు. మాట్లాడతారు. ఇది తప్పు అని ధైర్యంగా చెప్పగలుగుతారు. బడికి రావడానికి ఇష్టపడతారు. బడి లేదంటే బాధపడతారు.



గ్రామస్థుల సహకారంతోనే ఇంత విజయం సాధించగలిగాము. రాజకీయంగా వారు ఎలా ఉన్నా బడి విషయం వచ్చేటప్పటికి ఒక్కటిగా అవుతారు. అదే గొప్ప విషయం.

***– జి. సురేఖ,***

ప్రధానోపాధ్యాయురాలు, బాచుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, రంగారెడ్డి జిల్లా

# ఏకదంత ముపాస్మహే!

'ఆదే పూజ్యో గణాధిపః'
ముందుగా పూజింప బడవలసినవాడు
'వినాయకు' డని దీనర్థం.
అయితే అందరు దేవుళ్లనీ భక్తితో పూజిస్తే
ఈయన్ని మాత్రం ఏ విఘ్నం కలగజేస్తాడోననే
భయంతో పూజిస్తారు భక్తులు.
ఈయన్ని గురించిన విశేషాలని అనుకుంటూ వెడదాం !



## విరిగిన దంతమా?

వినాయకుని చేతిలో విరిగిన దంతపు ముక్క కన్పడుతూ ఉంటుంది. ఎవరైనా దంతం ఊడినా విరిగినా దాన్ని అంత భద్రంగా పట్టుకుంటారా? ధరిస్తారా? ఇదేమిటి? ఇక్కడ ఓ చిన్న వృత్తాంతం దాగి ఉంది.

భారత కథ మొత్తం తన మనసులోకి వచ్చేసింది వ్యాసమహర్షికి. దాన్ని ఆయన ఓ గ్రంథంగా రూపొందించాలనుకుంటూ తాను కవిత్వ రూపంలో చెప్తూంటే దాన్ని రాయగల సమర్థుడెవరా? అని బ్రహ్మని గూర్చి తపస్సు చేసాడు. ఆయన ప్రత్యక్షమై 'నీకు సరైనవాడు గణపతి' అంటూ చెప్పి అదృశ్యమయ్యాడు.

గణపతిని గూర్చి తపస్సు చేసాడు వ్యాసుడు. ప్రత్యక్షమైన గణపతి



'ఏం కావాల'ని అడిగాడు. 'భారత గ్రంథాన్ని చెప్తూంటే లేఖకుడుగా నువ్వుండాల'ని ప్రార్థించాడు గణపతిని వ్యాసుడు.

గణపతికి బాధ కల్గింది. చదువులకి అధిష్ఠాత అయిన తాను ఎవరో చెప్తున్న దానికి లేఖకుడు (రాసే వ్యక్తి)గా ఉండాలా? అని మనసులో అనుకుని 'సరే! ఉంటాను. అయితే నేను రాస్తున్న వేగానికి సరిపడ్డంత వేగంలో నువ్వు కవిత్వాన్ని చెప్పాల్సి ఉంటుంది. ఏ క్షణంలో నీ ధార ఆగినా గంటాన్ని అక్కడ పడేసి వెళ్లిపోతాను. ఆ మీద నీ ఇష్టమ'న్నాడు వినాయకుడు.

ఏ మాత్రమూ ఆలోచించకుండా శీఘ్రంగా వ్యాసుడు కూడ 'సరే! అయితే నాదొక నియమం. నేను చెప్పే కవిత్వంలోని ప్రత్యక్షరాన్నీ నువ్వు అర్థం చేసుకుని రాయాల్సిందే తప్ప ఏదో వినేసి రాసేస్తూ చేతులు దూలుపుకోకూడద'న్నాడు.

ఇద్దరికీ ఒడంబడిక కుదిరాక భారత గ్రంథం పూర్తయింది. వ్యాసుడు తన కవిత్వం ఎక్కడైనా వేగం తగ్గుతుందేమోననే ఆలోచన కల్గుతున్నప్పుడు ఓ గ్రంథిని (కవిత్వంలో వెంటనే అర్థం కాని విధంగా ఒక చిక్కుముడిని) వేస్తూండేవాడు.

దాంతో ఒక క్షణం పాటు వినాయకునికి ఆలోచించాల్సిన అవసరం కల్గుతూండేది. ఈ లోగా వ్యాసుడు ఆ మీది కవిత్వాన్ని సిద్ధం చేసుకుంటూండేవాడు.

గ్రంథికి (చిక్కుముడికి) ఓ ఉదాహరణ కావలసివస్తే ఒకచోట పాండవులని సంబోధిస్తూ 'తాపత్యులారా!' అన్నాడు వ్యాసుడు.'తాపత్యులు' అంటే 'తపతి అనే ఆమెకి పుట్టినవాళ్లు' అని అర్థం. మరి పాండవులంతా కుంతికి జన్మించారు గదా! తపతికి ఎలా పుత్రులయ్యా రనేది ఓ చిక్కుముడే కదా! గణపతి ఆలోచనలో పడ్డది ఇలాంటి సందర్భాలలోనే అన్నమాట. ఇంతకీ కుంతి అనే ఆమెకి తపతి అనే పేరుంది పూర్వజన్మలో. ఈమె ఇప్పటి జన్మలోని పేరు 'కుంతి' అని. అందుకు ఈ జన్మలో ఈమె కుంతి – పిల్లలపేరు కౌంతేయులు. పూర్వజన్మలో ఆమె తపతి. భర్తపేరు సంవరణుడు. పిల్లలు 'తాపత్యులు' అయ్యారు. అదుగో ఆ కథా, దాని అంతరార్థాన్నీ గణపతి ఆలోచిస్తుండే వేళ వ్యాసుడు మీది కథకి సాగిపోతూండే వాడన్నమాట.

ఇలా ఇద్దరికీ (గణపతికీ, వ్యాసునికీ) ఒప్పందమయ్యాక భారత గ్రంథం రచింపబడి లోకానికి వచ్చిందంటే దానర్థం – భారతంలోని ప్రత్యక్షరమూ ఆ గణపతికి అర్థం అయి (అర్థాన్ని చేసుకుని) వ్రాయబడినదే – అన్నమాట. కాబట్టే భారతంలో అసత్యం ఉండే వీలులేదు.

ఆ గణపతి అనుగ్రహం ఉన్న కారణంగానే భారతం ఏ విఘ్నపు పాలూ కాక ఇన్ని యుగాలుగా లోకంలో ప్రచారంలో ఉండనే ఉంది.

ఇంతకీ వినాయకుని విరిగిన దంతం వెనుక దాగిన రహస్యమేమంటే, వినాయకుడు భారతలేఖనానికి తన దంతాన్నే లేఖినిగా వాడాడు.

## ఆ రూపంలో రహస్యాలు?

పెద్దబొజ్జ, ఏనుగుముఖం, చిట్టి ఎలుక వాహనంలో దాగిన రహస్యాలేమిటి? అని అన్పించాలి మనకి. అప్పుడే ఆ దైవంలోని తత్వం మనకి అర్థమౌతుంది.

భాద్రపద శుద్ధ చవితినాడు ఆకాశాన్ని చూస్తే ఆకాశంలో ఈశాన్యం నుండి నైఋతి వరకూ నక్షత్రాలు అలా పరచబడినట్లుగా కన్పిస్తాయి. దాన్ని చూస్తే అది వినాయకుని జందెంలా అన్పిస్తుంది.

ఆకాశమంతా ఏ నక్షత్రమూ లేక విశాలంగా కన్పించే కారణంగా అదంతా వినాయకుని బొజ్జలా తోస్తుంది. మధ్యలో నక్షత్రాల గుంపు గుండ్రంగా కన్పిస్తుంది కాబట్టి దాన్ని చూస్తే బొడ్డులా అన్పిస్తుంది కాబట్టి, ఆ నక్షత్రాల గుంపుని వినాయకుని నాభి అన్నారు.

వినాయకునికి కింది భాగంలో నక్షత్రాల సమూహం చాల తక్కువగా ఉంది అది ఎలుక ఆకారంగా అన్పిస్తుంది కాబట్టి ఆయనకి వాహనం 'ఎలుక' అన్నారు.

కాబట్టి మొత్తం వినాయకుని రూపమంతా ఖగోళశాస్త్రానికి తగినట్టుగా చేయబడిందేనని తోస్తుందన్నమాట. ఇది యదార్థం కాబట్టే, వినాయకుని తలమీద ఒక నెలవంక, వినాయకుని పూజలో పాలవెల్లి కన్పిస్తుంది.


## లో రహస్యం

'వినాయకుడు' అనే మాటకి విఘ్నాలని తొలగించగల శక్తి ఉన్నవాడనేది ఒక అర్థమైతే, మనందరినీ 'వి–విశేషంగా, నాయకుడు– మన మనకి సంబంధించిన పనుల్లోకి విఘ్నాలు లేకుండా నడిపించే శక్తి ఉన్నవాడ'నేది మరో అర్థం. అందుకే ఏ పనిని తలపెట్టినా ముందు ఆయనకి పూజచేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం.

వినాయకునికి వాహనం ఎలుక. ఎలుకకి ఉండే స్వభావం చంచలత. ఏ పరిస్థితులలోనూ అది నిశ్చలంగా ఉండనే ఉండదు. ఒకవేళ తనకి తాను రెండు కాళ్లమీద నిలబడినా కనీసం మూతినైనా కదుపుతూ కన్పిస్తుందే తప్ప నిశ్చలంగా నిలబడ(లే)ని జాతి ఎలుక జాతి. ఇక ఎలుక(ల)కి మరో లక్షణం కూడ ఉంది. దొంగతనం. ఎక్కడెక్కడి వస్తువుల్నీ తెచ్చి తన బొరియలో దాచుకుంటుంది అది. ఆ తేబడిన వస్తువులన్నీ కేవలం దొంగతనం చేయబడినవే తప్ప ఏ ఒక్కటీ తనది కాదు. పైగా దాచుకున్న వస్తువుని అది వినియోగించదు. దాస్తూనే ఉంటుంది.

అదుగో అలా దొంగతనం దాపరికం చంచలత అనే లక్షణాలున్న ఎలుకపైన ఆయన ఉంటాడంటే ఆ లక్షణాలకి అతీతుడై, ఆ లక్షణాలని

అదుపు చేయగల సమర్థత కలిగి ఉంటాడని దీని భావమన్నమాట.



## మంత్రంలోని విశేషం

వినాయకునికీ, కుమార స్వామికీ స్పర్థ (పోటీ)ని ఏర్పాటు చేసారు దేవతలు. ఎవరు ముందుగా దేశంలో ఉన్న నదులన్నిటిలోనూ స్నానం చేసి వస్తారో వారికి గణాధిపతిత్వం ఇస్తామనేది దేవతలు పల్కిన మాట.

ఈ మాటని వింటూనే నెమలి వాహనం మీద వేగంగా కదిలాడు కుమారస్వామి. పెద్దబొజ్జతో ఎలుక వాహనం మీద ఎటూ వెళ్లలేక, ఓటమి తప్పదని భావిస్తూ అసలు ఏ ప్రయత్నమూ కూడ చేయకుండా తలిదండ్రుల వద్దే నిలబడి ఉన్నాడు వినాయకుడు.

ఆ సందర్భంలో పార్వతీదేవి వినాయకుణ్ణి చూస్తూ ఆ వేదన తన భర్తయైన శంకరునికి అర్థమయ్యేలా ఆయన్ని చూసింది. మరుక్షణంలో శంకరుడు వినాయకుణ్ణి దగ్గరికి పిలిచి నారాయణ మంత్రాన్ని 'ఓ నమో నారాయణాయ' అంటూ ఉపదేశించాడు.

ఆ మంత్రాన్నే జపిస్తూ తల్లిదండ్రులకి ప్రదక్షిణం చేస్తూ ఉండిపోయాడు వినాయకుడు. చిత్రమేమంటే ఏ వినాయకుడు ఇక్కడే ఉన్నాడో ఆయన కుమారస్వామి కంటె ముందుగానే స్నానం చేసి ఒడ్డుకొచ్చినట్లుగా కుమారస్వామి నదీస్నానానికి వెళ్లబోతున్న ప్రతిసారీ కన్పించాడు. దాంతో విజయం వినాయకునిదే అయింది.

అందుకే ఆయనని 'గణాలకి అధిపతి' అని తెలియజేస్తూ 'గణపతి' అన్నారు.

**'సకృన్నారాయణేత్యుక్త్వా పుమాన్ కల్పశతత్రయమే !**
**గంగాది సర్వతీర్థేభ్యః స్నాతో భవతి పుత్రన్ ! ॥'**

'నారాయణ' అనే శబ్దాన్ని ఒక్కమారు గాని పవిత్ర భావంతో పల్కితే ఒక్కమారు గంగాస్నానాన్ని చేసిన పవిత్రత, పుణ్యం కలుగుతుందని దీని భావం.

విశేషమేమంటే శంకరుడు నారాయణునికి సంబంధించిన మంత్రాన్ని ఉపదేశించడమే. శివకేశవులకి భేదం లేదని నిరూపించే సంఘటన ఇది. లోకంలో మనమంతా శివకేశవులకి భేదాన్ని ఎక్కువగా చూపించే కొందర్ని చూస్తాం. అయితే ఈ భేదాన్ని చూపించడం సరికాదు ఈ కథ చెప్తుంది.

## 'విఘ్నం' అంటే...

వి - విశేషంగా, ఘ్న - ఒక కార్యాన్ని నాశనం చేసేది ఏదో దాన్ని 'విఘ్నం' అంటారు. ఎప్పుడూ విఘ్నమనేది కాలంలోనే వస్తుంది కాబట్టి, కాలంలో ఏ పనిని ప్రారంభించినా మనం ఆ కాలానికి అధినేత అయిన వినాయకుణ్ణే ప్రార్థించాలని శాస్త్రం చెప్తోంది.

వినాయకునికి విఘ్నకర్త - విఘ్నహర్త అని రెండు పేర్లున్నాయి. విఘ్నాలకి కర్త (విఘ్నాలని కలగజేసేవాడు) అలాగే విఘ్నాలని నాశనం చేసేవాడనే అర్థంలో 'విఘ్నహర్త' అనే పేరు కూడ ఉంది.

అసలు విఘ్నాలని ఈయనెందుకు చేయాలిట? మనం చేసిన ఏయే పాపాలున్నాయో ఆ పాపాలకి అనుగుణంగా ఓ విఘ్నం రావలసి ఉంటే నిర్భయంగా ఆ విఘ్నాన్ని కలగజేసేవాడుగా తానుంటూ 'విఘ్నకర్త' అయ్యాడు. అయితే ఆయన్ని ప్రార్థించినట్లయితే విఘ్నాలని తొలగించుతాడు కూడ. కాబట్టి వినాయకుణ్ణి ప్రార్థించి విఘ్నాలనిరాకుండానూ, తొలగేలాగానూ కూడ చేసుకోవాలని ఈ నామాలు చెప్తాయన్నమాట.

**సుముఖ శ్చైకదంత శ్చ కపిలో గజకర్ణికః**
**లంబోదర శ్చ వికటో విఘ్నరాజో గణాధిపః!**
**ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజానన్ల**
**వక్రతుండ శ్శూర్పకర్ణో హేదంబః స్కందపూర్వజః**
**అష్టావష్టా చ నామాని యః పఠే చ్ఛృణుయాదపి!**
**విద్యారంభే వివాహే చ విఘ్న స్తస్య న జాయతే ॥**

### ఈ శ్లోకాన్ని చదువుకుంటే విఘ్నాలు రానేరావు

| | | | |
|---|---|---|---|
| 1. | సుముఖుడు | - | అనుగ్రహించే ప్రసన్నమైన ముఖం కలవాడు. |
| 2. | ఏకదంతః | - | భారత రచనానికి ఒక దంతాన్ని వాడగా ఒక్క దంతమే తనకి కలవాడు. |
| 3. | కపిలః | - | రాగి ఎరుపు రంగులో ఉండేవాడు. |
| 4. | గజకర్ణికః | - | ఏనుగు చెవులవాడు. |
| 5. | లంబోదరః | - | పెద్ద బొజ్జవాడు. |
| 6. | వికటః | - | పాపాలని తొలగించగలవాడూ, కష్టాలని పోగొట్టగలవాడూ. |
| 7. | విఘ్నరాజః | - | విఘ్నాలని తన అదుపులో ఉంచుకున్న వాడు |
| 8. | గణాధిపః | - | గణాలన్నింటికీ అధిపతి |
| 9. | ధూమకేతుః | - | యజ్ఞ ధూమమే తన జెండా మీద గుర్తుగా కలవాడు. |
| 10. | గణాధ్యక్షః | - | గణాలన్నింటికీ అధ్యక్షుడు |
| 11. | ఫాలచంద్రః | - | నుదుటిమీద చంద్రవంక కలవాడు. |
| 12. | గజాననః | - | ఏనుగు ముఖం వాడు. |
| 13. | వక్రతుండః | - | వంకరగా పెట్టబడిన తుండం కలవాడు. |
| 14. | శూర్పకర్ణః | - | చేటలు వంటి చెవులున్నవాడు. |
| 15. | హేరంబః | - | గాదె వంటి బొజ్జవాడు. |
| 16. | స్కంద పూర్వజః | - | కుమారస్వామి కంటె ముందు పుట్టి అన్న అయినవాడు. |

ఈ 16 నామాలనీ తలుచుకుని ఏ పనిని ప్రారంభించినా ఆ కార్యం నిర్విఘ్నంగా ముగింపు కొస్తుంది.

తన్నో దంతిః ప్రచోదయాత్

*- డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావు*



# గోదావరి ఏజెన్సీలో గిరిజనుల స్వాతంత్ర్య పోరాటాలు



కోయ ప్రాంతాలలో గిరిజన పోరాటాల గురించి మాట్లాడగానే మనకి వెంటనే జ్ఞాపకం వచ్చేది, 1921 ప్రాంతంలో అల్లూరి సీతారామరాజు అధ్వర్యంలో జరిగిన ఫితూరీలు. అయితే, ఈ ప్రాంతంలో అంతకు వంద సంవత్సరాలు ముందు నుంచి గిరిజనులు బ్రిటిష్‌వారిపై పోరాటాలు జరిపారని చాలా కొద్ది మందికి తెలుసు. అసలు గిరిజన ప్రాంతాలలో స్వాతంత్ర్య పోరాటాలే లేవని నమ్మే వాళ్ళు కూడా చాలా మంది ఉన్నారు.

కాని గిరిజనుల సంస్కృతి తెలిసిన వాళ్ళు మాత్రం ఇది నమ్మరు. ఎందుకంటే గిరిజనులు స్వాతంత్ర్య పిపాసకులు. వారి స్వాతంత్రాన్ని ఎవరైనా హరిస్తే వారు సహించరని, ఎదురు తిరుగుతారని చరిత్ర చెబుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా, గోదావరి ఏజెన్సీ ప్రాంతాలలో జరిగిన ఈ స్వాతంత్ర్య పోరాటాల గురించి ఎక్కడా ప్రత్యేకంగా రాసి ఉంచలేదు. ఈ వివరాలు మీ ముందు ఉంచటం ఈ వ్యాసం ఉద్దేశం.

1907 హెమింగ్ వే గారు రాసిన "గోదావరి జిల్లా గెజిటిర్" లో ఈ ప్రాంతం చరిత్ర, ప్రక్క ప్రాంతంలో జరిగినవాటి గురించి రాశారు. శ్రీ మామిడిపూడి వెంకట రంగయ్య గారు 1965లో రాసిన ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్య పోరాటాల చరిత్రలో కూడా చాలా వివరాలు ఉన్నాయి. వీటి

ప్రకారం చూస్తే గోదావరి జిల్లా వివరాలు ఆశోకుని శాసనాల కాలంలోనే పేర్కొనబడ్డాయి. పల్లవులు, రెండవ పులకేసి, తూర్పు చాళుక్యులు, చోళులు, కాకతీయులు, కోరుకొండ రాజులు, కొండవీడు రాజులు, ఒరిస్సా గజపతులు, విజయనగరం రాజులు, కుతుబ్‌షాలు, మొగలులు, నిజాములు, బ్రిటీష్ మొదలైన వారు ఈ ప్రాంతంపై వారి ఆధిపత్యాన్ని చూపారు. కాని బ్రిటీష్ వారు వచ్చే వరకు సామాన్య గిరిజనులకు బయటి ప్రపంచంతోటి సంబంధాలు అంతగా ఏర్పడలేదు. సంబంధాలు ఏవైనా ఉంటే అవి హిందూరాజులు, గిరిజన రాజుల మధ్యనే ఉండేవి.

హిందూరాజులు కూడా తమ ఆధిపత్యాన్ని తెలియజేయడానికి అడవి ప్రాంతాలను, కోయరాజులను జయించినా, ఆ ప్రాంత పాలన మాత్రం కోయరాజుల ద్వారానే నడిపేవారు. కారణాలు చాలా ఉన్నాయి. దుర్భేద్యమైన అడవి ప్రాంతాలలో బయట నుంచి పాలించటం కష్టం. అక్కడ నుండి రాబడి కూడా చాలా తక్కువ. అత్యవసర పరిస్థితులలో రాజులు ఈ అడవిలో తలదాచుకోవచ్చు. స్నేహపాత్రుదారులైన కోయల దగ్గర భద్రత ఉంటుంది. సంవత్సరానికి ఒకసారి మాత్రం పండుగలలో 'స్వతంత్రాలు' అనే పేరుతో కప్పం కట్టించుకునేవారు. ఇది సామాన్యంగా వస్తు రూపేణా జరిగేది. ప్రతిఫలంగా హిందూరాజులు, కోయరాజులకు బహుమతులు ఇచ్చి సత్కరించేవారు. గిరిజన సాంప్రదాయాలకు విలువనిచ్చేవారు. రాజుల సహవాసం వల్ల గిరిజనులు కోయరాజులు, రాజగోండ్లు, సామంతరాజులు అని పేరు పెట్టుకున్న సందర్భాలూ ఉన్నాయి.

గోల్కొండ రాజులు వచ్చిన తరువాత జమీందార్లు వచ్చారు. సంవత్సరానికి కొంత కప్పం గోల్కొండ రాజులకు కట్టిన తరువాత, ఆయా ప్రాంతాలలో జమీందార్లు పాలించేవారు. వారికి సహాయంగా చిన్న జమీందార్లు ఉండేవారు. గిరిజన ప్రాంతాలలో ముఠాదార్లు, సముతుదార్లు ఈ సమయంలోనే నియమించబడి ఉంటారు. విశాఖ, గోదావరి గిరిజన ప్రాంతాలలో ముఠా అంటే కొన్ని గిరిజన గ్రామాల గుంపు. అయితే భద్రాచలం ప్రాంతంలో మాత్రం సముతు అంటే కొన్ని కోయ గ్రామాల గుంపు. ముఠా పెద్దను ముట్టాదార్ అని, సముతు పెద్దను సముతుదార్ అని పిలిచేవారు. అయితే గోల్కొండ నవాబుల రాజ్యపాలనలో కాని, నిజాం నవాబుల పాలనలో కాని ముఠాదార్లతో సంబంధాలు ఎలాగ ఉండేవి అనే వివరాలు నాకు దొరకలేదు. గ్రామస్థాయిలో కోయ పెద్దల పంచాయితీ ఉంటుంది. గోదావరి జిల్లా గిరిజన ప్రాంతాలలో కోయ, కొండరెడ్ల గ్రామాలు వేరువేరుగా ఉంటాయి. అందుకు ముఠాదార్లు కాని, సముతుదార్లు కాని ఆయా తెగలకు సంబంధించిన వారే ఉండేవారు. గిరిజన గ్రామాలు, ప్రాంతాలు చాలా వెనుకబడి ఉండడం వల్ల గ్రామ పెద్దలు ముఠాదార్లకు, ముఠాదార్లు జమీందార్లకు ఇచ్చే కప్పాలు (రాజలాంచనాలు అని పిలిచేవారు), పై వారి అధికారానికి దాసోహం అని నామమాత్రంగా చెప్పేవే కాని, ఖరీదైన కప్పాలు కాదు. నామమాత్రంగానే ఉండేవి. పండ్లు, ఫలాలు, జంతు చర్మాలు లాంటివి ఎక్కువగా ఉండేవి.

గోదావరి జిల్లాలో గిరిజన ప్రాంతాలలోను, ప్రక్కన ప్రాంతాలలోనూ అప్పట్లో ఉండే జమీందారీలు ఇవి:

1. పోలవరం 2. గూటాల 3. కొత్తపల్లి 4. బయ్యన్నగూడెం 5. జీలుగుమిల్లి 6. జంగారెడ్డిగూడెం 7. దేవిపట్నం 8. పెద్దాపురం 9. రంప, తోటపల్లి, జడ్డంగి మునసబుదారీలు 10. కోరుకొండ 11. భద్రాచలం. ఈ జమీందార్లందరు మొదట్లో గిరిజన ముఠాదార్లతోను, పెద్దలతోను సత్‌సంబంధాలు కలిగి ఉండేవారని చరిత్ర చెబుతుంది. అప్పుడప్పుడు ఈ జమీందారీలను ప్రక్క జమీందార్లకు అమ్మటం కాని, "పాలు"కు ఇవ్వటం కాని జరిగేది. 1574లో రేకపల్లి జమీందారీని కోరుకొండ జమీందార్లకు 250 సంవత్సరాల "పాలు" ఇచ్చినట్లు దాఖలాలు ఉన్నాయి. గూటాల జమీందారీని పోలవరం జమీందార్లు కొనుకున్నారని కూడా రికార్డులు ఉన్నాయి.

బ్రిటిష్ ప్రభుత్వం వచ్చిన తరువాత జమీందార్ల అధికారాలను తగ్గించడానికి ప్రయత్నం చేశారు. దీనికి కారణాలు:

1. వీరు ముస్లిం రాజులచే నియమింపబడటం వల్ల బ్రిటీష్ వారికి అనుకూలంగా ఉండకపోవచ్చు.

2. గిరిజన రాజులు, ముఠాదారులు జమీందార్ల అజమాయిషీలో ఉంటే, వారు బ్రిటీష్ పాలన క్రిందకు వచ్చేందుకు ఇష్టపడక పోవచ్చు.

3. గిరిజన ప్రాంతాలలో ఎన్నో వనరులు ఉన్నాయి. వాటిని దోచుకోవాలంటే జమీందార్ల మధ్యవర్తిత్వం అంతమొందించి, సరాసరి పాలన చేపట్టాలి. కాని బ్రిటిష్ వారు అప్పుడు గుర్తించని విషయం ఏమిటంటే, జమీందారీ పాలనలో సామాన్య గిరిజనులు, వారి గిరిజన పెద్దల పాలనలోనే ఉన్నారు. జమీందార్లకు మాత్రం గిరిజన పెద్దలు నామమాత్రం కప్పం కడితే చాలు, అందుకని గిరిజనుల స్వపరిపాలన నిర్విఘ్నంగా సాగుతుండేది.

## మొదటి పోరాటాలు (1724-1800)

1907లో హెమింగ్‌వే గారు రాసిన ప్రకారం 1724-1766 మధ్యన కొండరెడ్లు ఏలూరు, నిడదవోలు ప్రాంతాలపై దాడి చేశారట. అడవి మార్గాలు తెలియని బ్రిటీష్ పోలీసులను ముప్పతిప్పలు పెట్టారట. పోలీసులు వచ్చినప్పుడు దట్టమైన అడవుల్లోకి, కొండ చరియల్లోకి పారిపోవటం, మళ్ళీ సమకూరటం చేసేవారట. చివరకు చాలా కష్టం మీద సహజ వాతావరణం వచ్చిందట. అసలు కొండరెడ్లు ఇలాగ ఎందుకు చేశారు అనేది ఆయన రాయలేదు. కాని ఇది జరిగి ఇప్పటికి 200 సంవత్సరాలు దాటింది. అంతకుముందు ఏవైనా ఇటువంటివి జరిగినవేమో తెలియదు. తరువాత 1785-1790 మధ్యలో పోలవరం, గూటాల జమీందారీల కొండ ప్రాంతంలో చాలా పోరాటాలు జరిగాయని, వాటిని కాలరాసేందుకు మిలటరీ సహాయం తీసుకోవలసి వచ్చిందని 1878లో మోరిస్ హెన్రీ గారు రాశారు. అయితే మామిడి పూడి వెంకట రంగయ్య గారి విశ్లేషణ ప్రకారం ఈ పోరాటాలు పోలవరం, గూటాల జమీందారులు సృష్టించినవే. తూర్పు గోదావరి రంప ప్రాంతంలో ఇలాంటి అలజడులు సృష్టించిన జమిందారు కూడా వీరి బంధువులేనని చెప్పారు. అంటే జమిందారీలు, వారి బంధువర్గం సృష్టి ఇది.

నాగవరం కోట పోలిగార్ అయిన దాసు రెడ్డి 1785లో గూటాల మీద దాడి చేసి యువరాజును, అతని తల్లిని బంధించి తీసుకువెళ్ళాడు. బ్రిటీష్ వారి సహాయంతో గూటాల జమీందారీ యువరాజును, అతని తల్లికి తిరిగి ఇచ్చారు. అయితే మూడు సంవత్సరాల పాటు బ్రిటీష్ వారికి

> మూడు సంవత్సరాల పాటు బ్రిటీష్ వారికి పన్ను కట్టలేకపోవటం వల్ల గూటాల జమీందారీని పోలవరం దీవాన్ ఆధీనంలో ఉంచారు. ఇది నచ్చని గూటాల రాజమాత కొండరెడ్ల సహాయంతో 1789లో ఫితూరీ (పోరాటం) నిర్వహించారు. కాని ప్రభుత్వ సైన్యం ధాటికి నిలవలేకపోయారు.

పన్ను కట్టలేకపోవటం వల్ల గూటాల జమీందారీని పోలవరం దీవాన్ ఆధీనంలో ఉంచారు. ఇది నచ్చని గూటాల రాజమాత కొండరెడ్ల సహాయంతో 1789లో ఫితూరీ (పోరాటం) నిర్వహించారు. కాని ప్రభుత్వ సైన్యం ధాటికి నిలవలేకపోయారు. అప్పుడు పోలవరం జమిందారు మంగపతిదేవ్‌కు గూటాల జమీందారీని అప్పగించారు. హెన్రీ గారి ప్రకారం ఇతడు గూటాల రాజమాతకు సవతి కొడుకేనట.

ఇది ఎంతో కాలం నడువ లేదు. మరో పది సంవత్సరాలలో పోలవరం జమిందారు కూడా పన్నులు కట్టలేని పరిస్థితి ఏర్పడితే బ్రిటిష్ ప్రభుత్వం ఆయన జమీందారీని కూడా జప్తు చేసింది. మంగపతి దేవ్, అతని తమ్ముడు గోదావరి నది దాటి తమ బంధువు అయిన రంప జమిందారు దగ్గర తలదాచుకున్నారు. కొంత సమయం తరువాత గిరిజనులను కూడగట్టుకుని లింగారెడ్డి అనే గిరిజన రాజు సహాయంతో పోలవరం గ్రామాల మీద దాడి చేశారు. ప్రభుత్వ సైన్యాలు పోలవరం కోటను స్వాధీనపరుచుకుని, మంగపతి దేవ్‌ను పట్టి ఇచ్చినవారికి పదివేల రూపాయల బహుమానం ప్రకటించారు. అప్పట్లో (1800 సంవత్సరంలో) పదివేల రూపాయలు అంటే ఇప్పుడు ఎన్ని లక్షల రూపాయలకు సమానం? అని చూస్తే చాలా ఆశ్చర్యం వేస్తుంది. అతడు 1800 సంవత్సరంలో మళ్ళీ పోలవరం గ్రామాల మీద దాడి చేశాడు.

1802లో నిశ్చిత సెటిల్‌మెంట్ వచ్చి గ్రామ కరణాలను నియమించిన తరువాత ప్రతి వ్యక్తికి భూమిపై ఆస్తి హక్కు కలిగించేందుకు అవకాశం వచ్చింది. ఇది గిరిజన ప్రాంతాలకు వర్తింపచెయ్యలేదు. ఎందుకంటే అక్కడ స్థిర వ్యవసాయం లేదు. అందువల్ల భూమి శిస్తు స్వల్పం. పోలవరం, గూటాల జమిందారీలకు ఆస్తి హక్కులు సంక్రమించడంతో గొడవలు సమసిపోయాయి. ఇక్కడ తెలుసుకోవలసినవి కొన్ని ఉన్నాయి. ఈ ఇద్దరు జమీందార్లు, వారి జమిందారీకి బ్రిటీష్ ప్రభుత్వం నుండి ముప్పు వచ్చినప్పుడు కొండరెడ్లు, కోయలలోని రాజుల సహాయంతో బ్రిటిష్ వారిని ఎదిరించారు. కోయలు, కొండరెడ్లతో తగవులు వచ్చినప్పుడు బ్రిటిష్ సైన్యం సహాయం తీసుకున్నారు. వారి జమిందారీ సెటిల్‌మెంట్ అయిన తరువాత మాత్రం దాడులు ఆపివేశారు. రెండో విషయం ఏమిటంటే, కొండరెడ్లు చాలా యోధులు, వారి ఆధ్వర్యంలో లేక సహాయంతో జరిగిన పోరాటాలలో, బ్రిటిష్ వారు చాలా కష్టాలు పడ్డారని బ్రిటిష్ వారే రాసిన పుస్తకాల ద్వారానే తెలుస్తుంది. కొండరెడ్లకు అంతకు ముందు ఈ ప్రాంతం పాలించి కోరుకొండ (1325-75), కొండవీడు (1345-1422) రెడ్డి రాజులకు ఏమైనా సంబంధం ఉందా? వారే వీరా? అనేది ఒక పరిశోధనాంశం.

## రంప పోరాటాలు

1803- 1813 మధ్య రంప మన్‌సబ్‌దార్ (మునసబ్) అయిన శ్రీ రామా భూపతి దేవుడు ఆయుధులైన కొంతమంది కొండవాళ్ళ సహాయంతో మైదాన ప్రాంతంలోని గ్రామాలపై దాడి చేశాడు. అతనిని ఎదుర్కోలేక స్నేహం చేసుకునేందుకు ప్రయత్నంగా బ్రిటిష్ వారు ఈ మైదాన గ్రామాలను ఆయనకు మొకాసా (బహుమానం)గా ఇచ్చారు. అద్దె కట్టనవసరం లేదని కూడా ప్రకటించారు. నాకైతే ఇది పెద్ద చారిత్రాత్మక తప్పుగా అనిపిస్తుంది. గ్రామాల మీద పడి దోచుకున్న జమిందారుని మంచి చేసుకునేందుకు ఆ గ్రామాల్నే దానం చేయటం బ్రిటిష్ వారు చేసిన చాలా తప్పుపని. దోపిడికి దోహదం చేసినవారైనారు. 1815లో ఆ మనసబ్‌దార్ చనిపోయాడు. అతడికి సక్రమ సంబంధం వల్ల ఒక కూతురు, అక్రమ సంబంధం వల్ల ఒక కొడుకు ఉన్నారు. గిరిజన ముఠాదారులందరు చర్చించుకుని సక్రమ సంబంధం ద్వారా జన్మించిన కూతురినే వారసురాలిగా నిర్ణయించారు. ఆమె అవివాహితగానే ఉంది. కాని కొంత కాలానికి ఆమెకు లైంగిక పరమైన అక్రమ సంబంధాలు ఎక్కువయ్యాయని అనుమానం వచ్చి, గిరిజనులు ఆమెను రంప ప్రాంతం నుండి తరిమివేశారు. పర్యవసానంగా 1840 నుండి 1848 వరకు ఈ జమిందారి బ్రిటిష్ వారి ఆధీనంలోకి వెళ్ళింది. 1848లో ముఠాదారులందరూ కలిసి మళ్ళీ చర్చించుకుని, తప్పనిసరి పరిస్థితులలో అక్రమ సంబంధం ద్వారా పుట్టిన కొడుకునే మన్‌సబ్‌దారుగా చేయమని బ్రిటిష్ వారిని కోరారు. అయితే అతడు గిరిజనుల హక్కులను కాపాడతానని రాసి ఇచ్చిన తరువాతనే, బ్రిటిష్ వారు అతనిని మన్‌సబ్‌దార్‌గా చేశారు. గిరిజనుల మంచితనం వల్ల వారి సిఫారసు వల్ల మన్‌సబ్‌దార్ అయిన తరువాత అతడు గిరిజన ముఠాలను ఒక్కొక్కటి కాజేయడం మొదలు పెట్టాడు.

ఇదే సమయంలో విశాఖ జిల్లా గోలుకొండ ప్రాంతంలో, మధ్య భారతదేశంలో చోటానాగపూర్‌లోను, ఒరిస్సా రాష్ట్రంలోని గంజాము జిల్లాల లాంటి గిరిజన ప్రాంతాలలో అల్లర్లు చెలరేగాయి. బ్రిటిష్ ప్రభుత్వం వీటన్నిటిని విశ్లేషించి, ఇవి జమిందారులు గిరిజనులచే చేయించిన అల్లర్లని నిర్ణయించింది. అందుకు గిరిజన ప్రాంతాలను తమ ప్రత్యేక పాలన క్రిందకు తీసుకురావాలని యోచించింది. జార్జి రసెల్‌గారు 1834లో రాసిన రిపోర్టులో ఈ వాదన విదితమవుతుంది. దీని పర్యవసానంగా 1839లో గంజాము, వైజాగ్ పట్నం చట్టం వచ్చింది. దీని ద్వారా నిర్దేశించబడ్డ గిరిజన ప్రాంతాలను కలెక్టరుగారు, ప్రభుత్వ ఏజెంటుగా పరిపాలిస్తారు, ఏజెంటు పరిపాలన కాబట్టి అవి ఏజన్సీ ప్రాంతాలు అయ్యాయి. రాష్ట్రంలోని ఏ చట్టంగాని, రూల్సు కాని ప్రభుత్వం నిర్ణయించే వరకు ఈ ప్రాంతాలకు వర్తించవు. ఇది కాగితం మీదే ఉండడంతో మధ్యమధ్యలో ఎర్నగూడెం, తాడిమళ్ళ, బుట్టాయిగూడెం, జీలుగుమిల్లి దగ్గర గొడవలు జరుగుతూనే ఉన్నాయి. అయితే రంప మన్‌సబ్‌దారు ఆగడాలు మాత్రం మితిమీరాయి. గిరిజన ముఠాదారులు అతని కుటుంబానికి చేసిన సహాయం మర్చిపోయాడు.

## రంప మన్‌సబ్‌దార్ అరాచకాలు

రంప మన్‌సబ్‌దార్ అరాచకాలకు అడ్డు లేకుండా పోయింది. ఇతడి

అండదండలతో ఆబ్కారీ అధికారులు, పోలీసుల దౌర్జన్యాలు, షావుకార్ల దోపిడీ ఎక్కువయ్యాయి. చోడవరం దగ్గరనున్న చోపకొండ ముఠాదారు కేవలం 21 రూపాయలు కట్టలేదనే నెపంతో, అతడు పారిపోయాడని వార్త సృష్టించి, 1849లో ఆరు గ్రామాలున్న ఆయన ముఠాను స్వాధీనపరుచుకున్నాడు. ఆ చుట్టు ప్రక్కల 14 గ్రామాలు కలిగి ఉన్న బొర్రచింతల పాలెం ముఠాను, ముఠాదారునకు పిల్లలు లేరనే నెపంతో స్వాధీనపరుచుకున్నాడు. ఇలాగ ఒక్కొక్క ముఠాను ఆక్రమించటం మొదలుపెట్టి రకరకాలైన పన్నులు వసూలు చేసేవాడు.

1864 ఆబ్‌కారి యాక్టును బ్రిటిష్ ప్రభుత్వంవారు ఏజెన్సీ ప్రాంతాలకు వర్తింపచేశారు. దాని ప్రకారం 14 సంవత్సరాల పైబడిన ప్రతి గిరిజనుడి తరపున రెండు అణాలు సుంకం చెల్లించి ముఠాదారుకాని, గ్రామ పెద్ద కాని బ్రిటిష్ వారి నుండి లైసెన్స్ సంపాదించాలి. దానితో గ్రామంలో గిరిజనులకు కావలసినంత సారా కాచి అమ్ముకోవచ్చు. కాని అమలులో గిరిజనులకు ఏ విధమైన లైసెన్సు ఇవ్వకపోగా, గిరిజనేతరులకు సారా వ్యాపారం అప్పజెప్పబడింది. కోయ ప్రాంతాలలో తాటిచెట్లు చాలా ఉన్నాయి. తాటికల్లు, పండ్లు, తేగలు లాంటివి కోయల ఆహారం అయితే ఆకులు, చెట్టు, కాండం ఇంటికి పనికివస్తాయి. అందువల్ల చిగురు పట్టిన ప్రతి తాటిచెట్టు మీద పన్నువేశారు. అయితే, అంత పెద్ద అడవిలో ఏ చెట్టుకు చిగురు పడుతుందో, ఏ చెట్టుకు పట్టదో తెలుసుకోవడం కష్టం కాబట్టి మనసబ్‌గారు అదనంగా 'మొదలు' పన్నువేశారు. తాటి చెట్టు మొదళ్ళు లెక్కపెట్టి చిగురు వేసినా, వేయకపోయనా పన్ను కట్టాలి. ఈ మొదలు పన్ను, చిగురు కంటే ఒకటిన్నర రెట్లు ఉండేదని హెమింగ్ వే గారు 1907లో రాశారు. ఇది అమలు చేసేందుకు పోలీసుల సహాయం తీసుకునేవాడు మన్‌సబ్‌దారు. ఇది చాలదన్నట్లు మరో ప్రక్కనుంచి షావుకార్లు మన్‌సబ్‌దార్ పద్ధతిలో విజృంభించారు. ఐదు రూపాయలు అప్పుతీర్చలేదని, వంద రూపాయల ఆస్తి జప్తు చేసేవారట. కొంచెం అందంగా కనబడే యువకునికి ఆఫీసరులాగ వేషం వేసి కోర్టు వారు పంపించారని చెప్పి, దొంగ ఆర్డర్లు చూపించి, గిరిజనుల స్థిరాస్తి, చరాస్తులను కాజేసిన సందర్భాలు కూడా ఉన్నాయట. ఇది భరించలేని గిరిజన నాయకులు, పోరాటమే మార్గమని నిర్ణయించుకుని ఒకానొక రోజు ఇద్దరు పోలీసులను పట్టుకుని, వారి గ్రామ దేవతకు బలి ఇచ్చేరట. అతి త్వరలో ఈ గొడవలు రంప ప్రాంతానికి ఆనుకుని ఉన్న విశాఖ జిల్లా దుట్చేర్తి, గుడితేరు, ఏజెన్సీ ప్రాంతాలకు, భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాలకు కూడా పాకాయి.

పాల్వంచ జమిందారీని హుస్సేన్‌బాద్ జమిందారీగా పిలిచేవారు. ఇది చాలాకాలం పాటు భద్రాచలం జమిందారీ క్రిందే ఉండేది. 1860లో బ్రిటీష్ పాలన క్రిందకు వచ్చే వరకు భద్రాచలం నిజాం పరిపాలనలోనే ఉండేది. 1860 నుంచి బ్రిటిష్ పాలనలోని గోదావరి జిల్లాలో భాగం అయ్యింది. భద్రాచలం జమిందారు రోహిల్లాలు అనే తన సొంత సైన్యాన్ని ఉంచుకునేవాడు. వారికి జీతాలు ఇచ్చేందుకు కాని, వారిని మేపేటందుకు కాని సరిపడ్డ ధనం ఉండేది కాదు. అందువల్ల కోయప్రాంతాన్ని దోచుకుని బ్రతకమని వారిని ప్రోత్సహించేవాడు. దీనికోసం కోయ ప్రాంతాన్ని పది సముతులుగా విభజించారు. ఒక్కొక్క సముతులో సుమారు 25 గ్రామాలు ఉండేవి. ఒక్కొక్క సముతుదారు నెలకు , వంద మంది కోయలను, రోహిల్లాలకు వెట్టి చాకిరి నిమిత్తం అప్పచెప్పాలి. వీరు రోహిల్లాలు చెప్పిన ఏ పనైనా చేయాలి. అదికాక వారి గుర్రాలను కడిగేందుకు, మేత వేసినందుకు, కాపల కాసేందుకు వంద మంది మాదిగలను వెట్టివాండ్లగా పంపాలి. (వెట్టి అంటే జీతభత్యాలు లేకుండా చెప్పిన పనల్లా చేయాలి). అందువల్ల మొత్తం కోయప్రాంతం అంతా రోహిల్లాల దయ మీద ఆధారపడేది.

భద్రాచలం జమిందారీ ప్రాంతంలో పోడు వ్యవసాయం చేసుకునే వారు కోయలు, కొండరెడ్లు అక్కడ ప్రాంతం అంతా కొండవాలులే కాబట్టి, అప్పటి సాంకేతిక స్థాయిలో పోడు వ్యవసాయం జీవనాధారం అయ్యింది. పోడు వ్యవసాయంలో అడవిని నరికి వ్యవసాయం చేయాలంటే కావలసిన ముఖ్యమైన పనిముట్టు చేతి గొడ్డలి. అయితే ఈ ప్రాంతం నిజాం పాలన క్రింద ఉన్నప్పుడు ఒక్కొక్క గొడ్డలికి నాలుగు అణాలు (అప్పట్లో పదహారు అణాలు కలిస్తే ఒక రూపాయి అంటే నాలుగు అణాలు అంటే పావలా అవుతుంది) రుసుము చెల్లించాలి. ఈ ప్రాంతం మద్రాసు రాష్ట్రంలోకి మారగానే, ఈ రుసుము మూడు రెట్లు (మూడు పావలాలు) అయ్యింది. ఇది కాక ఇప్పసారా కాచుకునేందుకు నిజాం ప్రాంతంలో రుసుము లేదు. బ్రిటిష్ ప్రాంతంలో రుసుము ఉంది. ఇవన్నీ కలసి చాలా ఇబ్బందులకు దారి తీశాయి. వీటన్నిటికి కారణం బ్రిటిష్ ప్రభుత్వ విధానాలేనని తెలుసుకున్న గిరిజనులు తిరగబడడమే మార్గమని నిర్ణయించుకున్నారు. చంద్రయ్య, సాంబయ్య, తిమ్మన్న దొర, అంబల్ రెడ్డి మొదలైనవారి నాయకత్వంలో పోరాటాలు సాగుతుంటే, బ్రిటీష్ వారు పోలీసులను, మిలటరీలను ఈ ప్రాంతానికి పంపింది. కోయ ప్రాంతాలలోనే కాక దేశ వ్యాప్తంగా ఇతర గిరిజన ప్రాంతాలలోను అసంతృప్తి ప్రబలటంతో, బ్రిటిష్ ప్రభుత్వం పరిస్థితిని మళ్ళీ సమీక్షించి, దేశవ్యాప్తంగా 1874లో షెడ్యూల్డు జిల్లా చట్టాన్ని తీసుకువచ్చింది.

## షెడ్యూల్డు జిల్లాల చట్టం, 1874

గంజాము, వైజాగ్ పట్నం చట్టం, 1839 ఈ రెండు ప్రాంతాలకే పరిమితం అయితే, షెడ్యూల్డు జిల్లాల చట్టం 1874 మాత్రం భారతదేశంలో నిర్దేశించబడిన చాలా ప్రాంతాలు ముఖ్యంగా గిరిజన ప్రాంతాలన్నిటకీ వర్తింప చేయబడింది. దీనిలో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ప్రత్యేకంగా నిర్దేశించేవరకు, ఏ చట్టమూ ఏజెన్సీ ప్రాంతాలకు వర్తించదు. నిర్దేశించేటప్పుడు, ఆ చట్టం పూర్తిగా వర్తిస్తుందా, పాక్షికంగానే వర్తిస్తుందా లేక మార్పులతో, వర్తిస్తుందా అనేది కూడా చెప్పవచ్చు. దీనివల్ల అబ్కారి యాక్టులో జరిగిన అనర్థాలు లాంటివి పునరావృతం కాకుండా చేయవచ్చు. జిల్లా కలెక్టరు ప్రభుత్వ ఏజెంటుగా పరిపాలన సాగిస్తారు. గోదావరి జిల్లాల వరకు భద్రాచలం తాలుకా, రేకపల్లి తాలూకా, రంప ప్రాంతం ఈ చట్టం పరిధిలోకి వచ్చాయి.

## రంప మన్‌సబ్‌దారు తొలగింపు

షెడ్యూల్డు జిల్లాల చట్టం తీసుకువచ్చేముందు రంప ప్రాంతాలలో జరిగిన విషయాలపై బ్రిటీష్ ప్రభుత్వంలో చాలా చర్చలు జరిగాయి. గిరిజన ప్రాంతాలలో అలజడిలో జమిందారుల పాత్ర చాలా ఉందని, అమాయక గిరిజనులను వారి నుండి వేరు చేస్తే అలజడిని కూడ తగ్గించవచ్చునని అనుకున్నారు. అప్పటి మద్రాసు రాష్ట్రం రెవెన్యూ బోర్డు

మొదటి సభ్యుడైన హెచ్.ఇ. సులివాన్‌ను, రంప ప్రాంతంలో అలజడికి కారణాలు తెలుసుకోమని పంపారు. 1879లో ప్రభుత్వానికి అతడు ఇచ్చిన రిపోర్టులో ముఖ్యంగా మూడు కారణాలు పేర్కొన్నాడు.


1) రంప భూపతి ఆగడాలు 2) అబ్కారి చట్టం అమలు చేయటం వల్ల వచ్చిన నష్టాలు 3) బ్రిటిష్ సివిల్, పోలీసుల అధికార నిర్వహణలో లోపాలు. ఈ కారణాలు చెప్పి, రంప మన్‌సబ్‌దార్‌ని తొలగొంచి, గిరిజన ముఠాదార్లతో నేరుగా ఒప్పందం కుదుర్చుకోవాలని సిఫారసు చేశారు. దాంతో అతడి రంప మన్‌సబ్‌దారియేకాక, మైదాన ప్రాంతాలలో ఇచ్చిన మొకాసాలు కూడా రద్దు చేయడం జరిగింది. ఈ రిపోర్టు పర్యవసానంగా 1880లో జారీ చేసిన ఆర్డరు ప్రకారం 19 ముఠాలు, 27 గ్రామాలు గిరిజనులకు వివిధ రకాలుగా ఇవ్వబడ్డాయి. అయితే నియామక ఉత్తర్వులు (సనాద్‌లు) ఇచ్చేందుకు నిర్వహించిన కార్యక్రమానికి ఆరుగురు ముఠాదార్లు బ్రిటీష్ వారి ఆహ్వానాన్ని ధిక్కరించి గైరు హాజరు అయ్యారు. వీరిని తిరుగుబాటుదారులుగా ప్రకటించారు.

సనాద్‌లలో కొన్ని నియంత్రణలు పెట్టారు. ఒక్కొక్క సంవత్సరానికి నిర్ణయించిన అద్దె (కట్టుబడి) కట్టాలి. దీంట్లో చిగురు పన్ను కూడా కలిపి ఉంది. ముఠా గ్రామాల్లోని అడవిపై అతడికి అధికారం లేదు. శాంతియుతంగా వ్యవహరిస్తూ, ఆ ముఠా గ్రామాల్లో జరిగే అలజడుల గురించి తెలియజేస్తూ, వారిని పట్టుకునేందుకు సహాయం చేస్తూ ఎల్లప్పుడూ బ్రిటిష్ ప్రభుత్వానికి ముఠాదారు విధేయుడుగా ఉండాలి. ముఠా వారసత్వాన్ని నిర్ణయించేది బ్రిటిష్ ప్రభుత్వమే. అంటే ఇతడు బ్రిటిష్ ప్రభుత్వానికి సర్వదా బానిస అన్న మాట. నిప్పులోంచి తీసి మంటల్లో వేసినట్లు అయింది గిరిజన ముఠాదార్ల పరిస్థితి.

మొకాసాలు మాత్రం అద్దె లేకుండా ఇవ్వబడ్డాయి. కాని నియంత్రణలు మాత్రం ఇవే. అలాగే ఇనాము (బహుమతి)లు మంగలి, చాకలి, గ్రామ సేవకులు , గిరిజన పూజార్లకు కూడా ఇచ్చారు. ఇవన్నీ బ్రిటిష్ వారి ఆస్తులే. అనుభవించే హక్కు మాత్రం వీరికుండేది. అది కూడా బ్రిటిష్ వారి చలువ ఉన్నంత వరకే. 1909 నాటికి నిఖార్సైన గోదావరి ఏజెన్సీ తయారైంది. ఏది ఏమైనా అడవి ప్రాంతంలోకి ఉన్నతాధికారులు వెళ్ళలేకపోవటం వల్ల చట్టాల వల్ల ఫలితాలు ప్రజలకు కొంచెం కూడా అందుబాటులోకి రాలేదు. వడ్డీ వ్యాపారుల జోరు ఎక్కువయింది. గిరిజనులలో భూమి, ఆస్తులు కోల్పోయే వారు ఎక్కువైనారు. క్రింది స్థాయి అధికారులు చూసీ చూడనట్లు ఉండడం కాని, వ్యాపారులతో సహకరించటం కాని జరిగేది. అందువల్ల గిరిజనుల భూమి హక్కును కాపాడవలసిన అవసరం వచ్చింది.

## ఏజెన్సీలో భూమి బదలాయింపు చట్టం, 1917

ఈ చట్టం తీసుకువచ్చే సమయానికి బ్రిటిష్ ప్రభుత్వ ఆలోచనా విధానంలో కొంచెం మార్పు వచ్చింది. గిరిజన ప్రాంతాల పరిపాలనకు, గిరిజన సంస్కృతి తెలిసిన మానవ శాస్త్రజ్ఞులను నియమించాలని, వారి సంస్కృతిని అధ్యయనం చేయించాలని నిర్ణయించారు. 1839లో ఈ ప్రాంతాలను శాంతిభద్రతల ప్రాతిపదికపై గుర్తించి ప్రత్యేక పాలనకు ప్రయత్నిస్తే, 1917 నాటికి గిరిజనుల హక్కులను రక్షించాలని వచ్చిన ఆలోచన గమనించ తగ్గదే. ఈ మార్పు గిరిజనుల నిరంతర పోరాట ఫలితమే అని నేను భావిస్తాను. ఈ చట్టం ప్రకారం గిరిజన తెగలను, గిరిజన ప్రాంతాలను నిర్దేశించడమే కాక, నిర్దేశించబడిన గిరిజన (ఏజెన్సీ) ప్రాంతాలలో భూమి గిరిజనేతరులు కొనకూడదు. వడ్డీ వ్యాపారం కూడా



నియంత్రించబడింది. ఏజెన్సీ కోర్టులలోనే వ్యవహారం పరిష్కరించబడాలి. సివిల్ కోర్టులు ఇక్కడ ఉండవు.

## అల్లూరి సీతారామరాజు ఫితూరీలు

1919లో వచ్చిన భారత ప్రభుత్వ చట్టం ప్రకారం ఈ ప్రాంతాలను పాక్షికంగా విడదీసిన ప్రాంతాలుగా నిర్ణయించారు. 1920–23 వరకు ప్రత్యేక ఏజెన్సీ కమీషనర్ ఉండేవారు. ఇలాగ రకరకాల ప్రయత్నాలు చేశారు. కాని అవన్నీ కాగితాలకే పరిమితం అయ్యాయి. అయితే దేశం నలుమూలలా వేడెక్కుతున్న స్వాతంత్ర పోరాటం గాలులు ఏజెన్సీ ప్రాంతాలకు కూడా వ్యాపించడం మొదలైంది. అసలే గిరిజనులు స్వేచ్ఛా జీవులు. వారి సార్వభౌమాధికారాన్ని హరించిన బ్రిటిష్ ప్రభుత్వంపై అప్పటికే నిరంతరం పోరాటం చేస్తూనే ఉండడంవల్ల సాతంత్ర్య సమరయోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు ఇచ్చిన పిలుపునందుకుని వెంటనే బ్రిటిష్ ప్రభుత్వంపై పోరాటం సాగించారు. దీనిపై ఎన్నో గ్రంథాలు ఉన్నాయి. అందుకు నేను ఎక్కువగా వివరాలు రాయటం లేదు. అయితే ఆయన మరణంతో గిరిజనుల పోరాటం కొంతకాలం ఆగింది. సమస్యలు మాత్రం పరిష్కరించ బడలేదు. 2009లో మన రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు అటవీ భూములపై హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇవ్వటం మొదలుపెట్టింది. సుమారు 11 లక్షల ఎకరాలు పంచుతారని అంచనా. గిరిజనుల వంద సంవత్సరాల పోరాట ఫలితమే అటవీ హక్కుల చట్టం.

*డా॥ వి.ఎస్.వి.కె. శాస్త్రి*
సెంటర్‌హెడ్, మీడియా & పబ్లికేషన్ సెంటర్

# ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల సహాయ పునరావాస విధానం



అభివృద్ధి కోసం చేపట్టే ప్రాజెక్టు నిర్మాణం కొరకు తప్పనిసరిగా చేసే భూ సేకరణ వల్ల ప్రజలు తమ ఆస్తులను, జీవనోపాధిని కోల్పోయి నిర్వాసితులవుతారు. అందుకోసం పునరావాసం చాలా ముఖ్యం. వీరి కోసం, కొన్ని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ శాఖలు సహాయ పునరావాస విధానాలను జారీ చేసిఉన్నాయి. అయితే, సహాయ పునరావాసంపై జాతీయ విధానాన్ని జారీ చేయవలసిన అవసరాన్ని గుర్తించగా, 2003 సంవత్సరంలో జాతీయ సహాయ పునరావాస విధానానికి రూపకల్పన జరిగి, ఫిబ్రవరి 2004 నుండి అమలులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహాయ పునరావాస విధానాన్ని ప్రభుత్వ ఉత్తర్వు నెం. 68, సాగునీరు మరియు ఆయకట్టు అభివృద్ధి (ప్రాజెక్టు విభాగం) శాఖ ద్వారా తేది 8-4-2005న జారీ చేసింది. మన రాష్ట్రం తయారు చేసిన పునరావాస విధానం చాలా బాగుందని అనేకమంది ప్రముఖులు పేర్కొన్నారు. ఈ విధానంలోని ముఖ్యాంశాలు:

## ఎ) నిర్వహణ:


1. "ప్రాజెక్టు" అంటే, సాధారణ ప్రాంతాల్లో 100 అంతకు మించి కుటుంబాలను, గిరిజన ప్రాంతాలు లేక భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్లో పేర్కొన్న గిరిజన ప్రాంతాల్లో 25, అంతకుమించి కుటుంబాలను మూకుమ్మడిగా నిర్వాసితులను చేసే విధానం క్రింద ప్రకటించబడే ప్రాజెక్టు.

2. "ప్రభావిత ప్రాంతం" అనగా పూర్తి రిజర్వాయర్ స్థాయి (ఎఫ్.ఆర్.ఎల్) కాంటూరు క్రిందకు వచ్చే ప్రాంతం మరియు ఎప్.ఆర్. ఎల్. నీటి లైనుకు 100 మీటర్ల ఉపరితల దూరంలో ఉన్న నివాస గృహాలు అయివుండి, ప్రాజెక్టు కోసం, 1894 సం.పు భూ సేకరణ చట్టం లేక ఏదేని ఇతర చట్టం క్రింద భూమిని సేకరించడానికి ఈ విధానంలోని పేరా 5.1 క్రింద సంబంధిత ప్రభుత్వంచే ప్రకటించబడిన గ్రామాలు లేక ప్రాంతాలు.

3. "కుటుంబం" అంటే ఒక వ్యక్తి, భార్య, భర్త, మైనరు కుమారులు పెళ్ళికాని కుమార్తెలు, మైనరు సోదరులు, వారితో నివసిస్తూ, తమ జీవనోపాధి కోసం వారిపై ఆధారపడిన ఇతర కుటుంబసభ్యులు. కుటుంబంలోని ప్రతి మేజరు కుమారుడు వేరే కుటుంబంగా పరిగణింపబడతారు.

4. "ప్రాజెక్టు ప్రభావిత కుటుంబం" అనగా ప్రభావిత ప్రాంతంలో భూమి కలిగివున్నా, లేకపోయినా, జీవనాధారం గణనీయంగా కోల్పోతూ, ప్రభావిత ప్రాంతంగా ప్రకటించడానికి ముందు కనీసం మూడు సంవత్సరాల నుండి అట్టి ప్రభావిత ప్రాంతంలో నివసిస్తున్నా లేక అంతే కాలం పాటు ఏదేని వ్యాపారం లేక వృత్తి, నిరంతరంగా చేస్తున్న కుటుంబం లేదా భూ సేకరణలో 50 శాతం కంటే ఎక్కువ భూమిని కోల్పోయిన లేదా భూ సేకరణ తర్వాత 5 ఎకరాల మెట్టలేదా 2.5 ఎకరాల మాగాణి లేదా రెండింటి కన్నా తక్కువ భూమి కలిగిన కుటుంబం లేదా ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబం.

5. "ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబం" అంటే ప్రాజెక్టు కోసం ప్రభావిత ప్రాంతంలో తమ ఇంటిని సేకరించటం వలన నిర్వాసితులైన కుటుంబం.




## బి) ముఖ్య అధికారులు, వారి ముఖ్య విధులు

### 1. సహాయ పునరావాస అడ్మినిస్ట్రేటరు:

సంబంధిత ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు సహాయమందించి పునరావాసాన్ని కల్పించటానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన, జాయింటు కలెక్టరుకు తక్కువ కాని హోదా కలిగిన అధికారి.

- ప్రభావిత ప్రాంతం ప్రకటించిన తర్వాత 90 రోజులు లేక వీలైనంత త్వరగా అట్టి ప్రాంతంలోని గ్రామాలు, నివాసిత స్థలాల్లోని ప్రభావిత కుటుంబాల జనాభా గణన, సాంఘిక ఆర్థిక సర్వే నిర్వహించటం.
- పై సర్వే వివరాల ముసాయిదాను ప్రకటించి, సంబంధిత వ్యక్తుల నుండి ఆక్షేపణలు, సూచనలు స్వీకరించి, తుది వివరాలను జిల్లా కలెక్టరు ఆమోదానికి పంపటం.
- ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలతో సంప్రదించి సహాయ/ పునరావాస పథకం / ప్రణాళిక తయారు చేయటం. గిరిజన ప్రభావిత కుటుంబాలకు సంబంధించి ప్రణాళిక తయారు చేయటంలో సంబంధిత ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టు అధికారి లేక జిల్లా గిరిజన సంక్షేమ అధికారితో సంప్రదించటం.
- సహాయ పునరావాస విధానం ద్వారా తనకు లభించిన అధికారాలు/ విధులను, ఆర్.డి.ఓ లేక సబ్ కలెక్టర్ హోదాకు తక్కువకాని హోదా కలిగిన, ప్రాజెక్టు సహాయ పునరావాస అధికారిగా పిలువబడే ఏదేని అధికారికి వ్రాత పూర్వకంగా అప్పగించటం.
- భూ సేకరణ అంశాలు, సహాయ పునరావాస కార్యక్రమాలకు కావలసిన వ్యయానికి, సంబంధిత సంస్థ/ శాఖ అధికారులతో సంప్రదించి బడ్జెటును రూపొందించటం.
- ప్రాజెక్టుకు మరియు ప్రభావిత కుటుంబాల పునరావాసానికి తగినంత భూమిని సేకరించటం.
- ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలకు భూమిని కేటాయించటం, మరియు ఇతర సహాయ పునరావాస ప్రయోజనాలను మంజూరు చేయటం.
- పునరావాస కేంద్రాల్లో మౌలిక సదుపాయాలను కల్పించటం.

### 2. సహాయ పునరావాస కమీషనరు

ఈ విధానం వర్తించే ప్రాజెక్టులకు సంబంధించిన సహాయ పునరావాస కోసం, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమీషనరు / కార్యదర్శి హోదా కలిగిన అధికారి.

- సహాయ పునరావాస ప్రణాళికలు / పథకాలను తయారు చేయడాన్ని, వాటి సక్రమ అమలును పర్యవేక్షించటం; మరియు ప్రభావిత కుటుంబాలకు సంబంధించిన వివాదాలను, సమస్యలను పరిష్కరించటం.

## సి) పునరావాస ప్రయోజనాలు

### 1. ఉచిత ఇంటి స్థలం

గ్రామీణ ప్రాంతాల్లో గరిష్టంగా 202 చదరపు మీటర్లు (5 సెంట్లు), పట్టణ ప్రాంతాల్లో 75 చదరపు మీటర్ల ఉచిత ఇంటి స్థలంతో బాటు సేకరించిన ఇంటి స్థలంలోని కట్టడాలు మొదలగు వాటికి మదింపు ధరను చెల్లించటం.

### 2. ఇంటి నిర్మాణ గ్రాంటు

ఉచిత ఇంటి స్థలం ఇవ్వబడిన బి.పి.ఎల్ కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం రూ. 50,000/-లు, సాన్నాలగది/మరుగుదొడ్డి కోసం రూ. 3000/-లు.

### 3. ప్రభుత్వ భూమి కేటాయింపు

భూ సేకరణ ఫలితంగా ప్రభావిత కుటుంబం సన్నకారు రైతు లేదా పేద రైతు లేదా భూమిలేని పేదలుగా మారినట్లయితే, సేకరించిన భూమికి బదులుగా, ఆ జిల్లాల్లో ప్రభుత్వ బంజరు / డీ గ్రేడెడ్ భూమి లేక ప్రభుత్వ వ్యవసాయ యోగ్యమైన భూమి ఉన్నట్లయితే, అట్టి భూమి కేటాయింపునకు ప్రభావిత కుటుంబం అంగీకరిస్తే, అట్లా కేటాయించిన బంజరు భూమిని అభివృద్ధి చేసుకోవటానికి హెక్టారుకు రూ. 10,000/-లు, లేదా ప్రభుత్వం కాలానుగుణంగా నిర్ణయించిన ఆర్థిక సహాయం, ప్రభుత్వ వ్యవసాయ యోగ్య భూమిని కేటాయించినట్లయితే అట్టి భూమిలో వ్యవసాయం చేసుకోవడానికి రూ. 5000/-లు ఆర్థిక సహాయం అందించటం జరుగుతోంది.

అయితే అట్టి ప్రభుత్వ భూమి కేటాయింపు సేకరించిన భూమి విస్తీర్ణం లేదా 2.5 హెక్టార్ల మెట్ట భూమి లేదా 1.25 హెక్టార్ల మాగాణి భూమి వీటిలో ఏది తక్కువ అయితే దానికి పరిమితం చేయబడుతుంది.

### 4. షెడ్యూల్డు తెగల ప్రభావిత కుటుంబాలకు భూమి కేటాయింపు

షెడ్యూల్డు తెగలకు చెందిన ప్రభావిత కుటుంబాలకు, సేకరించిన భూమికి బదులుగా భూమి కేటాయించడానికి అట్టి కుటుంబాలు కోరినట్లయితే, ప్రాజెక్టు ప్రయోజక ప్రాంతంలో (ఆయకట్టు) భూమిని సేకరించి కేటాయించాలి.

అయితే, అట్టి కేటాయింపు, సేకరించిన భూమి విస్తీర్ణం లేదా 2.5 హెక్టార్ల మెట్టభూమి లేదా 1.25 హెక్టార్ల మాగాణి, వీటిలో ఏది తక్కువ అయితే దానికి పరిమితం చేయబడును. అంతేగాక, అట్లు కేటాయించిన భూమి విస్తీర్ణం మేరకు సేకరించిన భూమికి ఎలాంటి నష్ట పరిహారంగాని, తిరిగి తీసుకున్న భూములకు ఎలాంటి ఎక్స్‌గ్రేషియా గాని చెల్లించబడదు.

### 5. ప్రభావిత కుటుంబాలకు కేటాయించిన భూమి

ఎట్టి తనఖాల క్రింద ఉండరాదు. అట్టి భూమిని ప్రభావిత వ్యక్తి భార్యాభర్తల పేర్లపై ఉండాలి.

### 6. పశువుల కొట్టం నిర్మాణ గ్రాంటు

సేకరణ సమయంలో పశువులు కలిగియున్న ప్రతి ప్రభావిత కుటుంబానికి, పునరావాస కేంద్రంలో పశువుల కొట్టం నిర్మాణానికి రూ. 3000/-లు లేదా కాలానుగుణంగా ప్రభుత్వం నిర్ణయించే మొత్తం చెల్లించబడును.

### 7. సామాన్ల రవాణా గ్రాంటు

ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతం నుండి పునరావాస ప్రాంతానికి ప్రభావిత కుటుంబం, తమ భవన సామాగ్రి, పశువులు, ఇతర ఇంటి సామాగ్రి మొదలగునవి రవాణా చేసుకోవడానికి ఏకమొత్తంగా రూ. 5000/-లు లేదా ప్రభుత్వం కాలానుగుణంగా నిర్ణయించే మొత్తం చెల్లించబడును.

### 8. ఆదాయ వనరు పథకం గ్రాంటు

గ్రామీణ వృత్తులవారు/ చిన్నవర్తకులు, స్వయం ఉపాధి పొందే ప్రతి ప్రభావిత కుటుంబానికి, నిర్వహణ షెడ్డు/ దుకాణం నిర్మాణం కోసం ఏకమొత్తంగా రూ. 25,000/-లు, లేదా కాలానుగుణంగా ప్రభుత్వం నిర్ణయించే మొత్తం చెల్లించబడును.

### 9. భూ సేకరణ ఫలితంగా పూర్తి భూమిని కోల్పోయే ప్రభావిత కుటుంబాలకు వేతనాలు

ప్రభావిత ప్రాంతంలో సొంత వ్యవసాయ భూమి కలిగి ఉండి అట్టి మొత్తం భూమి సేకరించబడి, ప్రత్యామ్నాయంగా ఎలాంటి భూమి కేటాయించబడకపోతే, అట్టి కుటుంబం తమ జీవనోపాధిని కోల్పోయినందుకు గాను వారికి 750 రోజుల కనీస వ్యవసాయ వేతనానికి సమానమైన ఆర్థిక సహాయం ఒక పర్యాయం చెల్లించబడును.

### 10. భూ సేకరణ ఫలితంగా పేద రైతు (మార్జినల్ ఫార్మర్)గా మారిన భూ యజమానికి వేతనాలు

ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతంలో సొంత వ్యవసాయ భూమి కలిగి ఉండి భూ సేకరణ తరువాత అతను పేద రైతుగా మారితే సేకరించిన భూమికి బదులు ఎట్టి భూమిని కేటాయించకపోతే, అట్టి భూ యజమానికి 500 రోజుల కనీస వ్యవసాయ వేతనానికి సరియైన ఆర్థిక సహాయం చెల్లించబడుతుంది.

### 11. భూ సేకరణ తరువాత భూమి యజమాని సన్నకారు రైతు (స్మాల్ ఫార్మర్) మారితే అతనికి వేతనాలు

ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతంలో సొంత వ్యవసాయ భూమి కలిగి ఉండి, సేకరణ తర్వాత సన్నకారు రైతుగా మారినట్లయితే, సేకరించిన భూమికి బదులు ఎట్టి భూమిని కేటాయించకపోతే, అట్టి భూ యజమానికి 375 రోజుల కనీస వ్యవసాయ వేతనానికి సమానమైన ఆర్థిక సహాయం ఒక పర్యాయం ఇవ్వబడుతుంది.

### 12. కూలీలకు వేతనాలు

వ్యవసాయ లేక వ్యవసాయేతర కూలీ కుటుంబాలకు, 625 రోజుల కనీస వ్యవసాయ వేతనానికి సమానమైన ఆర్థిక సహాయం ఒక పర్యాయం ఇవ్వబడును.

### 13. నిర్వాసిత కుటుంబాలకు జీవన భృతి

ప్రాజెక్టు వలన నిర్వాసితమయ్యే ప్రతి కుటుంబానికి 240 రోజుల కనీస వ్యవసాయ వేతనానికి సమానమైన జీవన భృతి మొత్తం ఒక పర్యాయం ఇవ్వబడుతుంది. ఈ మొత్తం, ఆ కుటుంబానికి వచ్చే ఇతర సహాయ పునరావాస ప్రయోజనాలకు అదనం.

**14.** 1894 సం. భూ సేకరణ చట్టంలోని 17వ విభాగం క్రింద లేదా అమలులో వున్న అట్టి ఇతర చట్టం క్రింద, అత్యవసర పరిస్థితుల్లో భూమిని సేకరించినట్లయితే, సహాయ పునరావాస పథకాలు పెండింగులో ఉండగా ప్రతి ప్రభావిత కుటుంబానికి తాత్కాలిక వసతి కల్పించబడుతుంది. అట్టి కుటుంబాలు ఈ విధానం క్రింద పై పేరాల్లో తెలిపిన సహాయ పునరావాస ప్రయోజనాలన్నీ పొందుతారు.

**15.** అక్టోబరు 25 తేది 1980 నాటికి ముందు నుంచీ అటవీ భూములను తమ స్వాధీనంలో ఉన్న ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాలు, ఈ విధానం క్రింద పై పేరాల్లో ఇచ్చిన సహాయం పునరావాస ప్రయోజనాలన్నీ పొందుతారు.

**16.** ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతంలో రిజర్వేషను ప్రయోజనాలను పొందుతున్న ప్రభావిత కుటుంబాలు, పునరావాస ప్రాంతంలో కూడ అట్టి రిజర్వేషను ప్రయోజనాలు పొందుటకు అర్హులు.

**17.** వికలాంగులు, అనాథలు వితంతువులు, భర్తలు వదలి వేయబడిన/ విడాకులు పొందిన స్త్రీలు, 50 సంవత్సరాల వయసు పైబడిన వృద్ధులు మొదలగు బలహీన వ్యక్తులకు వెనువెంటనే జీవనభృతిని కల్పించలేనందువలన వారికి నెలకు రూ. 500/-లు చొప్పున జీవితకాల పింఛను చెల్లించటం జరుగుతుంది.

## డి) పునరావాస కేంద్రాల్లో కల్పించాల్సిన ప్రాథమిక సౌకర్యాలు

ప్రభావిత ప్రాంతం నుండి పునరావాస ప్రాంతానికి జనాభాను తరలించే సమయంలో, సహాయ పునరావాస అడ్మినిస్ట్రేటరు, ఈ క్రింది వాటిని సాధ్యమైనంత వరకు తప్పక కల్పించాలి.

1. ఒక గ్రామానికి లేక ఒక ప్రాంతానికి చెందిన ప్రజలందరు ఒకే జాతికి/ సమాజానికి చెందిన వారైనప్పుడు వారి సాంప్రదాయక, సాంఘిక సంబంధాలు (సాంఘిక సమైక్యత) చెదిరిపోకుండా, వారందరిని సామూహికంగా, సంఘటితమైన ప్రాంతానికి

తరలించాలి.

2. పునరావాస కేంద్రాల్లో మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, అంతర్గత రోడ్లు, మురుగునీటి పారుదల, విద్యుత్తు, ప్రాథమిక పాఠశాల భవనం, ఆటస్థలం, కమ్యూనిటీ సెంటరు, పునరావాస కేంద్రానికి చేరుకోడానికి రోడ్డు మార్గాన్ని కల్పించాలి. వీటికి అదనంగా, భూ సేకరణ సమయంలో ఆయా ప్రభావిత గ్రామాల్లో వున్న ఇతర సామాజిక సదుపాయాలన్నింటినీ కల్పించాలి.

## ఇ) షెడ్యూల్డు జాతులకు చెందిన ప్రభావిత కుటుంబాల కోసం సహాయ పునరావాస ప్రయోజనాలు:

1. భూమి కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలి.

2. సాంప్రదాయ హక్కులు/ అటవీ ఉత్పత్తుల వినియోగాన్ని నష్టపోతున్నందుకు గాను ప్రతి కుటుంబానికి 500 రోజుల కనీస వ్యవసాయ వేతనానికి సమానమైన ఆర్థిక సహాయం అదనంగా ఇవ్వాలి.

3. సాంప్రదాయ, భాషా పరమైన మరియు సాంస్కృతిక గుర్తింపును కొనసాగించడానికి, సాధ్యమైనంత వరకు గిరిజనుల అభీష్టం మేరకు వారి సహజ నివాస ప్రాంతాలకు దగ్గరలో సంఘటిత బ్లాకుల్లో పునరావాసం కల్పించాలి.

4. జిల్లా వెలుపల లేదా గిరిజన ప్రాంతాల, బయట గిరిజనులకు పునరావాసం కల్పిస్తే, వారికి లభించే సహాయ పునరావాస ప్రయోజనాల మొత్తంలో 25 శాతం అదనంగా ఇవ్వాలి.

5. అమలులో ఉన్న చట్టాలు, రెగ్యులేషన్లను ఉల్లంఘించి జరిగిన గిరిజన భూ బదలాయింపులు రద్దు పరచినట్లుగా భావించబడుతుంది. వాస్తవ గిరిజన భూమి యజమానులకు మాత్రమే సహాయ పునరావాస ప్రయోజనాలు అందుతాయి.

6. ప్రాజెక్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తూ అక్కడి చెరువులు, నదులు, కుంటలు, డ్యాముల్లో చేపలు పట్టే హక్కులు కలిగిన గిరిజన కుటుంబాలకు రిజర్వాయరులో చేపలు పట్టుకొనే హక్కులు ఇవ్వబడతాయి.

ప్రాజెక్టు కోసం సేకరించిన గ్రామాల్లో ఎస్.టి. / ఎస్.సి. / బి.సి.లకు అంతకుముందు ఉన్నటువంటి రాజ్యాంగ ప్రయోజనాలన్నీ, పునరావాస కేంద్రంలో కూడ కలిగి వుంటారు.

## ఎఫ్) వివాద పరిష్కార యంత్రాంగం

ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల, వ్యక్తుల సమస్యలను, వివాదాలను పరిష్కరించటానికి సహాయ పునరావాస పథకం ప్రణాళికల అమలును పరిశీలించటానికి ప్రాజెక్టు స్థాయిలో ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు అధ్యక్షతన సహాయ పునరావాస కమిటీ ఉంటుంది.

పై కమిటీ నివేదించినా, తమ సమస్య వివాదం పరిష్కారం కాలేదని, లేక తమకు న్యాయం జరగలేదనుకుంటే, బాధిత కుటుంబాలు, వ్యక్తులు, సహాయ పునరావాస కమీషనరు అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన వివాద పరిష్కార యంత్రాంగానికి అప్పీలు చేసుకొనవచ్చు.

## జి) పరిశీలన / పర్యవేక్షణ కమిటీలు

సహాయ పునరావాస పథకాలు / ప్రణాళికలను సక్రమంగా అమలు చేయటానికి ప్రాజెక్టు స్థాయిలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన ప్రాజెక్టు స్థాయి పర్యవేక్షణ కమిటీ; రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక ముఖ్య కార్యదర్శి, ల్యాండ్ రెవెన్యూ ముఖ్య కమీషనరు అధ్యక్షతన, రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ కమిటీ ఉంటుంది.

జాతీయ సహాయ పునరావాస విధానం-2003 ను అమలు చేయడంలో గాత్పన్నమైన విషయాలను దృష్టిలో ఉంచుకొని ఆ విధానాన్ని సమీక్షించడం అవసరమని గుర్తించి, తిరిగి జాతీయ సహాయ పునరావాస విధానం - 2007 జారీ చేయబడింది. రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ రంగ సంస్థలు లేక ఏజెన్సీలు ఇతర భూ సేకరణ అవసరమైన సంస్థలు గాని ఈ విధానంలో పొందుపరచిన సహాయ పునరావాస ప్రయోజనాల కంటే మెరుగైన ప్రయోజనాలు తమ తమ విధానాల్లో, కల్పించుటకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వబడినది. జాతీయ సహాయ పునరావాస విధానం 2007 కూడా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విధానం 2005లో ఈ క్రింది అంశాలకు అదనంగా ఉన్నాయి.

1. భూ స్వామి కాకుండా భూమిని కౌలుకు, లీజుకు మొదలగు పద్ధతుల ద్వారా వ్యవసాయం చేస్తున్న, గ్రామంలో ఇతర ఆస్తులు కలిగి ఉన్నటువంటి వ్యక్తులు / కుటుంబాలను కూడ ప్రాజెక్టు నిర్వాసితులుగా పరిగణించాలి.

2. "అంబుడ్స్‌మెన్" వ్యవస్థను కల్పించటం.

3. "షెడ్యూల్డ్ ఏరియా" ను నిర్వచించటం.

4. సహాయ పునరావాస ప్రణాళికను గ్రామ సభల్లో చర్చించటం; షెడ్యూల్డు ప్రాంతాల్లో పంచాయితీల (షెడ్యూల్డు ప్రాంతాలకు విస్తరణ) చట్టం - 1996 ప్రకారం గ్రామ సభలు, గ్రామ పంచాయితీల్లో చర్చించి ఆమోదం పొందటం.

5. షెడ్యూల్డు ప్రాంతాలలోని నిర్మించే ప్రాజెక్టుల వలన 200లు లేక అంతకంటే ఎక్కువ గిరిజన కుటుంబాలు నిర్వాసితులయినట్లయితే, సంబంధిత గిరిజన సలహా మండలిలో చర్చించటం.

6. నిర్వాసిత వ్యక్తులకు సాంకేతిక, వృత్తిపరమైన నైపుణ్యం కల్పించటానికి వారిలో వ్యాపార దక్షత పెంపొందించటానికి తగిన శిక్షణ ఇవ్వటం.

7. ప్రాజెక్టు స్థాయిని బట్టి, దాని వలన కలిగే లాభనష్టాలను బేరీజు వేయటానికి సాంఘిక ప్రభావ మధింపు నివేదిక, పర్యావరణ ప్రభావ మధింపు నివేదికలను తయారుచేయటం.

8. 200 ల కంటే ఎక్కువ గిరిజన కుటుంబాలు నిర్వాసితులవుతుంటే, వారి కోసం ప్రత్యేక గిరిజనాభివృద్ధి ప్రణాళిక తయారు చేయటం.

9. షెడ్యూల్డు ప్రాంతాల్లో అన్యాక్రాంతమైన గిరిజన భూముల విషయంలో గాన్నటువంటి కేసులను / వ్యాజ్యాలను, భూ సేకరణతో పాటు సత్వరమే పరిష్కరించి, ఆ భూములను గిరిజనులకు స్వాధీనపరచి, సహాయ పునరావాస ప్రయోజనాలు కల్పించటం.

10. అటవీ హక్కులు కోల్పోయే గిరిజనులకు, 5 సంవత్సరాల లోపల, ప్రత్యామ్నాయ వంట చెరకు, పశుమేత మొదలగు ఇతర అటవీ ఫలసాయాన్ని కల్పించటానికి తగిన కార్యక్రమాలను సహాయ పునరావాస పథకంలో పొందుపరచటం.

11. రిజర్వాయర్లలో చేపలు పట్టుకొనే హక్కును గిరిజనులతో బాటు, ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల్లో అట్టి హక్కు కలిగియుండిన ఇతర కులాల వారికి కూడా కల్పించటం.

12. 13-12-2005 నాటికి అంతకు ముందు నుండి అటవీ భూములను తమ స్వాధీనంలో గల గిరిజన కుటుంబాలందరికి, సహాయ పునరావాస ప్రయోజనాలు (స్వాధీనదారులు కేటగిరీలో) కల్పించటం.

13. పశువుల కొట్టం నిర్మాణానికిచ్చే గ్రాంటు రూ. 15,000/-లకు పెంచటం.

***- కె.వి. సుబ్బారెడ్డి,*** *జాయింట్ డైరెక్టర్ (రిటైర్డు), గిరిజన సంక్షేమ శాఖ*

**స్కూలు ముందు మామిడిచెట్టు పక్కనే మట్టి బాటలోంచి బురదలో పూర్తిగా వర్షాన్ని కాయలేని గొడుగుకింద సగం తడిసిపోతూ గబగబా యింటికి వెళ్తోన్న రామచంద్రం మేష్టార్ని చూసి ప్రైమరీ హెల్త్ సెంటర్ అరుగుమీద నుంచున్న పరబ్రహ్మం పలకరించాడు – "వర్షంలో తడిసి ఏం వెళ్తారు మేష్టారూ. కాస్సేపు యిలా వచ్చి కూచోండి, తగ్గాక వెళ్ళుదురుగాని" అని.**

పరబ్రహ్మానికి మేష్టారి ఉబ్బసం జబ్బు గురించి తెలుసు. అందుకే ఆయన మేష్టార్ని పిలిచాడు. కాని రామచంద్రం మేష్టారికి ఆగాలనిపించలేదు. ఇంటికి వెళ్ళి యీ వార్త కాస్తా భార్య చెవిన వెయ్యాలి. తల్లికి కూడా వుత్తరం రాసిపడేయాలి. అందుకే ఆయన "లేదులెండి, కాస్త పనుంది. వర్షం తగ్గాక మళ్ళీ తీరిగ్గా మీతో మాట్లాడతాను. ఓ విశేషం వుంది" అంటూ ఆగకుండానే కదిలిపోయాడు.

రామచంద్రం మేష్టారు 'ఓ విశేషం వుంది' అని అన్న మాట ఆ పక్కనే అవతలి వైపున వున్న పంచాయితీ ఆఫీసులో యీ వర్షాన్ని గురించే ముగ్గురు నలుగురితో మాట్లాడుకుంటున్న సర్పంచ్ చెవిని పడింది. ఆయన కుతూహలంగా చూసి –

"ఏమిటి పంతులుగారూ విశేషాలు. వర్షంలో ఎక్కడికి… రండి, కాస్సేపు కూచుని వెళ్ళుదురుగాని" అన్నాడు. తనే లేచి, ఆ కుర్చీలో కూచోమని తను వేరే కుర్చీ తెప్పించుకున్నాడు.

రామచంద్రం మేష్టారికి వెళ్ళక తప్పలేదు. తనంటే సర్పంచ్‌కి చాలా గౌరవమూ, అభిమానమూనూ. ఈ వార్త ఆయన చెవిని కూడా వేయాలి.

రామచంద్రం మేష్టారు కుర్చీలో కూచోలేదు. పంచె బాగా తడిసిపోయింది. అరుగుమీదే నిలబడి, పుస్తకంలోంచి ఓ కాగితం తీసి ఆయన కిచ్చాడు – "ఇది ఇప్పుడే వచ్చిందట, హెడ్‌మాష్టరుగారు పిలిచి యిచ్చారు" అని.

సర్పంచ్ ఆ కాగితం తీసుకుని చదివాడు. పూర్తిగా చదివి "మేష్టారుని వాళ్ళ వూరికి బదిలీ చేశారయ్యా " అన్నాడు పక్కవాళ్ళను ఉద్దేశిస్తూ.

వాళ్ళు కాస్సేపటికిగాని ఆశ్చర్యం నుంచి తేరుకోలేదు.

"అదేమిటి మేష్టారూ! మా వూరిని విడిచిపెట్టి వెళ్ళిపోతారా" అన్నాడు ఒకతను. ఆ కంఠంలో అభిమానం, ఆత్మీయత, వారి కళ్ళల్లో దిగులూ గుర్తించి రామచంద్రం మేష్టారు పులకరించిపోయారు.

"మీకు తెలియని విషయాలు ఏమున్నాయండి సుబ్బయ్యగారూ. మా తల్లి గారికి వార్ధక్యం వచ్చేసింది. చాదస్తం మనిషి. వున్నవూరు విడిచిపెట్టడానికి వొప్పుకోరు. దగ్గరుండి చేసుకుంటేనేగాని ఆ పొలం ముప్ఫయ్ బస్తాలన్నా రాల్చదు కదా. మా అమ్మగారికా – అంత ఓపికలేదు. నేను దగ్గర వుంటే

# ఊరు వీడ్కోలు చెప్పింది

## – శీలా వీర్రాజు



ఆమెకు ఆ తిప్పలన్నీ వుండవు. ఈ వయసులో ఆమెకింత సేవచేసే అదృష్టం కూడా కలుగుతుంది."

సర్పంచ్ ఉత్సాహంగా ఏమీ మాట్లాడలేకపోయాడు. అతనికి చాలా దిగులుగా వుంది. ఈ వూరికి వచ్చి పిల్లలకి యింత చదువు చెప్పడమేకాకుండా, యిక్కడి విషయాల్లో కల్పించుకుని ఎన్నో సత్కార్యాలు జరిపించి, వూళ్ళో చిన్నాపెద్దా అని లేకుండా అందరికీ తలలో నాలుకలా మెలిగి ఎంతో కొంత ఉపకారం చేసిన రామచంద్రం గారిని వదులుకోవడం చాలా దిగులుగా వుంది. ఆయన పట్టుదల వల్లే స్కూలుకి పక్కాబిల్డింగ్, వూరుకి ఎలక్ట్రిసిటీ, ప్రైమరీ హెల్త్ సెంటరూ వచ్చాయి. కుర్రాళ్ళు పనీపాటాలేక చెరువుగట్టునా, గుళ్ళోనూ పేకాడుతూ కూచోకుండా ఏడాది పొడుగునా గుళ్ళో ఉత్సవాలనీ, నాటకాలనీ, భజన్లనీ ఏర్పాటు చేశారు. పెద్దాళ్ళకు రాత్రిళ్ళు చదువుచెప్పి, యీనాటికి తమంత తాము ఓ వుత్తరంముక్క రాసుకోగలిగేటట్టూ, ఓ పేపరుని కూడబలుక్కుని చదివేట్టూ చేశారు.

ఎవరికి ఏ ఆపద వచ్చినా, ఎవరింట్లో ఏ శుభకార్యం జరిగినా ఆయన అక్కడ హాజరై తనకు తోచిన సహాయం చేశారు. అలాటి మనిషి యీవూరు విడిచి వెళ్ళిపోతాడంటే సర్పంచికీ, అక్కడ కూచున్న ముగ్గురు నలుగురికీ దిగులుగా వుంది. ఆ దిగులువల్లే సర్పంచ్ ఉత్సాహంగా ఏమీ మాట్లాడలేకపోయాడు.


ఆ మౌనాన్ని రామచంద్రం మేష్టారు అర్థం చేసుకున్నారు. అందుకే ఆయన "నాకు మాత్రం యీ వూరుని విడిచిపెట్టాలని వుందంటండీ. తప్పని పరిస్థితి. హెడ్‌మాస్టరుగారు పిలిచి యీ కాగితం యిచ్చాక స్వగ్రామానికి బదిలీ అయి వెళ్తున్నానన్న ఆనందం కన్నా యీ వూరిని విడిచి వెళ్ళిపోవలసి వస్తోందే అన్న బాధే ఎక్కువ కలిగింది. వచ్చిన కొత్తలో కనిపించినవాళ్ళనల్లా కాళ్ళు పట్టుకున్నాను బదిలీ చేయించమని. ఇన్నాళ్ళకి అయాచితంగానే యిది జరిగింది. నిజానికి యీ వూరుని విడిచిపెట్టెళ్ళినా మనసంతా యిక్కడే వుంటుంది" అన్నారు.

వర్షం తెరిపిచ్చాక వాళ్ళ మంచితనాన్నే గుర్తు చేసుకుంటూ యింటికి చేరుకున్నారు.

గుమ్మంలో అడుగుపెడుతూనే భార్యను కేకేశారు ఆయన. ఆవిడ యింట్లోనే వుంటే "ఇదిగో వచ్చె" అనేది. అలాంటి శబ్దమేదీ రాకపోతే ఆయన ఉత్సాహమంతా ఎగిరిపోయింది. బహుశా ఏ పొరుగింటికో వెళ్ళిందేమో. కబుర్లలో పడితే ఇప్పుడప్పుడే తెములుతుందా!

పెద్ద కూతురు మాత్రం కావిడి పెట్టెమీద కూచుని గోళ్ళనీ, గోళ్ళతోపాటు వేళ్ళనీ కొరుక్కుంటోంది. వీధిలో ఆడుకొంటోన్న చిన్నకూతురూ, కొడుకూ ఇంట్లోకి వచ్చారు. "అమ్మ రమణమూర్తి గారింటికి వెళ్ళింది నాన్నా. అత్తయ్యకి నొప్పులొచ్చాయని యిప్పుడే వచ్చి తీసుకెళ్ళారు" అంది చిన్నకూతురు. తల్లిని పిలుచుకురావడానికని తమ్ముణ్ణి వెంటబెట్టుకుని వెళ్ళింది.

రామచంద్రం మేష్టారు ఎంత ఉత్సాహంతో, ఎంత హడావుడిగా వచ్చారో అంతగానూ నీరుగారిపోయారు. ఇప్పుడప్పుడే భార్య వచ్చే సూచనలేదు. ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో మిడ్‌వైఫ్ వుందికదా తీసుకెళ్ళకూడదా అనుకున్నారు. తన మనసులోని ఆనందాన్ని రెండుగంటలపాటు అణచిపెట్టుకోవాలంటే చికాగ్గానే వుంది ఆయనకి.




తడి బట్టలు మార్చుకుని కుర్చీలో కూలబడి పుస్తకంలో వుంచిన కాగితం తీసి మళ్ళీ ఓసారి చదువుకున్నారు. ఆ కాగితంలోంచి తల పైకెత్తేసరికి, పెద్దకూతురు కావిడి పెట్టెమీద కూచునివున్నదల్లా కాళ్ళతో పెట్టెను కొడుతూ శబ్దం చేస్తూ తండ్రి ముఖంవంకే చూసి పళ్ళన్నీ కనిపించేలా నవ్వుతోంది.

"ఇలా రామ్మా" అని పిలిచారు తల వూపి.

కాని ఆ అమ్మాయి రాలేదు. చూసిచూసి పెట్టె దిగి దొడ్లోకి వెళ్ళిపోయింది. చూరునించి ధారగా కారుతోన్న నీళ్ళు దోసిట్లోకి పట్టి దబ్బున పాదాలమీద పడేసుకుంటూ తనలో తనే నవ్వుకుంటోంది. రామచంద్రం మాష్టారు లేచివెళ్ళి ఆ అమ్మాయిని లోపలికి తీసుకొచ్చి కూచోపెట్టి "నానమ్మ దగ్గరికి వెళ్దాం వస్తావే" అన్నారు. తన తల్లి ఫోటో తీసి చూపించి సంజ్ఞలు చేసి, నువ్వూ నేనూ అంతా వెళ్దాం అన్నట్లుగా చేతులు వూపి చూపించారు.

ఆ పిల్ల నవ్వింది. ఆ ఫోటో తీసుకుని చూస్తూ కూర్చుంది.

బైటకు వెళ్ళిన పిల్లలిద్దరూ వచ్చారు – "అమ్మ ఇప్పుడప్పుడే రాదట నాన్నా, ఆలస్యమౌతుందట" అని.

వాళ్ళిద్దరికీ ట్రాన్స్‌ఫర్ విషయం చెప్పారాయన. ఆ పిల్లల ఆనందానికి హద్దేలేదు. ఇద్దరూ వెళ్ళి వాళ్ళక్క దగ్గర కూచుని ఒకటే కబుర్లు. వాళ్ళ ఆర్భాటం చూసి ఆ పిల్ల కూడా ఊరికే చేతులు ఊపేస్తోంది. ఏమిటేమిటో మాట్లాడేస్తోంది.

ఆ పెద్దదానికి వాళ్ళ నాయనమ్మ దగ్గర చేరిక ఎక్కువ. అదంటే ఆమెకు వల్లమాలిన అభిమానం. 'ఆ వెర్రిపిల్లని పెట్టుకుని పరాయివూళ్ళో ఏం వేగ్గలడో ఏమో. అంతోటి మేష్టరుగిరీకి వున్నవూరు వొదులుకొని వెళ్ళిపోవాలా. ప్రయివేట్లు చెప్పకుంటే చాలదా" అనేది.

అప్పటికే పెద్దమ్మాయికి పదేళ్ళు. ఆ పిల్ల వెర్రిది. చిన్నప్పుడు నాలుగో యేట వరకూ మాటలు రాకపోతే చెవుడుందేమో మూగపిల్ల అయిపోయింది గాబోలనుకున్నారే గాని వెర్రిపిల్ల అవుతుందనుకోలేదు. తర్వాత తర్వాత తెలిసింది. పిచ్చిపిచ్చి చేష్టలు చూసి కుళ్ళికుళ్ళి ఏడ్చారు తల్లిదండ్రులు. ఇంటా వంటా యిరువైపులా ఇటువంటిది ఎవరికీ లేదు. కడుపున కన్నందుకు

అలాగే పెంచుకొచ్చారు. వాళ్ళ నాయనమ్మే ఆ పిల్లను ఎత్తుకుని తిప్పింది. పక్కపిల్లల్ని కొట్టినా, ఇంట్లో సామాను నేలకేసి కొట్టినా, పిచ్చిపిచ్చి పనులతో వేధించినా విసుక్కోకుండా కడుపులో పెట్టుకొని పెంచుకొచ్చింది.

అలాటి పిచ్చిపిల్లతో పరాయిచోట కొడుకు ఎన్ని కష్టాలు పడ్తాడో అని మొదట్లో వెళ్ళొద్దంది. "ఇల్లూ, పొలమూ ఎలాగూ వున్నాయి. వూళ్ళోనే వుండి ప్రయివేట్లు చెప్పుకోగూడదా" అంది. కొడుకు వొప్పుకోలేదు. "ఏడాది పని చేసి ట్రాన్స్‌ఫర్‌కి పెట్టుకుని మళ్ళీ వచ్చేయనూ" అన్నారు రామచంద్రం మాష్టారు. అయితే వెళ్ళిన ఆరేళ్ళకుగాని ట్రాన్స్‌ఫర్ చేయించుకోలేకపోయారు. అదీ, ఆయన ప్రయత్నం లేకుండానే జరిగింది. మొదట్లో అన్నివిధాలా ప్రయత్నించి, చివరికి ఆ వూరికి అలవాటుపడిపోయి మూడేళ్ళుగా ఆ విషయం మర్చిపోయారు. ఇటీవల తల్లి ఆరోగ్యం కూడా అంతంత మాత్రంగానే వుండి మాటి మాటికీ ఉత్తరాలు రాస్తోంది. ఆవిడ రాయడమైతే రాస్తోందిగాని ఆయన మాత్రం మొదట్లోలా అంతగా పట్టించుకోలేదు. ఈ ఆరేళ్ళలోనూ యీ వూరితో ఆయనకు విడదీయలేని అనుబంధం ఏర్పడిపోయింది. అందుకే ఆయన అశ్రద్ధ చేస్తూనే వచ్చారు. చివరకు ఆయన ప్రయత్నం లేకుండానే ఈ ట్రాన్స్‌ఫర్ వచ్చింది!

రమణమూర్తి గారింటినించి భార్య వచ్చేసరికి బాగా పొద్దుపోయింది. ఈ వార్త వినగానే చాలా సంతోషించింది. అత్తగారెప్పుడూ ఆవిడని కోడరికం పెట్టలేదు. కన్నకూతురిలా చూసుకున్నారు. పైగా ఆవిడ పుట్టినిల్లు అక్కడికి బాగా దగ్గర. వీటన్నింటికీతోడు, మరీ యింత పల్లెటూరు కాదది. వూళ్ళో కుళాయిలు వున్నాయి. విశాలమైన యిల్లు. కూరగాయలు కావాలంటే సంత రోజు వరకూ ఆగక్కరలేదు. దుకాణాలున్నాయి. రోగాలొస్తే మందూ మాకూ తెచ్చుకోవడానికి యిద్దరు ముగ్గురు పెద్ద డాక్టర్లే వున్నారు. చూడ్డానికి చిన్నవిగా కనిపించినా యిలాంటి సౌకర్యాలు చాలా వున్నాయి అక్కడ.

ఈ వూరొచ్చాక మొదట్లో ఆమెకు కాస్త యిబ్బందిగానే అనిపించింది. తర్వాత మెల్లగా అలవాటు పడిపోయింది. మళ్ళీ యిన్నాళ్లకు అటు వెళ్ళిపోవడం ఆమెకు చాలా సంతోషంగా వుంది. అక్కడికి వెళ్ళిపోతే పెద్దదాని బాధకూడా కాస్తా తప్పుతుంది. అత్తగారు వుంటారు. ఆవిడ చూసుకుంటుంది. సాధారణంగా ఆ పిల్ల బైటికి ఎక్కడికీ వెళ్ళదు. ఎప్పుడైనా వెళ్తే గుళ్ళోకి వెళ్తుంది. అక్కడే ఏ మండపం మీదో, ఏ నూరువరహాల చెట్టుకిందో కాస్సేపు కూచుని వచ్చేస్తుంది. ఎవరైనా ప్రసాదం యిచ్చినా పుచ్చుకోదు. అల్లరి పెట్టకుండా బుద్ధిగా యింట్లోనే ఏమూలో పడివుంటుంది. ఎటొచ్చీ అప్పుడప్పుడు కాస్త తిక్కరేగి చేతికి అందుబాటులో ఏదుంటే అది పుచ్చుకుని నేలకేసి కొడ్తుంది. లేదా మీదకి విసిరేస్తుంది. అలాంటప్పుడే కాస్త కనిపెట్టుకుని వుండాలి. అత్తగారు దగ్గరుంటే ఆ బాధ వుండదు. ఈయనకి కూడా ఆ వూరెళ్తే మంచి డాక్టరుతో ఉబ్బసానికి మందిప్పించవచ్చు. తనకీ యీ మధ్య వొంట్లో నీరసంగా వుంటోంది. ఒకసారి పరీక్ష చేయించుకోవచ్చు. అందుకే ఆమెకు యీ వూరు విడిచి వెళ్ళిపోతున్నందుకు ఎంతమాత్రం బాధ కలగలేదు.


రామచంద్రం మాష్టారు భోజనం అయ్యాక ఉత్తరం మాట గుర్తుకొచ్చి తల్లికి తన ట్రాన్స్‌ఫర్ గురించి ఉత్తరం రాద్దామని కూచున్నారు. ఇలా కూచున్నారో లేదో అంతలోకి అయిదారుగురు హడావుడిగావచ్చి "ఏమండి పంతులుగారూ! మీ వూరికి బదిలీ అయ్యారట, నిజమేనా" అంటూ అడిగారు.

వాళ్ళని కూచోబెట్టి తాపీగా తన విషయం వివరించి చెప్పారు మేష్టారు. అది వాళ్ళకి తెలీని సంగతేమీ కాదు. మేష్టారు, వారి స్వగ్రామంలో వుండడం ఎంత అవసరమో వాళ్ళకి తెలుసు. అయినా ఈ ఊరు విడిచి మేష్టారు వెళ్ళిపోవడానికి వారు వొప్పుకోవడం లేదు.

వాళ్ళతో మాట్లాడుతుండగానే మరో యిద్దరు వచ్చారు. వాళ్ళకీ ఆ వార్త తెలిసిందట. నిజమో కాదో తెలుసుకుందామని వచ్చారట.


రాత్రి చాలా సేపటివరకు మాట్లాడుతూ కూచుండిపోయారు. వాళ్ళందరూ వెళ్ళిపోయాక మేష్టారు పడుకున్నారుగాని నిద్రపట్టలేదు. ఆయన కళ్ళముందంతా ఆ ఊరూ, ఆ ఊళ్ళో మనుషులూ, వాళ్ళు చూపించే అభిమానం, ఆ ఊరుకి తను చేసి పెట్టిన పనులూ, ఆ ఊరివాళ్ళ కృతజ్ఞతా, అమాయకమైన చూపుల్తో "మేష్టారండీ... మేష్టారండీ" అంటూ అభిమానాన్ని చూపించే బళ్ళో పిల్లలూ – యీ దృశ్యాలే కనిపించాయి. సరిగా నిద్రపోకుండానే ఆ రాత్రి ఆయనకు తెల్లారిపోయింది.

పొద్దున్న అరుగుమీద కూచుని దంతధావనం చేసుకొంటుంటే అటువైపుగా వెళ్తూ ముగ్గురు నల్గురు పలకరించి ఆ విషయమే అడిగారు. స్కూల్లో కూడా ఆయన వెళ్ళేసరికే అందరికీ ఆ వార్త తెలిసిపోయింది. పెందరాళే కొడుకూ, కూతురూ స్కూలుకి వెళ్ళిపోయి ఈ వార్త కాస్తా చాటేశారు. "మేష్టారూ మీరు వెళ్ళిపోతున్నారాండీ" అనో, "మీరు యిక్కడే వుండిపోండి మేష్టారూ" అనో, పిల్లలు ఒక్కొక్కరూ వచ్చి అడుగుతుంటే రామచంద్రం మాష్టారుకి ఆ ఊరుని నిజంగానే విడిచిపెట్టాలనిపించడంలేదు. ఆ రోజు క్లాసులో పాఠాలు కూడా సరిగా చెప్పలేదు. హెడ్‌మాష్టరు గారితో "ఆవలెల్లుండి లక్ష్మివారం రిలీవు అవుతానండి" అని చెప్తే, "మీరు వెళ్ళక తప్పదంటారా మేష్టారూ" అని అడిగారు. ఆయనకి రామచంద్రం మేష్టారు పరిస్థితులన్నీ తెలుసు. వెళ్ళొద్దనీ అనలేదు. వెళ్ళిపోతే ఈ



స్కూలు చిన్న బోతుందనీ ఆయనకు తెలీనిది కాదు.

ఆ సాయంకాలం స్కూలు విడిచిపెట్టేవేళకు హెడ్‌మాస్టరుగారు రామచంద్రం మేష్టారుని తన రూముకి పిలిపించుకుని "మేష్టారూ! మన స్టాఫ్ వాళ్ళు మీకు పార్టీ యివ్వాలనుకుంటున్నారండి. పిల్లలు మీటింగు పెడ్దాం అంటున్నారు. ఎల్లుండి మళ్ళీ మీకు తీరిక వుండదేమో. సర్పంచ్‌గారు ఆ రోజు పార్టీ ఏర్పాటు చేస్తున్నట్టు మధ్యాహ్నమే చెప్పారు. అందుకు మేము రేపు సాయకాలం పెట్టుకున్నాం" అని చెప్పారు.




ఎందుకండీ ఈ ఆర్భాటమంతా అంటే వొప్పుకోలేదు.

ఇంటికొచ్చి ఆ విషయం భార్యతో చెప్పారు. "నిజమేనండి, ఇంతమంచి వూరుని విడిచిపెట్టాలంటే దిగులుగానే వుంది" అంది ఆమె.

రాత్రి తొందరగానే భోంచేసి ప్రైమరీ హెల్త్ సెంటరు కాంపౌండరు పరబ్రహ్మానికీ, గుళ్ళో పూజారి సుదర్శనాచార్యులవారికీ, అప్పడాల కొట్టు చంద్రయ్యకూ, యింకా అయిదారుగురు తెలిసి వారికీ తన ట్రాన్స్‌ఫర్ వార్త చెప్పివచ్చారు. ఇంటికి వచ్చేసరికి అరుగుమీద సర్పంచ్, పంచాయితీ మెంబర్లూ కూచుని కబుర్లు చెప్పుకుంటున్నారు.


తన గురించి అంతమంది తరలివచ్చి ఎదురుచూస్తూ కూచోడం చూసి చాలా తప్పు చేసినట్టు క్షమాపణలు చెప్పుకున్నారు రామచంద్రం మేష్టారు.

"ఫరవాలేదు. దానికేంలెండి. ఏమీలేదు – ఎల్లుండి పంచాయతీ ఆఫీసు ఆవరణలో చిన్న మీటింగు ఒకటి ఏర్పాటు చేద్దామనుకుంటున్నాం. మా సభ్యులు పార్టీ కూడా ఏర్పాటు చేస్తున్నారు... అబ్బే అదేం కుదరదు, వొప్పుకోవలసిందే. మీకు మా ఊరు చాలా ఋణపడివుంది పంతులుగారూ. మీరు వెళ్ళిపోవడం చాలా లోటు ఏదో మా కృతజ్ఞత తెలుపుకుందామని. అంతే, మరేంలేదు"

రామచంద్రం మేష్టారు ఏదో అందామనుకున్నారుగాని సభ్యులంతా తలా ఒకమాట చెప్పి, ఆయన్ని మరోమాట మాట్లాడనీయలేదు. మర్నాడు మధ్యాహ్నంనించి స్కూల్లో క్లాస్లులేం జరగలేదు. తోటి టీచర్లంతా చిన్న పార్టీ యిచ్చాక ప్రేయర్ హాల్లో మీటింగు జరిగింది. హెడ్ మాస్టరుగారు అధ్యక్షత వహించారు. కొందరు ఉపాధ్యాయులూ, పిల్లలూ రామచంద్రం మేష్టార్ని గురించి మాట్లాడారు. పిల్లలు గుర్తుగా మేష్టారుకి ఒక ఖరీదైన పెన్ను బహూకరించారు. మేష్టారు కృతజ్ఞతలు చెప్పుకొనేప్పుడు ఆయన కళ్ళు చెమ్మగిల్లాయి. ఆయన కంఠం బొంగురుపోయింది. ఎక్కువసేపు మాట్లాడలేకపోయారు.


మర్నాడు పంచాయతీ ఆఫీసు ఆవరణలో జరిగిన సభలో కూడా ఆయన ఎక్కువసేపు మాట్లాడలేదు.

"...పంతులుగారిలాంటివారిని చాలా అరుదుగా చూస్తాం. ఆయన మన ఊరుకి చేసిన సేవను ఎవరూ మర్చిపోలేరు. ఈ ఊరుని ఎన్నో రకాలుగా బాగుచేసిన మహానుభావుడాయన. అలాటి వారికి ఎలా మన కృతజ్ఞత తెలుపుకోవాలో కూడా నాకు తెలీయకుండా వుంది" అన్నాడు సర్పంచ్ పెద్దకొడుకు యిరవైయేళ్ళవాడు ఆ ఊరి యువకమండలి తరపున గాంధీగారి బొమ్మ ప్లాస్టర్ ఆఫ్ పేరిస్‌ది ప్రజంటు చేశాడు. ఊళ్ళో పెద్దల నుకునేవాళ్ళు పదిమందీ వచ్చి మాట్లాడారు.




రామచంద్రం మేష్టారు కండువాతో కళ్ళు తుడుచుకున్నారు. చాలా విషయాలు మాట్లాడుదామని లేచి నుంచుని మాటిమాటికీ కంఠం బొంగురుపోయి ప్రసంగం విరిగిపోతుండడం వల్ల ముందుకి పోలేక "... ఇంత మంచి ఊరునీ, ఇంత మంచి మనుషుల్నీ విడిచి వెళ్ళిపోవాలంటే నాకు బాధగా వుంది. ఈ ఊరుని నేనెప్పటికీ మర్చిపోలేను. మీ కందరికి నా నమస్కారం" అంటూ మధ్యలోనే ముగించేసి కూచుండిపోయారు. కండువాతో కళ్ళద్దాల్ని తుడుచుకున్నారు. అలానే కళ్ళను కూడా.

ఆ రాత్రి ఆయనగాని, ఆయన భార్యగాని నిద్రపోలేదు.




వూరి కబుర్లు చెప్పుకుంటూ మేలుకునే గడిపారు. ఒక సమయంలో "పోనీ, ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ కేన్సిల్ చేయించుకుని యిక్కడే వుండిపోదామంటావా?" అని కూడా భార్యని అడిగారాయన. ఆమె "ఇంకా నయం రాత్రి మీటింగులో నోరుజారి యీ మాట అన్నారు కాదు" అని భర్తని మెల్లగా మందలించింది.

ఉదయం స్కూలు పిల్లలు వచ్చి సామాన్లు మూటలు కట్టేశారు. రామచంద్రంమేష్టారు స్కూలుకు వెళ్ళి ఛార్జీ వప్పజెప్పి ఊళ్ళో తెలిసిన వాళ్ళందరికీ చెప్పి వచ్చేసరికి పన్నెండయ్యింది. హడావుడిగా ఏదో యింత తిని ఒంటి గంటకి బస్‌స్టాండుకి చేరుకున్నారు. వారిని సాగనంపడానికి ఊరు ఊరుంతా అక్కడే వున్నట్టుగా వుంది. స్కూలు నించి పిల్లలూ, మేష్టార్లూ వచ్చారు. సర్పంచ్‌తో సహా ఊరి పెద్దలంతా అక్కడే వున్నారు.

బస్సు వచ్చాక వాళ్ళే గబగబా సామానంతా పైకి ఎక్కించేశారు. మేష్టారి కుటుంబం లోపల సుఖంగా కూచోడానికి బస్సులో వాళ్ళని ఆర్భాటంచేసి విశాలంగా జాగాచేసి కూచోబెట్టారు. బస్సు కదిలినప్పుడు చేతులు జోడించిన మేష్టారుతో "మర్చిపోకండి మేష్టారుగారూ! ఎప్పుడైనా వస్తూ వుండండి" అంటూ అంతా ప్రతి నమస్కారం చేశారు.

బస్సులో కూచుని ఆలోచిస్తూన్న మేష్టారుకి ఈ అనుభవం తన జీవితంలో మర్చిపోలేనిదనిపించింది. ఇంతమంది యిలా తన మీద అభిమానం చూపించడం తన జీవితంలో యింతకు ముందెప్పుడూ ఎదురుపడలేదు. ఇంత మంచి మనుషుల్నీ, ఇంత మంచి ఊరునీ వదులుకొని వెళ్ళిపోయి తను పొరపాటు పనే చేస్తున్నానేమో అని కూడా అనుకున్నారాయన.

చెట్లమధ్య ఊరు మాయమై మరిక కనిపించడం మానేసే వరకు మాటిమాటికీ వెనక్కు తిరిగి చూస్తూనే వున్నారు.

ఆయన భార్య కూడా యించుమించు అదే స్థితిలో వుంది. పిల్లల మాట మరిక చెప్పనే అక్కరలేదు, దిగులుగా కూచుని కళ్ళల్లో నీళ్ళు నింపుకున్నారు. వెర్రిపిల్ల కూడా బస్సులో ఎక్కానన్న ఉత్సాహం ఏ మాత్రం లేకుండా దగ్గరగా ముడుచుకుపోయి దిగులుగా కూచుంది.

మూడున్నర గంటలు ఎలా ప్రయాణం చేసారో వాళ్ళెవరికీ గుర్తులేదు. మనసంతా అక్కడే ఆ విడిచివచ్చేసిన వూళ్ళనే వుంది. స్వగ్రామంలో అడుగుపెట్టాక స్వంత యిల్లు కనిపించాక, యింట్లో తల్లిని చూశాక మనసు కాస్త కుదుటపడింది. స్వంత వూరు చేరుకున్న సంతోషం మెల్లమెల్లగా ఆయన్నీ ఆవరించింది.

రామచంద్రం మేష్టారు ఆ వూరును గురించీ, ఆ ఊళ్ళో మనుషుల మంచితనం గురించీ చాలామందికి గొప్పగా చెప్పుకున్నారు. స్కూలు పిల్లలతో కూడా "అక్కడి బళ్ళో పిల్లలు చాలా మంచి వాళ్ళర్రా, శ్రద్ధగా చదువుకుంటారు. మేష్టర్లంటే భయభక్తులు చూపుతారు. అల్లరి చేయరు" అంటూ నీతి వాక్యాలు బోధించినట్టు మూడు నాలుగుసార్లు చెప్పారు.

రామచంద్రం మేష్టారు వచ్చి పదిహేను రోజులు పైనే అయినా యింకా ఆ వూరు మాటిమాటికీ ఆయనకు గుర్తుకొస్తూనే వుంది. వచ్చిన అయిదు రోజులకు ఆ వూరి సర్పంచ్‌కు ఉత్తరం రాశారు. ఇంకా సమాధానం రాలేదు. మధ్యాహ్నం స్కూలు నుంచి భోజనానికని యింటికి వచ్చినప్పుడు "ఉత్తరాలు ఏమన్నా వచ్చాయా?" అని అడిగితే భార్య కాస్త ఎగతాళిగానే మాట్లాడింది.

"పోస్ట్‌మాన్ యింకా రాలేదు. అవునుగానీ, వూరొదిలి వచ్చినా మనసంతా అక్కడే వుంది మీకు. ఉత్తరం రాలేదని బెంగెట్టుకున్నార్లే వుంది. చూస్తుంటే రేపు కూడా ఉత్తరం రాకపోతే ఎల్లుండి ఆ వూరు వెళ్ళొచ్చేట్టే వున్నారు" అంది

"అవును సుమా! ఒకసారి వెళ్ళొస్తే బావుండును" అన్నారాయన తనలో తనే అనుకుంటున్నట్టు. స్కూలుకి వెళ్ళిపోతూ "బహుశా ఉత్తరం వస్తుందేమోలే స్కూల్లో యివ్వమని చెప్పు" అని చెప్పి వెళ్ళిపోయారు.

రామచంద్రం మేష్టారు స్కూలు విడిచిపెట్టే వేళవరకూ ఉత్తరం గురించి చూశారు గాని రాలేదు. ఒకవేళ యింట్లో పడేసి వెళ్ళిపోయాడేమో పోస్ట్‌మేన్ అనుకుంటూ హడావుడిగా యింటికొచ్చిన రామచంద్రం మేష్టారుకి యింట్లో పరిస్థితి చూసేసరికి ఆశ్చర్యం వేసింది. ఇంట్లో ఓ మూల తల్లీ, మరోమూల భార్యా శోకాలు పెడ్తున్నారు. పిల్లలు ముగ్గురూ బిక్క మొఖాలు వేసుక్కూచున్నారు.

కొడుకును చూసి ముసలితల్లి కంఠం మరికాస్త పెద్దది చేసింది.

"ఏమైంది?" అన్నట్టు చూశారు రామచంద్రం మేష్టారు.

ఆవిడ శోకాలు తీయడమేతప్ప ఏమీ చెప్పలేదు.

"ఏమైందే. చెప్పి, ఆ తర్వాత తీరిగ్గా ఏడవండి" అంటూ విసుక్కున్నారు భార్యను చూసి.

భార్య ముక్కు చీదుకుని ఏడుస్తూనే "ఇంకా ఏం జరగాలి, జరగాల్సినదంతా జరిగింది. మంచి వూరు మంచి వూరని వేళ్ళాడేరు. ఇదేనా మంచి. అభమూ శుభమూ ఎరగని ఆ ఎర్రిదాని బతుకు బుగ్గిపాలు చేశారుకదా. ఒంట్లో నలతగా వుంటే ఏమిటోనని యిందాక డాక్టరు దగ్గరకి తీసుకెళ్తే తెలిసింది. దాన్ని చూస్తేనే కడుపు తరుక్కుపోతుందే. అలాటిదాని బతుకు పాడుచేయడానికి ఏ రాక్షసుడికి చేతులొచ్చాయో. ఎర్రిదన్న జాలైనాలేకుండా దాని జీవితాన్నిలా –" ఆమె ఇక మాట్లాడలేక గొల్లుమంది.

రామచంద్రం మేష్టారు రాయిలా ఆ గదిలో నిలుచుండిపోయారు.

☆

# రాష్ట్రంలో గణనీయంగా పెరిగిన ఆహారధాన్యాల ఉత్పత్తి

**మంచి సాగుభూమి, జలవనరులు పుష్కలంగా వున్న ఆంధ్రప్రదేశ్‌లో 72 శాతం ప్రజలు పల్లె సీమల్లో నివసిస్తూ వ్యవసాయం- దాని అనుబంధ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. రాష్ట్ర భూగోళిక విస్తీర్ణం 275.04 లక్షల హెక్టార్లలో 62.10 లక్షల హెక్టార్ల విస్తీర్ణం (22.6 శాతం) అటవీ భూమి. మొత్తం సాగుభూమి 1.36 కోట్ల హెక్టార్లు కాగా ,అందులో 74 లక్షల హెక్టార్లలో ఆహారధాన్యాలను పండిస్తున్నారు. ఇందులో 43 లక్షల హెక్టార్లలో ఆహారధాన్యాలకు సాగునీరు సదుపాయం వుంది. ఆహారధాన్యాలలో తృణ-చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు మిళితమై వుంటాయి. తృణ ధాన్యాలలో వరి ప్రధానమైంది.**

పప్పుధాన్యాలలో కంది, పెసర, మినుము, శనగ పంటలు ముఖ్యమైనవి. నిత్యజీవితంలో ఈ ఆహారధాన్యాలు విరివిగా వాడుతూ వుంటారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా రూపుదిద్దాలనే ధృఢ సంకల్పంతో నీటి పారుదల రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి, చాలాకాలంగా పెండింగ్‌లో వున్న నీటిపారుదల ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలన్న సంకల్పంతో 'జలయజ్ఞం' అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి ఇప్పటికే పన్నెండు ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసింది. మరో పదమూడు ప్రాజెక్టుల నిర్మాణం చివరిదశలో ఉంది.

రాష్ట్రంలో వ్యవసాయరంగంలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా ఆహారధాన్యాల ఉత్పత్తి మొత్తం మీద గణనీయంగా పెరిగింది. సస్యవిప్లవం దిశగా రాష్ట్రం పయనిస్తోందనటంలో ఏ మాత్రం సందేహం లేదు. గత దశాబ్ద కాలంతో చూస్తే రాష్ట్రం మొత్తం మీద ఆహారధాన్యాల కింద ఉన్న విస్తీర్ణం 1999-2000 సంవత్సరంలో 71.40 లక్షల హెక్టార్ల నుంచి 2003-04 సంవత్సరంలో 68.07 లక్షల హెక్టార్లకు తగ్గి 2.9 శాతం వ్యతిరేక వృద్ధి రేటు నమోదయ్యింది.

**రాష్ట్రంలో ఆహారధాన్యాల కిందవున్న విస్తీర్ణం, ఉత్పత్తి**

| సంవత్సరం | విస్తీర్ణం (లక్షల హెక్టార్లు) | ఉత్పత్తి (లక్షల మెట్రిక్ టన్నులు) |
|---|---|---|
| 1999-2000 | 71.40 | 136.97 |
| 2000-01 | 76.73 | 160.27 |
| 2001-02 | 70.56 | 148.36 |
| 2002-03 | 62.89 | 106.56 |
| 2003-04 | 68.07 | 136.97 |
| 2004-05 | 62.66 | 133.94 |
| 2005-06 | 71.68 | 169.50 |
| 2006-07 | 72.74 | 162.29 |
| 2007-08 | 73.87 | 198.17 |
| 2008-09 | 74.30 | 204.04 |

కాగా 2004-05 సంవత్సరంలో మొత్తం ఆహారధాన్యాల క్రింద ఉన్న విస్తీర్ణం 62.66 లక్షల హెక్టార్లకు తగ్గినా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల విస్తీర్ణం క్రమక్రమంగా పెరుగుతూ 2008-09 సంవత్సరంలో 74.30 లక్షల హెక్టార్లకు పెరగటమే కాక, ఈ ఐదు సంవత్సరాల కాలంలో మొత్తం మీద 3.8 శాతం కాంపౌడ్ అభివృద్ధి రేటు నమోదయ్యింది.

ఇక ఆహార ధాన్యాల ఉత్పత్తి విషయంలో సాగునీటి సౌకర్యం కల్పించడం వల్ల, రైతుచైతన్య యాత్రలు, పొలం బడి లాంటి కార్యక్రమాల నుతగిన సమయంలో నిర్వహించటం వల్ల, సకాలంలో వర్షాలు పుష్కలంగా కురవడం వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి 2008-09 సంవత్సరంలో రికార్డు స్థాయికి చేరుకోవటం గర్వకారణం.

గత దశాబ్ద కాలంతో చూసినట్లయితే 1999-2000 సంవత్సరంలో రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 136.97 లక్షల మెట్రిక్ టన్నులు వుండగా, 2002-03 సంవత్సరంలో 106.56 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గి 2003-04 సంవత్సరంలో తిరిగి 136.97 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగినా ఆహారధాన్యాల ఉత్పత్తిలో 4 శాతం వ్యతిరేక వృద్ధిరేటు నమోదయ్యింది. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని, అన్నదాతగా పేరొందిన రైతన్నకు బాసటగా నిలవడం వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి 2008-09 సంవత్సరంలో కనీవినీ ఎరుగని రీతిలో 204.04 లక్షల మెట్రిక్ టన్నులకు పెరగటమే కాకుండా, ఈ ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో ఆహారధాన్యాల ఉత్పత్తిలో 10.5 శాతం కాంపౌండ్ అభివృద్ధి రేటు నమోదవటం ముదావహం.

గమనించదగ్గ విశేషమేమంటే ఆహారధాన్యాలలో ప్రధాన పంట అయిన వరి విస్తీర్ణంలో 1999-2000 నుండి 2003-04 వరకు గల ఐదు సంవత్సరాల కాలంలో మొత్తం మీద 9.6 శాతం వ్యతిరేక వృద్ధిరేటు నమోదు కాగా, 2004-05 నుండి 2008-09 వరకు గల ఐదు సంవత్సరాల కాలంలో వరి విస్తీర్ణంలో 7.2 శాతం కాంపౌండ్ అభివృద్ధి రేటు నమోదయింది.

వరి ఉత్పత్తిలో కూడా గత కాలంలో 8.4 శాతం వ్యతిరేక వృద్ధి రేటు నమోదు కాగా, 2004-05 నుండి 2008-09 వరకు ఉత్పత్తిలో 9 శాతం కాంపౌండ్ అభివృద్ధి రేటు నమోదయింది.

పై విశ్లేషణ బట్టి గమనిస్తే రాష్ట్రంలో వ్యవసాయరంగంలో ఆహారధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందనటంలో ఏ మాత్రం సందేహం లేదు. సకాలంలో సమర్ధవంతంగా వ్యవసాయ పనులు చేపట్టటానికి పనిముట్లు, యంత్రాలు అవసరం. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయదారులకు చేయూతనిచ్చేందుకు సహకార సాగు పథకాన్ని ప్రవేశపెట్టి రైతులకు ఈ రకమైన సహకార సేద్యంలో గల లాభాలను విపులంగా తెలియచెప్పాలి. అందునా ముఖ్యంగా సన్న, చిన్న కారు రైతులకు సహకార సాగులో పాల్గొనేందుకు ప్రోత్సహించాలి. ఈ చర్యలు చేపట్టటం వలన రాష్ట్రం అతి తొందరలోనే 'హరితాంధ్రప్రదేశ్'గా రూపుదిద్దుకోవడం తథ్యం.

*- జె. శివరామ్*

**భారత రాజ్యాంగం ఆదేశిక సూత్రాలలోని ఆర్టికల్ 46లో 'షెడ్యూలు తెగలు, షెడ్యూలు కులాలు, వెనుకబడిన తరగతుల వారికి విద్యావకాశాలు, ఆర్థిక మెరుగుబాటుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. వారిని సాంఘిక అన్యాయాల నుంచి, ఆర్థిక దోపిడీల నుంచి రక్షించాలి' అని ఆదేశించారు. రాజ్యాంగంలో పొందుపరచిన వివిధ అధికరణల ద్వారా షెడ్యూలు కులాలు, షెడ్యూలు జాతులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించటం జరుగుతోంది.**

విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. అలాగే గ్రామ పంచాయితీ స్థాయి నుంచి, లోక్‌సభ దాకా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకు చెందిన వారికి కొన్ని స్థానాలు ప్రత్యేకిస్తున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న ప్రకారం, ఆయా రాష్ట్రం లేక కేంద్రపాలిత ప్రాంత జనాభాలో షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల జనాభా నిష్పత్తి ప్రకారం స్థానాల సంఖ్య నిర్ణయిస్తాయి. వెనుకబడిన తరగతికి చెందిన వారికి కూడా విద్య, ఉద్యోగరంగాలలో రిజర్వేషన్ అమలు జరుగుతోంది. ఈ అవకాశాలలన్నీ అసలైన వారికే చెందాలి. కాని కొన్ని సందర్భాలలో నకిలీ కుల ధృవీకరణ పత్రాలలో కొంత మంది రిజర్వేషన్ సౌకర్యాన్ని పొందటం మనం గమనిస్తున్నాం. ఇందువల్ల రెండు రకాలైన నష్టాలు ఉన్నాయి-

# నకిలీ కుల ధృవీకరణ పత్రాల జాలీని అరికడదాం !

1.అసలైన వారికి అవకాశం రాకపోవటం; 2. నకిలీ ధృవీకరణ పత్రాలు కలిగినవారే కాక వారి అన్నదమ్ములు, పిల్లలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవటం జరుగుతుంది. ముఖ్యంగా ఈ మధ్యన ఇంజనీరింగ్, మెడికల్, పాలిటెక్నిక్, ఉన్నత విద్యలలో సీట్లు ఎక్కువ కావటం వల్ల నకిలీ కుల ధృవీకరణ పత్రాల బెడద కూడా ఎక్కువయింది. పోలీసు, ఉపాధ్యాయులు, వివిధ శాఖలలోని ఉన్నత ఉద్యోగాల్లో ఈ మధ్యన చాలా భర్తీలు జరిగాయి. మరిన్ని అవకాశాలు వస్తాయి.

ఇదే కాకుండా, షెడ్యూలు జాతులు, షెడ్యూలు తెగలకు చెందిన ఉద్యోగస్తులకు పదోన్నతిలోనూ రిజర్వేషన్‌ను ఈ మధ్య నుంచి అమలు చేస్తున్నారు. దీని వలన నకిలీ కుల ధృవీకరణ పత్రాలు కలిగిన వారు ఇతరుల కంటే తొందరగా పదోన్నతిని సంపాదించే అవకాశం ఉంటుంది. ఆయా కులాలు, తెగలకు చెందిన అసలైన ఉద్యోగస్తులకు పదోన్నతి రాకుండా పోయే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని, ఆంధ్రప్రదేశ్ (షెడ్యూలు జాతులు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతులు) కుల ధృవీకరణ పత్రాల జారీ నిబంధన చట్టం, 1993ను జారీ చేశారు. ఈ చట్టం సెప్టెంబర్ 4, 1993 నాడు భారత రాష్ట్రపతి ఆమోదం పొంది, సెప్టెంబర్ 8, 1993 నాడు ఆంధ్రప్రదేశ్ గెజిట్ (నెంబరు 4, పార్టు 4 -బి -అసాధారణ) లో ప్రచురించడమైనది. ప్రభుత్వ ఉద్యోగాలు, కాలేజీ సీట్లే కాక, ప్రభుత్వం మంజూరు చేస్తున్న అభివృద్ధి పథకాల ప్రయోజనం పొందేందుకు కూడా నకిలీ కుల ధృవీకరణ పత్రాలు ఉపయోగిస్తున్నారని, వీటి నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఈ చట్టంలో పేర్కొన్నారు.

ఈ చట్టంలోని వివరాలు తెలుసుకునేముందు నకిలీ పత్రాలు పొందేందుకు అవకాశాలు తెలుసుకుందాం. మొదటిది, ముఖ్యమైనది ఏమిటంటే మన రాష్ట్రంలో వివిధ కులాల పేర్లు, కొన్ని షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల పేర్లు ఒకేరకంగా ఉంటాయి. అంతేకాకుండా కుల ధృవీకరణ పత్రాలు జారీచేసే అధికారులలో కొంత మందికి సరైన అవగాహన లేకపోవచ్చు. కాని గ్రామ స్థాయిలో మాత్రం ఎవరు ఏ కులానికి చెందిన వారు అనే వివరాలు గ్రామ పెద్దలకు, గ్రామ స్థాయిలో ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు తప్పకుండా తెలుస్తాయి. ఒకే రకంగా ఉండే పేర్లు వల్ల నకిలీ సర్టిఫికెట్లు పొందే అవకాశాలు కొన్ని ఇప్పుడు వివరిస్తా.


మన గ్రామాలలో శైవ భక్తులైన 'జంగం' కులానికి చెందిన వారు ఉంటారు. వారిని జంగం దేవర అని కూడా పిలుస్తారు. శైవ ఆలయాలలో కొన్ని చోట్ల పూజారులుగా కూడా వీరు ఉంటారు. వీరు బి.సి. 'ఎ' తరగతికి చెందుతారు. అయితే షెడ్యూలు కులాల జాబితాలో 'బేడ జంగం' అనే కులం ఉంది. జంగాలకు బేడ జంగం అనే కుల ధృవీకరణ పత్రం ఇవ్వటం చెల్లదు. నకిలీ కుల ధృవీకరణ పత్రాల బెడద షెడ్యూలు తెగలలో చాలా ఎక్కువగా ఉంది.

ఉదాహరణకు, సవర అనబడే గిరిజన జాతి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో ఎక్కువగా ఉంటారు. అయితే, సవరాలు అమ్ముకునే మెండిలేక బండ అనే కులం వారు కులధృవీకరణ పత్రాలు సంపాదించినట్లు తెలుస్తోంది. దాసరిలు చెంచులు గాను, బాల సంతులు కోయలు (లింగధారి) గాను, గుర్రాలకు మాలీష్ చేసే వారు మాలీలు గాను, హైదారాబాదులో నివసించే థోటీ అనబడే పారిశుద్ధ కార్మికులు అదిలాబాదు జిల్లా అడవుల్లో ఉండే తోటి గిరిజన తెగ గాను కుల ధృవీకరణ పత్రాలను పొందుతున్నారని, వాటిని నివారించాలని గిరిజానాభివృద్ధిశాఖ, గిరిజన ఉద్యోగుల సంఘాలు ఎన్నో సందర్భాల్లో తెలిపాయి.

ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంలోని షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల సంక్షేమ శాఖలు కొన్ని వివరణాత్మక ఉత్తర్వులు జారీ చేశారు. దీని ప్రకారం కుల ధృవీకరణ పత్రం జారీ చేసేముందు కొన్ని వివరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆజ్ఞాపించటం జరిగింది. ఆయా వివరాలు ఇలా ఉన్నాయి-

★ కుల ధృవీకరణ పత్రం కోరినవారు ఆ గ్రామంలో పుట్టినవారా, కాదా

అనేది ముందు చూడాలి. అతడు / ఆమె కాని, వారి తల్లితండ్రులు కాని ఆ గ్రామంలో పుట్టినవారై ఉండాలి. ఒక వేళ వారి తల్లిదండ్రులు, పూర్వీకులు ఏ కారణం వల్లనైనా ఆ గ్రామం విడిచి వెళితే, వారి బంధువులు ఆ గ్రామంలో ఉండవచ్చు కదా. వారి దగ్గర వివరాలు సేకరించాలి.




★ అతడు / ఆమె ధృవీకరణ పత్రం అడిగిన కులం, రాష్ట్రపతిచే ఆమోదం పొందిన లిస్టులో ఉందా లేదా అనేది చూడాలి.

★ దరఖాస్తుదారుని తల్లిదండ్రులు ఆ కులానికి చెందిన వారై ఉండాలి.

★ ఇక్కడ తెలుసుకోవలసిన మరో విషయం ఏమిటంటే, రాష్ట్రపతి ఉత్తర్వులో షెడ్యూలు కులాలు కాని, షెడ్యూలు తెగలు కాని ఆయా రాష్ట్రాలకే ప్రత్యేకించి ఇస్తారు. పక్క రాష్ట్రం నుంచి ఇక్కడకు వలస వచ్చిన వారు మన రాష్ట్రంలోని అవకాశాలకు అనర్హులు.

★ కుల ధృవీకరణ పత్రాలు జారీ చేయటానికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వివరణ ప్రకారం హిందూ, సిక్కు మతానికి చెందిన షెడ్యూలు కులాల వారే ఈ ధృవీకరణ పత్రానికి, దాని ద్వారా ఉద్యోగాది అవకాశాలకు అర్హులు, అయితే షెడ్యూలు తెగలు మాత్రం ఏ మతం స్వీకరించినా వారి స్థాయిలో మార్పులేదు.

★ దత్తత స్వీకారం విషయంలో కుల ధృవీకరణ పత్రం జారీ చేసేటపుడు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. వివరాలకు సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించాలి.

★ కులాంతర వివాహాల వల్ల భార్యాభర్తల కులం మారదు. పిల్లలు ఏ కులానికి చెందుతారో నిర్ణయించేందుకు కొన్ని సూచనలు ఉన్నాయి. వివరాలకు సంక్షేమ శాఖ అధికారులను సంప్రదించాలి.

ఆంధ్రప్రదేశ్ (షెడ్యూలు జాతులు, షెడ్యూలు తెగలు, వెనుకబడిన తరగతులు) కుల ధృవీకరణ పత్రాల జారీ నిబంధన చట్టం 1993 అమలకు రూల్సు జి.ఓ.58, సాంఘిక సంక్షేమ శాఖ తేది: 12-05-1997 ద్వారా జారీ చేయబడింది. దీనిలో ముఖ్యంగా గమనించదగినవి -

★ కుల ధృవీకరణ పత్రం కావాలని ఎవరైనా ధరఖాస్తు చేసుకోవచ్చు. కాని ఆ దరఖాస్తుదారుడు ఆ కుల ధృవీకరణ పత్రానికి అర్హుడా, కాదా అనేది విచారించటం చాలా ముఖ్యం.

★ విచారణ సందర్భంలో ధృవీకరణకు కావలసిన పత్రాలు అంటే స్కూలు రికార్డులు, జనన పత్రం, ఓటరులిస్టులో తల్లిదండ్రుల పేర్లు, గ్రామ పంచాయతీల రికార్డులు, జనాభా లెక్కలు, భూమి శిస్తు (భూమి ఉంటే) రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలి.

★ గిరిజనులకు ధృవీకరణ పత్రం ఇచ్చేటప్పుడు మాత్రం, ఆయా తెగల ఆచార వ్యవహారాలు, భాష, వంశవృక్షం లాంటివి కూడా చూడాలి.

★ ధరఖాస్తుదారుడు ఇచ్చిన వివరాలు సరిపోకపోతే మరిన్ని వివరాలు అడగవచ్చు.

★ గ్రామంలో టముకు వేసి, ఎవరికైనా ఈ ధరఖాస్తుపై అభ్యంతరం ఉందేమో తెలుసుకోవాలి. ఆ అభ్యంతరం పరిశీలించాలి.

★ తను ఆయా కులానికి / తెగకు చెందిన వాడినని ఋజువు చేసుకొనవలసిన బాధ్యత దరఖాస్తుదారునిదే.

★ అధికారి తన పరిపాలన పరిధిలోనే కుల ధృవీకరణ పత్రం జారీ చేయాలి.

★ కుల ధృవీకరణ పత్రం జారీ చేసేందుకు అధికారమున్న అధికారి, వివరాలన్నీ పరిశీలించిన తరువాత ఆ పత్రాన్ని జారీ చేయవచ్చు లేదా దరఖాస్తును తిరస్కరించవచ్చు.

★ జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ ఛైర్మన్‌గా ఒక కమిటీ ఉంటుంది. కుల ధృవీకరణ పత్రాలపై ఏవైనా పిర్యాదులు వస్తే ఈ కమిటీలో విచారించి నిర్ణయం తీసుకుంటారు.

★ అలాగే రాష్ట్రస్థాయిలో సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఛైర్మన్‌గా ఒక కమిటీ ఉంటుంది. జిల్లా స్థాయి కమిటీల పనితీరును సమీక్షించడమే గాకుండా తగిన సలహాలను ఈ కమిటీ ఇస్తుంది.

అన్నింటి కంటే ముఖ్యమైన విషయమేమిటంటే నకిలీ కుల ధృవీకరణ ఇచ్చిన అధికారులపైనా, ఆ ధృవీకరణ పత్రం జారీకి సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకోబడతాయి. ఆ ధృవీకరణ పత్రం రద్దు చేయటమేకాకుండా, ఆ ధృవీకరణ పత్రం ద్వారా పొందిన అన్ని లాభాలు రద్దు అవుతాయి. ఉదాహరణకు చదువుకున్న డిగ్రీలు, ఎన్నుకోబడిన సభ్యత్వాలు కూడా రద్దు అవటమే కాక, వారి చదువు గురించి ప్రభుత్వం చేసిన ఖర్చులు (ఉపకార వేతనం లాంటివి) కూడా వసూలు చేయబడతాయి.

ఒకసారి కుల ధృవీకరణ పత్రం ఇచ్చిన తరువాత దానిని రద్దు చేయటం అంత సులభం కాదు. శాసన రీత్యా స్థాపితమైన కార్య విధానం పూర్తి అయ్యేసరికి కొన్ని ఏళ్ళు కూడా పట్టవచ్చు. అందువల్ల వ్యవసాయంలో కలుపు మొక్కలు మొదట్లోనే తీసేసినట్లు, తప్పుడు దరఖాస్తులను ముందరే తిరస్కరించటం మంచిది.

*(కుల ధృవీకరణ పత్రం ఇచ్చే ముందుకాని, ఇంతకు ముందు ఇచ్చిన వాటిపై కాని ఏదైనా ఫిర్యాదు వచ్చినప్పుడు, గ్రామ స్థాయిలో సర్పంచ్, గ్రామ పెద్దల దగ్గర కూడా విచారణ జరుగుతుంది. అందువలన ఈ విషయంపై సర్పంచులకు, ఇతర ప్రతినిధులకు అవగాహన కల్పించటం ఈ వ్యాసం ముఖ్య ఉద్దేశ్యం.)*

**- డా॥వి. ఎన్. వి. కె. శాస్త్రి,**
*కన్సల్టెంట్ మరియు సెంటర్ హెడ్, అపార్డ్*

# మహనీయుల చతురోక్తులు

– పోలాప్రగడ సత్యనారాయణమూర్తి

## కర్కశమైన సర్కస్

కవికే కాదు, ఏ కళాకారునికైనా సౌమ్యతా, నిరాడంబరతా, ప్రచార విముఖతా ఉండడం మంచి లక్షణమే – అయితే, ఆ సౌజన్యతే ఒక్కొక్కప్పుడు అతని పురోభివృద్ధికి ఆటంకం అవుతుంది. అందుకే కొందరు ఆత్మస్తుతి అని తెలిసీ కూడా తమ గురించి తాము చెప్పుకోవలసి వస్తుంది. ప్రత్యర్థులు ఎక్కువగా ఉన్నప్పుడు అది మరీ అవసరం.

కనుకనే వెనుక అడుగూ, సంకోచమూ ఏం లేకుండా శ్రీనాథుల వంటి వారు జీవితాన్నంతా జయధాటితో గడిపి చనిపోయేటప్పుడు కూడా ఎంతో ఆత్మస్థైర్యంతో "దివిజ కవివరు గుండియల్ దిగ్గురనగ అరుగుచున్నాడు శ్రీనాథుడమరపురికి" అని చెప్పుకోగలిగారు.

అటువంటి ఆత్మ విశ్వాసం ఉన్న కవులు శ్రీ తిరుపతి వెంకట కవులు. సంస్కృతాంధ్రాల్లో మేమే ఓడితే "మీసము తీసి మీ పద సమీపమునన్ బడవైచి మొక్కుతాం".

"అష్టావధాన కష్టావలంబనమన్న నల్లేరు బండిపై నడక మాకు" అంటూ, ఆత్మస్తుతి అని సంకోచించకుండా ధైర్యంగా బరిమీద నిలిచి చెప్పారు. ఇందులో ఆత్మ విశ్వాసమే కానీ, అహంకారం లేదు.

ఒక సందర్భంలో, మా శతావధానం ఎలాంటిదంటే, సభ్యుల్ని సంభ్రమాశ్చర్యాలలో ముంచే మానసిక పరిశ్రమతో కూడిన సర్కసు అన్నారు. శతావధానం సర్కసేవిటి! అంటూ ఒక సభ్యుడు ఆక్షేపించబోతే, ఆ జంట కవుల్లో ఒకరైన వెంకట శాస్త్రిగారు, "ఆగు!" అని గర్జించి ఈ పద్యం చెప్పారు.

**తిరుపతి వ్యాఘ్రమై బయలుదేరిన, శిష్యులు గున్న ఏన్గులై**
**వరలగ, దేరగా తగిన వారలు బెబ్బులి పిల్ల నెల్ల మా**
**ర్జురు కపి కుర్కురమ్ములంబుతో పగ వేంకటశాస్త్రి వీరకే**
**సరిగా శతావధా నమను సర్కసు చూపితివమ్మ శంకరీ !**

☆

## పకోడీ పద్యం

వీరేశలింగం, గురజాడలతో తెలుగులో నవ్య యుగం ప్రారంభం అయి, సుమారు ఎనిమిది వందల ఏళ్ళు రాజ్యం ఏలిన తెలుగు పద్యం కనుమరుగైపోతున్న రోజుల్లో, సాహితీలోకంలోకి అడుగుపెట్టి, కింకవీంద్ర ఘటా పంచాననులై, కళా ప్రపూర్ణులై, తమ అష్టావధా శతావధానాలతో ఆంధ్ర దేశాన్ని ఉర్రూతలూగించి, తిరిగి దాదాపు యాభై, అరవయ్యేళ్ళు ఆంధ్రుల హృదయాల్లో పద్యానికి పట్టాభిషేకం గావించిన జంట కవులు శ్రీ తిరుపతి వెంకటకవులు.

ఈ ఇద్దరిలోనూ తిరుపతి శాస్త్రిగారు కొంత సౌమ్యులు, వెంకటశాస్త్రిగారు కాస్త చతురులు.

ఒకమారు వారు అవధానం చేస్తూంటే ఒక పృచ్ఛకుడు లేచి కొంటెతనంతో "మీరు అశువుగా దేనిమీద అయినా పద్యం చెప్తారా?" అన్నాడు.

వెంకటశాస్త్రిగారు వెంటనే "ఓ–పరబ్రహ్మ మొదలు పకోడి వరకు దేనిమీదయినా చెప్తాం" అన్నారు.

"అయితే పకోడి మీద చెప్పండి" అన్నాడు పృచ్ఛకుడు.

*"సెనగపిండి ఉల్లిపాయ చిన్న మిర్పకాయలుం*
*జొనిపి యందునల్లమింత చొనిపి ముద్దచేసియున్*
*అనలతప్తమైన నేతియందువైచి వేచినం*
*జను పకోడి యనెడి పేర చక్కనైన ఖాద్యమై'*

అంటూ వెంకటశాస్త్రిగారు అశువుగా పకోడీ మీద పద్యం చెప్పేసరికి సభాస్థలి అంతా చప్పట్లతో మార్మోగిపోయింది. ☆

## మాటల ఈటెలు సూటిగా తగుల్తాయి

జంకూ, గొంకూ లేకుండా నిజాన్ని నిర్భయంగా చెప్పడం మహామహులకే చెల్లింది. "రాజుల్, మత్తులు వారి సేవ నరకప్రాయంబు" అని ఒక తెలుగు కవి అంటే, "కూళలకిచ్చి యప్పడుపుకూడు భుజించుట కంటే హాళికులైన నేమి" అని గద్దించాడు మరో తెలుగు కవి.

తమని బాధిస్తే, చిన్న చూపు చూస్తే, సరిగా గౌరవించకపోతే, అవతలివాడు ఎంత గొప్పవాడయేది విదిలించి తీరుతాడు ఆత్మగౌరవం వున్న వ్యక్తి. అలాంటి ఆత్మగౌరవం, ఆత్మస్థైర్యం సమృద్ధిగా వున్న మహామహులు తిరుపతి వెంకటకవులు.

నానారాజ సందర్శనం సందర్భంలో వారు ఎన్నో సంస్థానాలకి వెళ్ళారు. ఎందరో ప్రభువుల్నీ, జమీందారుల్నీ, రాజుల్నీ కలుసుకున్నారు. తమ పాండిత్యం, సాహిత్యవైభవం ప్రదర్శించి సన్మానాలు అందుకున్నారు. ఎవరికీ తలవంచలేదు.

వెంకటగిరి మహారాజుగారికి ఎన్ని అర్జీలో పెట్టుకుంటేనే కాని వారిని కలుసుకోవడం పడలేదు. అలాగే గద్వాల్‌లో చాలా రోజులు వేచివుంటేనే కాని రాజ దర్శనం లభించలేదు. చివరికి ఓ రోజున లభించింది. రాజుగారు చిరునవ్వుతో "కుశలమా?" అని ప్రశ్నించారు. వెంకటశాస్త్రి గారికి చాలా కోపం వచ్చింది. "ఏం కుశలంలెండి! చదువు నేర్పించెను చర్ల బ్రహ్మయశాస్త్రి, వంట నేర్పించె గద్వాల రాజు" అన్నాడు. ఆ మాట వచ్చి ఛెళ్ళున తగిలింది రాజుగారికి. దాంతో ఆయన "క్షమించాలి ఆలస్యానికి" అన్నారు. ఇలా జంకూ గొంకూ లేకుండా అనగలిగిన మహితాత్ములు తిరుపతి వెంకటకవులు.

☆

# చెక్‌డ్యామ్‌తో ఆదాయం పెరిగింది

**ఖమ్మంజిల్లా టేకులపల్లి మండలం గిరిజనులు అత్యధికంగా వున్న ప్రాంతం... జిల్లా కేంద్రానికి సుమారు 70 కి.మీ. దూరంలోనున్న అటవీ ప్రాంతం. ఇక్కడ వాగు వంకలు ఎక్కువ. ఇక్కడి రైతులందరూ గిరిజనులు - వారికున్న తక్కువ విస్తీర్ణం గల భూమి కూడా వర్షాధారంగానే పండాలి.**

2004 సం॥ము వరకు కూడా గ్రామ పంచాయతీకి 2 లేదా 3 చిన్న చెరువులు ఉండేవి. ఇవి మినహా ఏ విధమైన వాన నీటి సంరక్షణ చర్యలు కానీ, కట్టడాలు గానీ, వాటి గురించి అవగాహన లేదు.


ఐ.డబ్ల్యూ.డి.పి. 4 పథకం మంజూరైన పిదప, టేకులపల్లి వాటర్‌షెడ్ పరిధిలో, వాగొడ్డు తండా గ్రామం నందు స్థానిక వాగుపై శ్రీ మూడు దీప్లా గారి భూమి వద్ద రూ.2 లక్షలతో ఒక చెక్‌డ్యాం నిర్మాణం జరిగింది. చెక్‌డ్యాం నిర్మించక ముందు అక్కడ వాగులో వర్షపు నీరు వృధాగా పోయేది. ఆ వాగు పక్కన గల భూములు కేవలం కొంత మేరకు మాత్రమే సాగులోనికి వచ్చేవి. శ్రీ మూడు దీపా అనే రైతు తనకున్న మూడు ఎకరాలలో తగినంత సాగునీరు బోరుయందు లభించక ఒక సీజన్ పంట (వరి) మాత్రమే పండించగలిగాడు. అప్పుడు ఎకరానికి 10 నుండి 12 బస్తాల ధాన్యం పండేది.

చెక్‌డ్యాం నిర్మించిన తరువాత, గత వర్షపు సీజన్ యందు నీరు సమృద్ధిగా లభించి, భూగర్భ జలమట్టం పెంపుదల అక్కడ వున్న 3 బోర్లు, 2 ఓపెన్ బావులలో స్పష్టంగా కనపడింది. ఓపెన్ వెల్‌లో 7 అడుగుల మేర వృద్ధి కనపడింది. పక్కనే ఉన్న 2 బోర్లలో ఎంతసేపు మోటర్ నడిపినా నీరు తరగటం లేదు.

దీని ద్వారా అక్కడ చుట్టుపక్కల ప్రాంతాల రైతులు (యూజర్ గ్రూపు)కు సంబంధించిన 15 ఎకరాలు కూడా వ్యవసాయానికి అనుకూలంగా మారి వరి వేసుకున్నారు. దిగుబడి కూడా ఈ సారి ఎకరానికి 20 నుండి 25 బస్తాలు పండింది. దీనితో రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ముఖ్యంగా అందరూ రైతులు (యూజర్ గ్రూపు) కలిపి సుమారు 4 ఎకరాలు అదనంగా వ్యవసాయ యోగ్యతకు సంబంధించిన భూమి వారికి సాగులోనికి వచ్చింది. అనగా ఎకరానికి 20 బస్తాల చొప్పున 4 ఎకరాలలో 80 బస్తాల వరిధాన్యం అదనంగా పండింది. దీని వలన ఒక పంటకే సుమారు రూ.32,000 అదనపు ఆదాయం, ఆ యూజర్ గ్రూపు రైతులకు లభించింది. ఇది అంతా కూడా చెక్‌డ్యాం వల్లనే సాధ్యమైనది.

దీని వలన అక్కడ రైతులు శ్రీయాసం వెంకన్న, శ్రీయాసం జనార్ధన్, శ్రీయాసం నారాయణ, మూడు దీప్లా, మూడు దేవజా అనే రైతులు చాలా లబ్ధి పొందారు. వాటర్‌షెడ్ పథకం వలన కలిగిన ప్రయోజనం వారి సామాజిక, ఆర్థిక పరిస్థితిలో మంచి మార్పు తీసుకొని వచ్చింది. ఇలాంటి కట్టడాలు ఇంకా ఆ వాగుపై కావాలని, అక్కడి ప్రాంత రైతులు అధికారులను కోరుతున్నారు. ✫





*అన్ని ఇళ్ళకీ మరుగుదొడ్డి సౌకర్యం ఉన్న మొదటి గ్రామపంచాయితీగా కరీంనగర్ జిల్లాలో రామచంద్రాపూర్ విశిష్ట స్థానం సంపాదించుకుంది.*

*సమాజ భాగస్వామ్యం ముఖ్యంగా మహిళల భాగస్వామ్యం పై దృష్టి సారించడం, ...... నిరంతర పర్యవేక్షణ తదితర కారణాలతో గ్రామపంచాయితీ పరిధిలో మరుగుదొడ్ల సౌకర్యం గణనీయంగా పెరిగింది.*

# 'మినీ కేబినెట్' అద్భుతాలను ఆవిష్కరించిన గ్రామం

**కరీంనగర్ జిల్లా కోహెడ మండలం రామచంద్రాపూర్ విజయగాథ**

దాదాపు 80 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రామచంద్రాపురంలో 447 ఇళ్లు, 2100 జనాభా ఉన్నాయి. రామచంద్రాపూరం రోడ్డు కిరువైపుల అందమైన తోటలున్నాయి. రామచంద్రపురం గ్రామం అనుసరించిన 'మినీ కేబినెట్' పాలనావిధానం అద్భుతాలను ఆవిష్కరించింది. పారిశుద్ధ్యం కోసం రాష్ట్రపతి నిర్మలగ్రామ పురస్కారంతో పాటు ఎన్నో ప్రశంసలను గ్రామానికి సాధించిపెట్టింది. గ్రామంలోని మొత్తం 2100 మంది తమ నేత్రదానం చేయటం కూడా రికార్డు సృష్టించింది.

గ్రామపంచాయితీలో మినీ కేబినెట్ విధానాన్ని ప్రవేశపెట్టడం గాంధేయవాద గ్రామీణాభివృద్ధికి దీటుగా ఉంది. ఈ పద్ధతి ప్రకారం వార్డుసభ్యులు ఒక్కో శాఖకు ఒక్కొక్కరు చొప్పున బాధ్యత వహించే మంత్రుల మాదిరి వ్యవహరిస్తారు. ఈ వ్యూహం ఫలించింది. ప్రతి వార్డు సభ్యుడు, సభ్యురాలు తనకు అప్పగించిన ప్రాజెక్టులు సఫలం అయ్యేందుకు గట్టి కృషి చేశారు.

సర్పంచ్ అభిప్రాయం ప్రకారం, నియమిత బాధ్యతల్ని అప్పగించటం వల్ల వార్డు సభ్యులు తమ శక్తిసామర్ధ్యాలను కేంద్రీకరించేందుకు దోహదం చేసింది. ఈ మొత్తం ప్రక్రియను జాగ్రత్తగా పర్యవేక్షించారు. సూక్ష్మస్థాయిలో, అవసరం మేరకు ప్రణాళికలను రూపొందించి, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల సమన్వయంతో మినీ కేబినెట్ అమలుపరిచారు. అభివృద్ధి పథకాలకు మహిళా గ్రామస్తులు సానుకూలంగా స్పందించారు.

గ్రామంలో కొద్ది గుడిసెలే ఉన్నప్పటికీ, వారు కూడా మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. లబ్దిదారులు తమ మరుగుదొడ్ల నిర్మాణంలో ఉపయోగించుకొనేందుకు బ్లాకుల నిర్మాణాన్ని వారే స్వయంగా చేపట్టారు. దీనివల్ల మరుగుదొడ్ల నిర్మాణ వ్యయం గణనీయంగా తగ్గింది.

అన్నా హజారే అభివృద్ధి చేసిన ఆదర్శగ్రామం రాలేగావ్ సిద్ధి మాదిరిగా తమ గ్రామాన్ని తీర్చిదిద్దుకోవాలని రామచంద్రపురం గ్రామస్థులు కలలు కంటున్నారు.



గ్రామంలో దుమ్ము, చెత్తలేని రోడ్లు, సరైన మురుగునీటి పారుదల వ్యవస్థలతో పాటు పాఠశాలలు, అంగన్‌వాడీలతో సహా గ్రామంలోని ప్రతి ఇంటికీ మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పరచుకున్నందుకుగాను, రామచంద్రపురం గ్రామ పంచాయితీకి 2005-06కు గాను రాష్ట్రపతి నిర్మలగ్రామ పురస్కారం లభించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే 'శుభ్రం' పురస్కారాన్ని కూడా 2008కి గాను ఈ గ్రామం గెలుచుకంది.

పాఠశాలల్లో పాఠశాల పారిశుద్ధ్య సంఘాలు ఏర్పాటయ్యాయి. మరుగుదొడ్ల నిర్వహణకుగాను తరచు సమాలోచనలు జరిగేవి. పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ స్వయంగా పారిశుద్ధ్యాన్ని బోధించటం ఇక్కడ విశేషం.

కరీంనగర్ జిల్లా ముస్తాబాద్ మండలంలో గ్రామపంచాయితీ గూడూర్. 256 ఇళ్లు, 1013 మంది జనాభా ఉన్న గూడూర్ పంచాయితీలో అత్యధికులు రైతులు, రైతుకూలీలు. పూర్తి పారిశుద్ధ్య సాధనకు ప్రజా ఉద్యమం చేయాలని గ్రామపంచాయితీ కమిటీ నిర్ణయించింది.

వార్డు సభ్యులు, స్వయం సహాయ బృందాల మహిళలు, యువజన క్లబ్‌లతో ఒక సమావేశాన్ని గ్రామపంచాయితీ ఏర్పాటు చేసింది.

మంచినీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై బాలబాలికలకు అవగాహన కల్పించేందుకు తరచూ క్విజ్, చిత్రలేఖనం వంటి కార్యక్రమాలను చేపడతారు. వీటిని సర్పంచి, పాఠశాల విద్యా సంఘాలే నిర్వహిస్తాయి. తమ ఇళ్ళలో పరిశుభ్రత పాటించటం, పరిశుభ్రత పట్ల అవగాహన పెంచటంలో పిల్లలే ప్రధాన భూమిక పోషిస్తున్నారు.

కమ్యూనిటీ సహకారంతో సంపూర్ణ పారిశుద్ధ్యం సాధన కోసం ఒక కమ్యూనిటీ ప్రచార ఉద్యమం చేపట్టాలని ఈ సమావేశం చర్చించింది. ఇందులో మహిళలు, యువజనులతో సహా కమ్యూనిటీ యావత్తు ప్రచార కార్యక్రమంలోని అన్ని దశలు- ప్రణాళిక, అమలు, పర్యవేక్షణ, మదింపులో పాలుపంచుకోవాలని నిర్ణయించింది.

ఇందుకోసం ప్రజలను చైతన్యపరిచే బాధ్యతను మహిళా బృందాలు, యువజన బృందాలకు అప్పగించింది. బహిరంగ విసర్జన, సారా, పాన్ గుట్కాల వినియోగాన్ని గత ఏడాది అక్టోబర్ 2 నుంచి తమ గ్రామంలో నిషేధించాలని గూడూరు గ్రామ పంచాయితీ వాసులు ప్రతిజ్ఞ చేశారు. మహాత్మాగాంధీ జయంతి రోజున ప్రారంభించిన ఈ కార్యక్రమం కమ్యూనిటి భాగస్వామ్యానికి తార్కాణంగా నిలిచింది.

ప్రచారం ఊపు తగ్గకుండా ఉండేందుకు కమిటి సమావేశాలకు 100 నుండి 200 మంది హాజరవుతూ వుండేవారు. వీరిలో ఎక్కువమంది మహిళలే. సన్నాహక కార్యకలాపాలు, ప్రజలను సంసిద్ధం చేయటం, ఆరోగ్య విద్యా కార్యకలాపాలు నిర్మాణ పనులతో కూడిన ఒక కార్యాచరణ ప్రణాళికను పంచాయితీ స్థానంలో రూపొందించారు. ఇందుకుగాను పంచాయితీ స్థాయిలో మేధోమధన చర్చలు అనేక విడతలుగా జరిగాయి.

గ్రామంలో పారిశుద్ధ్యం స్థితిగతులను అంచనా వేసి మరుగుదొడ్ల నిర్మాణానికి లబ్ధిదారులను గుర్తించేందుకు వీలుగా ఇంటింటికి తిరిగి ఒక సర్వే నిర్వహించాలని పంచాయితీ నిర్వహించింది. ప్రజల తోడ్పాటుతో త్రాగునీటిని శుద్ధి చేసే యూనిట్‌ను కూడా గ్రామంలో నెలకొల్పుకున్నారు. దీనిని స్వయం సహాయక బృందాల మహిళలు నిర్వహిస్తున్నారు. గ్రామస్తులకు 20 లీటర్ల శుద్ధి చేసిన నీటిని ఒక్క రూపాయికే అందించగలుగుతున్నారు.

## పాఠశాల పారిశుద్ధ్య కార్యక్రమాలు

ఈ కార్యక్రమాల ముఖ్యోద్దేశం పాఠశాలలోనూ, పాఠశాల ద్వారానూ పారిశుద్ధ్యాన్ని ప్రోత్సాహించటమే. విలువైన విద్య కోసం ఈ కార్యక్రమాన్ని ఒక బోధనా పరికరంగా రూపొందించుకున్నారు. పరిశుభ్రత, వ్యక్తి ఆరోగ్యాన్ని సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తుంది, పర్యావరణ ప్రాధాన్యత వంటి అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేశారు.

ఈ అవగాహన చివరికి విద్యార్థుల వ్యక్తిగత, సామాజిక జీవనాన్ని ప్రతిబింబించేదిగా వుంటుంది. విద్యార్థులు, అధ్యాపకులు, యూత్ క్లబ్‌ల కళాకారులు ఇంటింటికీ తిరుగుతూ ఆరోగ్యం, పారిశుద్ధ్యాన్ని తెలియచెప్పే పాటలు పాడారు. పరిశుభ్రమైన పర్యావరణ ప్రాధాన్యతను వివరించే నినాదాలు ప్రచారం చేశారు.

## పురస్కారాలు

పారిశుద్ధ్యం, పరిశుభ్రమైన అలవాట్లను ప్రోత్సహించినందుకు గూడూరు గ్రామపంచాయితీ 2008- 09కిగాను కేంద్ర గ్రామీణాభివృద్ధి, త్రాగునీటి నీటి సరఫరా శాఖలో నెలకొల్పిన నిర్మల్ గ్రామ పురస్కారాన్ని అందుకుంది. అలాగే అన్ని నివాసాలకు మరుగుదొడ్లు, కమ్యూనిటి భాగస్వామ్య అంశాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జిల్లాస్థాయిలో ఇచ్చే 'శుభ్రం' పురస్కారాన్ని 2008కి గాను కైవసం చేసుకుంది.

*అనువాదం-* ***యమ్.ఎస్. లక్ష్మి***

# రెవెన్యూ అధికారులకు పేదల భూమి వ్యవహారాలు, చట్టాలపై శిక్షణ

వార్తల్లో 'అపార్డ్'

పేదలకు సంబంధించిన భూమి వ్యవహారాల చట్టాలపై రెవెన్యూ అధికారులకు అవగాహనను, సామర్ధ్యాన్ని పెంచడానికి జూలై 7 నుంచి 9 వరకు ఒక శిక్షణ కార్యక్రమాన్ని 'అపార్ట్' లోని ల్యాండ్ సెల్ నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో 24 మంది పాల్గొన్నారు. వీరిలో 22 మంది పురుషులు కాగా, ఇద్దరు మహిళలు, ఈ 24 మందిలో ముగ్గురు ఎస్.టి., ఒకరు ఎస్.సి. వర్గాలకు చెందినవారు.



**ఈ క్రింది అంశాలపై శిక్షణా కార్యక్రమం జరిగింది**

* రెవెన్యూ పరిపాలనలో సమీకృత గ్రామీణ అకౌంట్ల పాత్ర
* ఎ.పి.వాల్టా చట్టం
* ఎ.పి. ల్యాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ చట్టం, 1905, ఎ.పి.ల్యాండ్ గ్రాబింగ్(ప్రొహిబిషన్) చట్టం, 1982
* రెవెన్యూ పరిపాలనలో మార్పులు, ఎ.పి ఆర్థిక వ్యవస్థ పరిణామాలు
* ప్రభుత్వ భూములను అసైన్ చేయడానికి అవలంబించే విధానం, ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్ చట్టం, 1977 సవరణచట్టం, 2007
* కులం, ఆదాయం, జనన, మరణ తదితర సర్టిఫికెట్ల జారీకి అవలంబించే విధానం
* ఎ.పి, రైట్స్ ఇన్ ల్యాండ్ & పట్టదార్ పాస్‌బుక్‌ల చట్టం - 1971
* ఎ.పి. స్టేట్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కంట్రోల్ ఆర్డర్ 2001 & నిత్యావసర వస్తువుల సమర్ధవంతమైన పంపిణీ
* విపత్తుల నివారణ, నిర్వహణ
* ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌లుగా రెవెన్యూ అధికారుల విధులు బాధ్యతలు

**ఈ శిక్షణ కార్యక్రమం చాలా ఉపయోగకరంగా ఉందని, ముందు ముందు ఈ కార్యక్రమం నిడివి పెంచాలని శిక్షణలో పాల్గొన్న అధికారులు అభిప్రాయపడ్డారు.**

***- టి. నర్మద***





**తూర్పు గోదావరి జిల్లాలో ఆపద్బంధు చెక్కులు అందచేస్తున్న గ్రామీణ నీటి సరఫరా శాఖామంత్రి శ్రీ విశ్వరూప్**

# ప్రతి కుటుంబానికి ఆదాయం పెంచటమే ప్రభుత్వ లక్ష్యం

*భారతదేశం పల్లెల్లోనే నివశిస్తోందని గాంధీ మహాత్ముడనే వారు. ఆ తరువాత, నగరాలు, పట్టణాలు ఎంత పెరిగినా, మన దేశం ఇప్పటికీ పల్లెల్లోనే నివశిస్తోంది. నగర జనాభా కంటే, గ్రామాల్లో నివశించే జనాభానే చాలా ఎక్కువ. అందుకే మన గ్రామాలు అభివృద్ధి చెందితే, మన దేశం అభివృద్ధి చెందినట్లేనని అంటారు. ఈ దృష్ట్యా, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రభుత్వంలో అత్యంత కీలకమైనది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి శాఖకు మంత్రిగా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన శ్రీ వట్టి వసంతకుమార్ తీరికలేని పనులతో ఉండి కూడా 'స్థానిక పాలన' పత్రికకు ప్రత్యేకంగా ఇంటర్వ్యూ ఇచ్చారు. గ్రామీణాభివృద్ధిపై తన కలలను, ఆశలను, ఆశయాల ను ఆయన ఆవిష్కరించారు. ఇంటర్వ్యూలోని ముఖ్యాంశాలు :*



★ *ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామాల పరిస్థితిపై మీ అంచనా ఏమిటి?*

*మంత్రి :* గడచిన ఐదు సంవత్సరాలుగా గ్రామీణ ప్రజల జీవన స్థాయిని మెరుగుపరచడానికి ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం నిరంతరాయంగా, శ్రద్ధగా పనిచేసింది. ప్రత్యేకించి రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు మొదలైన వారందరి జీవన విధానాన్ని మెరుగుపరచడానికి పలు కార్యక్రమాలు చేపట్టటం జరిగింది. ఉచిత విద్యుత్ విధానం మెట్ట ప్రాంత రైతులకు ఎంతగానో మేలు చేసింది. రైతులకి పావలా వడ్డీకి రుణాలు అందజేయటం, కౌలు రైతులని 'రైతు మిత్ర'లుగా ఎంపిక చేసి వారి అవసరాలకు అనుగుణంగా రుణాలు ఇవ్వటం మొదలైన కార్యక్రమాలు గ్రామీణ పరిస్థితుల్లో గణనీయమైన మార్పులు తెచ్చాయి. ప్రత్యేకించి రైతు కూలీలకు సంవత్సరానికి కనీసం 100 రోజుల పాటు ఉపాధి కల్పించే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమాన్ని – రాష్ట్రంలో పెద్ద ఎత్తున చేపట్టటం జరిగింది. దేశం మొత్తం మీద మన రాష్ట్రంలో ఈ కార్యక్రమం చాలా బాగా అమలు జరిగిందనే పేరు వచ్చింది. ఉపాధి హామీ పథకం కింద 50 గ్రామాలలో కూడా పనులు జరిగాయి. ఎస్.సి., ఎస్.టి.లకు ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి.

★ *గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన ఎలా ఉంది? ఇళ్లు, రోడ్లు, వగైరా . . .*



*మంత్రి :* మన రాష్ట్రంలోని గ్రామాల్లో చాలా కాలం పాలు మౌలిక సదుపాయాలను నిర్లక్ష్యం చేయటం జరిగింది. గ్రామీణ ప్రజలకు అన్ని రకాలుగా వసతులు కల్పించాలనే సదుద్దేశంతో గడిచిన 5 సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను పెద్ద ఎత్తున నిర్మించింది. ఈ విషయంలో చాలా ఆదర్శప్రాయమయిన కృషి జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలందరికీ ఒక పక్కా ఇల్లుండాలనే సదుద్దేశ్యంతో అర్హులైన నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయటమే కాక, నివశించడానికి స్థలం లేనివారికి స్థలాలు కూడా మంజూరు చేసి, అందులో ఇళ్లు కట్టుకునే అవకాశం కల్పించాం.

అదే విధంగా, ఎస్.సి., ఎస్.టి. జనాభా ఉండే ఆవాసాల్లో చాలా కాలంగా మౌలిక వసతులు కరువయ్యాయి. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయటమే కాక, రోడ్లు, డ్రెయినేజి సౌకర్యాల నిమిత్తం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింది పలు కార్యక్రమాలు చేపట్టి, ఆయా వసతులు కల్పించాం. రోడ్డు వసతి లేని గ్రామాలన్నిటినీ గుర్తించి, రాబోయే మూడేళ్లల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సంపూర్ణమైన రోడ్డు సదుపాయాలను పూర్తి చేయాలని నిర్ణయించాం. ఇందుకు 1500 కోట్ల రూపాయల బడ్జెట్‌ని కేటాయించాం.

అంతేకాక, గ్రామాల్లో నివశించే ప్రజలకు సరైన శ్మశాన వాటికలు లేవని కూడా ప్రభుత్వం గుర్తించింది. పల్లపు ప్రాంతాల్లో ఉన్న శ్మశాన వాటికలను మెరక చేయటానికి అనుమతి ఇవ్వటం జరిగింది. రోడ్డు సదుపాయం లేని శ్మశాన వాటికలకు రోడ్లు వేయటానికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద అనుమతి ఇచ్చాం.

ఇప్పటికే ఉన్న కాలనీల్లో డ్రెయినేజి సదుపాయం లేని చోట్ల కచ్చా డ్రెయిన్లు ఏర్పాటు చేయటానికి, సింగిల్ లేయర్ మెటల్ రోడ్లు నిర్మించటానికి చర్యలు చేపట్టాం.

★ *ఈ ఏడాది గ్రామాల పరిస్థితిలో ఏ విధమైన మార్పులు తేవాలనుకుంటున్నారు?*

*మంత్రి :* ఈ ఏడాది రైతు కూలీలకు 6000 కోట్ల రూపాయలతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉపాధి కల్పించటం మా ప్రధాన లక్ష్యం. ఇందుకు ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో పని చేస్తోంది. మన రాష్ట్రంలో సామాజిక తనిఖీని చక్కగా అమలు చేయటం వల్ల ఈ పథకానికి మంచి పేరు వచ్చింది. సామాజిక తనిఖీని ఇంకా పకడ్బందీగా అమలు చేయటం ద్వారా, పథకంలో అమలు చేయటం ద్వారా, పథకంలో అవకతవకలకి ఏ మాత్రం ఆస్కారం లేకుండా చేయాలని కృషి చేస్తున్నాం. తద్వారా నిజమైన నిరుపేదల జీవితాలు బాగుపడతాయి.

ఈ పథకాన్ని పర్యవేక్షించడానికి, అక్రమాలను వెలికితీసి బాధ్యుల పై చర్య తీసుకోవడానికి మండలస్థాయిలో నిఘా బృందాలను ఏర్పాటు చేస్తున్నాము. అవకతవకలకు పాల్పడే అధికారులపై, వారిని వెనుక ఉండి నడిపిస్తున్న నాయకులపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయాలని ముఖ్యమంత్రిగారు ఆదేశించారు. మండలాలను గ్రేడుల వారీగా విభజించి పథకం అమలు తీరుతెన్నులను పరిశీలిస్తూ, పనులు పూర్తయిన వెంటనే అధికారులు తనిఖీ చేపట్టవలసి ఉంటుంది. ఈ విధంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవటం ద్వారా పథకాన్ని చక్కగా అమలు చేస్తాం.

అంతేకాక, గ్రామాల్లో కలుషిత నీరు తాగటం వలన ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రతి గ్రామానికీ పరిశుభ్రమైన మంచినీరు అందించటం ప్రభుత్వ లక్ష్యం. ప్రతి మండలంలో ఒక గ్రామం వంతున రాష్ట్రంలోని 1100 గ్రామాల్లో మినరల్ వాటర్ అందించే కార్యక్రమాన్ని ఈ ఆగస్టు 15 నుంచి ప్రారంభించబోతున్నాం.

రాష్ట్రంలో రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడానికి చిన్నచిన్న కమతాల ద్వారా సాధ్యం కాదనే ఉద్దేశ్యంతో, సహకార వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టాలని నిర్ణయించాం. అయితే, రైతులు ఇష్టపడి, స్వచ్ఛందంగా ముందుకొచ్చిన పక్షంలోనే ఆయా గ్రామాల్లో సహకార వ్యవసాయ విధానాలను ప్రయోగాత్మకంగా చేపడతాం. అటువంటి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతాం.

***★ ఈ ఐదేళ్ల పదవీకాలంలో మీ విజన్ ఏమిటి? ఐదేళ్లు పూర్తయ్యే సరికి గ్రామాలు ఎట్లా ఉండాలనుకుంటున్నారు?***

***మంత్రి :*** రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శగ్రామంగా మార్చేస్తామని గొప్పలు చెప్పలేను కానీ, ఎంత పెద్ద ఎత్తున వీలయితే, అంత పెద్ద ఎత్తున



గ్రామాల అభివృద్ధికి కార్యక్రమాలు చేపడతాం. ప్రతి కుటుంబానికి ఆదాయ వనరులను పెంచటమే మా ప్రాధాన్యత. ఈ లక్ష్యం కోసమే ప్రభుత్వం పనిచేస్తుంది.

***★ మీ చదువు, జీవితం, మీకు స్ఫూర్తినిచ్చిన వ్యక్తులు, మీ జీవితాశయం మొదలైన వాటి గురించి వివరించండి.***

***మంత్రి :*** మహారాష్ట్రలోని అకోలాలో ఉన్న పంజాబ్‌రాక్ కృషి విద్యాపీఠ్‌లో అగ్రికల్చర్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తిచేశాను. తరువాత ఆంధ్రా యూనివర్సిటీలో ఎం.బి.ఎ. చేశాను. అదే యూనివర్సిటీలో ఎం.బి.ఎ.లో లెక్చరర్‌గా పనిచేశాను. చిన్నప్పటి నుంచి ఎన్.ఎస్.యు.ఐ., యువజన కాంగ్రెస్‌లలో చురుగ్గా పనిచేస్తూనే ఉన్నాను.

తరువాత ఆక్వా కల్చర్‌లో చేపట్టాను. అఖిలభారత ఆక్వా కల్చర్ రైతుల సంఘానికి అధ్యక్షుడిగా ఉన్నాను. ఒకసారి ఉత్తమ ఆక్వా కల్చర్ రైతుగా జాతీయ స్థాయిలో అవార్డు వచ్చింది. దీన్ని ముంబైలోని బిసిఎఆర్ ఇన్‌స్టిట్యూట్ ప్రదానం చేసింది.

మాది చాలాకాలంగా రాజకీయ కుటుంబ నేపథ్యం ఉన్న కుటుంబమే. మా తాతగారు అంటే మా అమ్మ నాన్నగారు శ్రీ పసల సూర్యచంద్రరావుగారు సంయుక్త మద్రాసు రాష్ట్ర శాసనసభకు డిప్యూటీ స్పీకర్‌గా పనిచేశారు. అంతేకాక, ఆయన సంగీత, సాహిత్యాలు, నాటక కళలపై మంచి అవగాహన ఉంది. 'నాట్యకళ' అనే మాస పత్రిక నడిపేవారు. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీకి ఛైర్మన్ కూడా ఆయన పనిచేశారు. మా నాన్న శ్రీ పార్థసారథిగారు ఎం.ఎల్.సి.గా ఎన్నికయ్యారు. అంతేకాక ఆయన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి ప్రధాన కార్యదర్శిగా, పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పనిచేశారు. రైతులకు కనీస మద్దతు ధరలను నిర్ణయించే అధికారం కలిగిన జాతీయ వ్యవసాయ ధరల కమిషన్‌లో ఆయన సభ్యునిగా కూడా పనిచేశారు.

ఇటువంటి రాజకీయ నేపథ్యం నుంచి వచ్చిన నేను మొదటిసారిగా 2004లో శాసనసభ్యునిగా ఎన్నికయ్యాను. 1979లో యువజన కాంగ్రెస్‌లో ప్రస్తుత మన రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖరరెడ్డిగారు పరిచయమయ్యారు. అప్పటి నుంచీ ఆయన నాకు మంచి మిత్రులు, మార్గదర్శకులు నా ఫిలాసఫర్ కూడా ఆయనే. ఇక స్ఫూర్తినిచ్చే వ్యక్తుల విషయానికొస్తే, మా ఇద్దరికీ గొప్ప స్ఫూర్తినిచ్చింది స్వర్గీయ ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ. నా ఖాళీ సమయాల్లో వివిధ విషయాలపై అవగాహన కలిగించే పుస్తకాలు, ఫిక్షన్ చదువుతుంటాను. ప్రజలకి సేవ చేయటమే నా జీవితాశయం.

*– గొట్టిపాటి సుజాత*

# ‘కృష్ణాష్టమి’

## పండుగలో దాగిన రహస్యాలు



‘ఇదేమిటి? పుట్టీ పుట్టగానే తల్లిదండ్రుల్ని విడిచి యశోదా నందుల వద్దకొచ్చేసాడా? దొంగతనమే వృత్తిగా గోపకులం నిండుగా ‘దొంగ’ అనే పేరుని సంపాదించుకున్నాడా? ‘బక’ అనే పేరున్న రాక్షసుణ్ణి చంపించాడా? ‘కాళీయు’డనే పాము తన మడుగులో కాలక్షేపం చేస్తూంటే వాణ్ణి మర్దించి మడుగునుండి వెళ్లిపోయేలా చేసాడా? అన్నిటికీ మించి ఒక కన్యని ఎత్తుకుపోయి పెళ్లాడాడా? ఇలాంటి కృష్ణుడి నుండి నేర్చుకోవలసింది ఙంది కూడానా? ఒక్క మాటగా చెప్తే ఈయన పేరట ‘కృష్ణాష్టమి’ అనే పండుగని ఏర్పాటు చేయడం కూడ దండుగే’ అని వాదించేవాళ్లు ఉన్నారు లోకంలో.

దీనిక్కారణం కృష్ణుని గురించి తెలుసుకుందామనే ధ్యాస వారికి లేకపోవడమూ – ఇలాంటి చరిత్రే కృష్ణుడికి ఙంటే ఆయన పేరిట ఓ పండుగని ఎందుకు పెట్టారా? అని కొద్దిగానైనా భాగవతాన్ని చదువుదామనే ఊహ లేకపోవడమున్నూ. మంచిదే. ఇప్పుడైనా నాలుగు విశేషాలని తెలుసుకుందాం!

### మూడు జన్మల తల్లిదండ్రులు

దేవకీ వసుదేవులనే దంపతులు శ్రీహరి గూర్చి తపస్సు చేసారు. ఆయన ప్రత్యక్షమయ్యాక ‘నీతో సమానుడైన వాడు మూడు జన్మల్లో వరుసగా మాకు పుత్రుడు కావా’లని వరమడిగారు. వాళ్ళు చేసిన తపఃస్థాయిని గమనించి కాదనే వీలులేని శ్రీహరి ‘సరే!’ అన్నాడు గాని, తనతో సమానుడెవరా? అని ఆలోచించి ‘ఇక తానే పుత్రునిగా పుట్టదలిచాడు’.

ఆ వరం ప్రకారమే మొదటి జన్మలో దేవకీ వసుదేవులే పృశ్నిసుతప దంపతులుగా పుడితే తాను ‘పృశ్ని గర్భుడు’ గా పుట్టాడు. రెండవ జన్మలో ఆ దేవకీ వసుదేవులే కశ్యపుడూ, అదితి దంపతులుగా పుడితే తాను ‘వామనుడు’గా జన్మించాడు. ఇక మూడవ జన్మలో దేవకీ వసుదేవులకే ‘కృష్ణుడు’గా పుట్టవలసిన ఆయన ‘శంఖ చక్ర గదా ఖడ్గా’లని నాలుగు చేతుల్లోనూ ధరించి పీతాంబరంతో చక్కని తిరునామంతో శ్రీమహావిష్ణు రూపాన్ని చూపుతూ (తన తల్లిదండ్రులకి ఈ మూడవ జన్మతో మోక్షాన్ని అందిస్తూ వెంటనే తన రూపాన్ని తొలగించుకుని బాల కృష్ణునిగా మారిపోయి తనని యశోదా నందుల వద్దకి తీసుకుని పోవలసిందన్నాడు. కాబట్టి కృష్ణుడు పుట్టీపుట్టగానే తలిదండ్రుల్ని వీడి వెళ్లిపోలేదు. శ్రీహరి యదార్థ రూపాన్ని వాళ్లకి చూపిస్తూ మోక్షాన్ని ప్రసాదించి, తానెందుకు భూమికి అవతరించాడో ఆ పనిని నెరవేర్చడం కోసం యశోదానందుల వద్దకి వెళ్లిపోయాడు.

### వృత్తి ‘దొంగతనమా?’

తాను సాక్షాత్తు పరమాత్మే – అనుమానం లేదు. తాను పుట్టీ పుట్టగానే తనకి పాలిచ్చి చంపవచ్చిన పూతనని చంపాడు. అటూ ఇటూ చెట్లరూపంలో నిలబడిన రాక్షసులిరువురి మధ్యనా వెళ్తూ ఇద్దరికీ మోక్షాన్ని అనుగ్రహించాడు. తనని చంపవచ్చిన సుడిగాలి రాక్షసుడు తృణావర్తుడనేవాణ్ణి అవలీలగా చంపాడు. ఇవన్నీ మనుష్యుడు కూడ సాధించలేక పోతూంటే, పుట్టి ఇంకా వయసురాని పిల్లవాడొకడు అడ్డూ, ఆపూ, అలసటా లేకుండా చేస్తూంటే ఆ గోకులంలో ఉన్న పిల్లలూ పెద్దలూ అందరూ తనని భయభక్తులతో ఉంచేస్తారేమోనని కావాలని తాను గోపబాలురతో సహవాసం ప్రారంభించాడు. ‘వాడు సామన్యుడు కాదని వారించినా వినని బాల్యవయసులో ఉన్న పిల్లలంతా తన చుట్టూ చేరగానే వాళ్లందరినీ ఆకర్షించేందుకై వాళ్ల వినోదం కోసం ‘పాలూ, పెరుగుల దొంగతనం’ ప్రారంభించాడు.

కృష్ణుడు ఏ యింట ఏ చిలిపి పనిని చేస్తే ఆ ఇంటివాళ్లకి కలిసొస్తూన్న కారణంగా వాళ్లంతా ఓ చిలిపి ఫిర్యాదుని చేసారు కృష్ణుని మీద యశోదకి. ఈ ఫిర్యాదు ఎంత ఆశ్చర్యంగానూ, అర్థవంతంగానూ ఉందో గమనించాలి.

'ఓ యమ్మ ! నీ కుమారుడు
మా యిండ్లను పాలు పెరుగు మననీడమ్మ !
పోయెద మెక్కడి కైనను
మా యన్నల సురభులాన మంజుల వాణీ !'

'నీ కుమారుడు (నీకు – యశోదవైన నీ కుమారుడు – మన్మధుడు లాగా వాన్నవాడు, కావచ్చేమో గాని) మా యిళ్లలో మా జీవనాధారమైన పాలనీ, పెరుగునీ అసలు ఉంచనీయడం లేదు– ఇళ్లకి తిరిగి అమ్ముకునేందుకు వీలే లేకుండా చేస్తున్నాడు. ఇలాగే అయితే మేం ఎక్కడికైనా వెళ్లిపోతా'మని పై పద్యభావం.

లోకంలో ఎక్కడైనా/ఎవరి పిల్లవాడైనా ఇలాటి చేయరాని పనులు చేస్తూంటే ఏమంటాం? 'నీ పిల్లవాణ్ణి త్రోవలో పెట్టుకో!' అనే ఓ హెచ్చరికని చేస్తారు తప్ప, నీ పిల్లవాడి ఆగడాలని భరించలేక పోతున్నాం కాబట్టి, మేం ఎక్కడికైనా వెళ్లిపోదలిచా' మని అననే అనరు. మన ఇళ్లలో కూడ తల్లులు ఏమంటూ వాంటారు? 'వీడి అల్లరిని భరించలేక పోతున్నాం– ఎక్కడికైనా పారిపోతే బాగుండు' ననిపిస్తోందనరూ? నిజంగా పారిపోతారా? ఇదంతా ఆ పిల్లవాడు చేస్తున్న చూపుతున్న ముద్దూ ముచ్చట్లకి పట్టిన ఓ అద్దం లాంటి మాటలన్నమాట! అందుకని గోపకాంతల ఆలోచన – కృష్ణుడు దొంగతనం చేస్తూ తమకి కష్టాన్నీ, నష్టాన్నీ కలుగ జేస్తున్నాడనేది కానే కాదు. 'ఆ కృష్ణుడు మా యిండ్లకి వస్తూనే ఉండాలి. చిలిపి చేష్టల్ని చేస్తూనే ఉండాలి. మేమిలాగ నీకు చెప్పుకుంటూ ఆనందపడుతూ ఉండాల్సిందే'నని చెప్పుకోవడం దీనిలో భావమన్నమాట! అందుకని కృష్ణుడు చేసింది వెన్న దొంగతనం, పాలు,పెరుగుల దొంగతనం కాదు. గోపబాలకుల గోపికాకాంతల హృదయాల దొంగతనమన్న మాట.

## బకాసురుణ్ణి చంపించాడా ?


ఒకరిని చంపడమనేది నేరమైతే, చంపడానికి కావలసిన వాతావరణాన్ని సిద్ధం చేయడం, దగ్గర వాండి మరీ చంపించడం అనేవి చంపడం కంటే కూడ గొప్పనేరాలు. మరి అలాంటి బకాసురుణ్ణి చంపించాడనేది కృష్ణుని మీద అభియోగం.

'రోజుకి ఒక యింటి చొప్పున ఒక్కొక్కరు, తనకి ఎంత ఆహారం కావాలో అంత ఆహారాన్నీ సిద్ధం చెయ్యాలనే ఒక ఆజ్ఞ బకాసురునిది. వాడి దౌర్జన్యానికి భయపడి, ఏం చేస్తాడోననే ఆందోళనతోనూ, నిస్సహాయతతోనూ ఆ ఏకచక్రపుర వాసులంతా వాడి ఆజ్ఞని దలదాల్చి వాడికి మాంసభోజనాన్ని అలా పంపిస్తూనే వాన్నారు. కృష్ణుడు తన మేనత్త అయిన కుంతికి ధైర్యాన్ని కల్గించి 'ఇలా పరాన్న భుక్కులుగా జీవించే అలవాటున్న వాళ్లని పోషించడమనేది సరైన విధానం కాదని' నిరూపించవలసిందిగా భీముణ్ణి పంపి వాణ్ణి సంహరింపజేయవలసిందిగా బుద్ధి పుట్టించాడు. దాంతో భీముడు బకాసురుణ్ణి వధించాడు.

దేశానికి క్షేమం జరగాలంటే లోకంలో ఉన్న అందరూ శ్రమించాల్సిందే తప్ప, ఒకరు శ్రమిస్తూంటే అందరి శ్రమనీ ఏ ఒక్కడో దోచుకుని తాను సోమరిగా ఉంటూ దౌర్జన్య బుద్ధితో ప్రపంచాన్ని ఏలడం సరికాదని కృష్ణుడు చెప్తున్నాడన్నమాట. ఎంతటి గొప్ప సందేశమిది! కృష్ణునికి బుద్ధిబలం ఉంది. భీమునికి శరీరబలం ఉంది. ఈ రెండూ కలిసి బకాసురుణ్ణి నామరూపాలు లేకుండా చేయగలిగాయి. కాబట్టి వ్యక్తికి శరీరబలంతో పాటు బుద్ధిబలం తోడైతే ఏదో కార్యాన్ని సాధించాలనే ఆలోచన కలిగి సోమరితనం పోతుందన్నమాట. అంతే తప్ప ఇది వధ కానేకాదు.

## కాళియ మర్దనం. .

ముందు పై కథని విందాం. ఆ మీదట ఆ కథలో దాగిన అంతరార్థాన్ని చూద్దాం! కాళియుడనే పేరుగలిగిన పాము ఒక మడుగులోన తన భార్యలతో ఉంటుంది. పాములకి నోట నిరంతరం ఊరేది విషమే అయిన కారణంగా ఆ మొత్తం మడుగంతా విషమయమయింది. మెల్లగా దానికి పేరు కూడ 'కాళియ హ్రద' (కాళియుడనే పేరున్న పామున్న మడుగు) మని అయింది. ఎన్నో ఆవులు ఆ నీటిని త్రాగడానికి వచ్చి మృత్యువుని కొని తెచ్చుకుంటూండేవి. గోవులే తమ జీవనాధారం కావడంతో అక్కడి గోపబాలుర నిరాశ, గోపికల నిరుత్సాహం కృష్ణుడికి బాధ కల్గించాయి.



వెంటనే మడుగులో దూకి కాళియుణ్ణి మర్దించి మడుగునుండి వాణ్ణి భార్యలతో సహా వెళ్లిపోయేలా చేసాడు కృష్ణుడు.

## లో కథ. .

ఎప్పుడైనా లో విశేషం చాలా గొప్పది. ఒక కథని విన్నప్పుడు ఆ కథని మనం మన జీవితానికి అన్వయించుకోవాలి. అప్పుడే నిగ్గు తేలుతుంది. కథ ఎవరికో చెందినది కాదనీ, అది మనకి సంబంధించిందే అనీ అర్థమౌతుంది.

కాళియుడు ఒక పాము. ఆ కాలియుడెవరో కాదు. లోకంలో ప్రతి వ్యక్తీ ఒక కాళియుడే – అంటే పాములాంటి వాడే. ఇదేమిటనుకోవద్దు. పాము ఎలాగైతే తానొకచోట భద్రంగా ఉండి తన వద్దకి వచ్చిన వాళ్లని కాటేసి ఆత్మరక్షణ చేసుకుంటుందో అలాగే కాళియుడు కూడ తనని చంపి తినే గరుత్మంతుని భయం లేని 'కాళియహ్రదం'లో ఉండి తన వద్దకొచ్చిన వాళ్లకి హాని చేస్తూండేవాడు. లోకంలో వ్యక్తుల ప్రవర్తన కూడ ఇంతే. హానిని చేయదలిచిన ప్రతివ్యక్తీ ముందుగా తన భద్రతని గమనించుకుని తనకి కష్టం ఏ మాత్రమూ కలగదన్నవేళ నిశ్చయంగా ఎదుటివ్యక్తికి హానిని (ఆలోచనతోనో – తన చాడీల మాటల ద్వారానో– చేతల ద్వారానో) తలపెడుతూనే ఉంటాడు. ఆ హానిని తలపెట్టడానికి కారణాలు – (తనకున్న అసూయ, తన గొప్పదనాన్ని గౌరవించడం లేదనే ఆత్మ న్యూనతాభావం, లేదా తనని వ్యతిరేకిస్తున్నాడు కాబట్టి ముప్పు తిప్పలు పెట్టాలనే ఊహ... వంటివి ఏమైనా) కావచ్చు.

పాము ఎలా నిడుపు శరీరాన్ని కల్గి వాంటుందో వ్యక్తి కూడ అంతే. పాముకి నిరంతరం విషం ఎలా ఊరుతూనే ఉంటుందో అదే విధంగా దుర్మార్గునికి కూడ దురాలోచనలనేవి హాని తలపెట్టాలన్నప్పుడు నిరంతరాయంగా కలుగుతూనే వాంటాయి. అవకాశం వచ్చినప్పుడు పాము ఎలా కాటు వేయడానికి భయపడదో అలాగే దుర్మార్గుడు కూడ సరైన స్థితిలో కాటువేయక మానడు.

పాము తన కుబుసాన్ని ఎలా ప్రతి నెలరోజులకీ విడుస్తుందో, ఆ విడిచే వేళ తన కుబుసం తననుండి విడివడడం కోసం – దగ్గరగా ఉండి తన శరీరంమీది కుబుసాన్ని వీడిపోజేయగల వృక్షాల కోసం ఎలా వెతుకుతుందో, ఆ కాలంలో 'ఇక ఎన్నడూ ఎవరికీ తన కష్టం రానే రారాదని, ఎంతగా అనుకుంటుందో అలాగే దుర్జనుడికి కూడ దుఃఖం లేదా అనారోగ్యం లేదా ఏదో విధమైన బాధ గాని వచ్చినవేళ ఆ బాధ తీరేంతవరకూ 'ఎవరికీ హానిని చేయనే రా' దనే పశ్చాత్తాపం కలిగి తీరుతుంది.

ఇక తన కుబుసం పూర్తిగా తొలిగిన వేళ పాము మళ్లీ పడగనెత్తి ఎవరిని చంపాలా? అని బుసకొట్టినట్టుగా, వ్యక్తి కూడ తనకి అనారోగ్యం, ఆందోళన వంటివి తొలిగిన వేళ ఎవరికీ హానిని చేయకూడదని నిశ్చయించుకున్న తానే మరుక్షణంలో పూర్వపు హానికరమైన బుద్ధినే కలిగి ఉంటాడని చెప్తోంది.

ఇలాంటి పాము(ల) ఆత్మకథే కాళియమర్దన మంటే. అంటే వ్యక్తులమైన మన జీవిత చరిత్రయేనన్నమాట. ఆ కాళియుణ్ణి కృష్ణుడు మర్దించినట్టు మననీ ఆయన కష్టాలతో మర్దిస్తాడనేది యదార్థం. కాబట్టి ఎవరికీ హానిని తలపెట్టరాదని గ్రహించాలి. కాలియుడు ఒక హ్రదంలో నివసించాడంటే మనం కూడ సంసారమనే హ్రదంలో ఉన్నామని (మడుగులో వాన్నామని) గ్రహించాలి. దాన్నుండి ఉద్ధరింపబడాలంటే కృష్ణుడే (శ్రీహరి) శరణ్యమని భావించాలన్న మాట.

## రుక్మిణీ వివాహం

దీనికి కూడ పై కథని వింటే తప్ప లోభావం అర్థం కాదు. ఆ పై కథని సమగ్రంగా వినని కారణంగానే కృష్ణుని మీద ఓ దురభిప్రాయం ఏర్పడి రుక్మిణిని ఎత్తుకుపోయి వివాహం చేసుకున్నాడనే నిందని వేస్తోంది లోకం.

రుక్మిణికి కృష్ణుని గుణగణాలని వినగానే భర్తగా చేసుకోవాలనే తలపు కలిగింది. అతణ్ణి గురించి ఆలోచిస్తున్న కొద్దీ వలపు పెరిగింది ఆయన మీద. ఈ దశలో రుక్మిణి తండ్రి 'రుక్మి' అనేవాడు తనకి స్నేహితుడైన శిశుపాలుడికి రుక్మిణిని కట్టబెట్టాలని భావించాడు. శిశుపాలునిలో ఒక్కటంటే ఒక్క సుగుణం లేదని తెలియని ప్రదేశం లేదు. ఆ కారణంగా శిశుపాలుణ్ణి ఇష్టపడడం లేదని ఆమె తన సోదరునికి స్పష్టంగా చెప్పింది. అయినా మిత్రునికి తాను మాట ఇచ్చిన కారణంగా శిశుపాలునితో వివాహం తప్పదన్నాడు రుక్మి. పుత్రుని మాటని కాదనలేని స్థితిలో తండ్రి ఉన్నాడు తప్ప, కూతురి అభిప్రాయాన్ని మన్నించే ఆలోచనలో ఆయన లేడు. దాంతో రుక్మిణి తనకి బాగా విశ్వాసియైన బ్రాహ్మణోత్తముని వద్దకి వెళ్లింది. ఆయన పేరు 'అగ్నిద్యోతనుడు'.

తన అభిప్రాయాన్నంతా ఆయనకి వివరించి చెప్పింది. కృష్ణుడు పతికాక పోయినా, శిశుపాలుడే పతి అయినా తనకి మరణమే శరణ్యమని పల్కింది. వివాహానికి మరి రోజులలోనే వ్యవధి ఉన్న కారణంగా తొందరగా తన సందేశాన్ని ఆయనకి విన్పింపవలసిందని ప్రార్థించింది. ఆయన కూడ ఈమె నడవడికని ఎరుగున్నవాడు కాబట్టి, శిశుపాలుని లక్షణాలు తెలిసున్నవాడు కాబట్టి, శీఘ్రంగానే కృష్ణుని వద్దని బయలుదేరాడు.

రుక్మిణి మనసులో ఆందోళన ప్రారంభమైంది – వివాహానికి ఒక్క రోజు మాత్రమే వ్యవధి ఉన్న కారణంగా. అనుకున్నట్టుగానే రుక్మిణి సందేశమందిన కృష్ణుడు, రుక్మిణి చెప్పిన చోటుకే వచ్చి రుక్మిణిని తీసుకుపోయి అడ్డొచ్చిన వారితో యుద్ధాన్ని చేసి గెలిచి వివాహమాడాడు ఆమెని. ఇదీ పై కథ.

## లో విశేషం

వివాహమనేది శరీరానికి మరో శరీరంతో ఏర్పడవలసిన – ఏర్పరచవలసిన బంధం కాదు. మనసుని మనసుతో లగ్నం చేసి ఐక్యం (ఒక్కటిగా) చేయాల్సిన బంధం. అందుకే వివాహానికి 'లగ్నం' (ఏకాగ్రబుద్ధిని దంపతుల్లో ఒకరి మీద ఒకరికి ఏర్పాటు చేయడం) అనే పేరు పెట్టారు పెద్దలు.

అలాంటి పవిత్ర వివాహానికి అడ్డు తగిలినవాడు రుక్మి. కేవలం మిత్రునికి వివాహం చెయ్యాలనే తపనే తప్ప 'తన కూతురి భవిష్యత్తు ఎలా ఉంటుంది?' దనే ఊహ ఏ రేఖా మాత్రమూ వానిలో లేదు. అందుకే రుక్మిణి మీద ఒత్తిడిని తేసాగాడు. ఆ ఒత్తిడే అగ్నిద్యోతనుణ్ణి ఆశ్రయించే స్థితికి తెచ్చింది రుక్మిణిని. ఉమామహేశ్వరులని ప్రార్థించి కృష్ణునితోనే వివాహం కావాలని ప్రార్థించే స్థితికి తెచ్చింది కూడ.

రుక్మిణీ సందేశపు సారాంశం ఒకే వాక్యం నిజానికి. 'కృష్ణా! నీ స్పర్శలేని శరీరం, నిన్ను చూడని కన్నులు, నీ గురించి వినని చెవులూ, నీ అధరాన్ని పొందని జిహ్వ, నీ వనమాలా పుష్ప సుగంధాన్ని ఆఘ్రాణించని ముక్కు వ్యర్థం' అని. ఈ శరీరం – కన్నులూ – చెవులూ – నాలుకా – ముక్కూ అనే ఐదింటినీ జ్ఞానేంద్రియాలని చెప్పింది శాస్త్రం. ఆ ఐదూ సార్థకం కావాలంటే అది కృష్ణుడిడైన నీతో వివాహమైన పక్షంలోనే సుమా! అలా కానినాడు నాకున్న పంచజ్ఞానేంద్రియాలూ ఉండి శూన్యమే (లేనట్లే అవుతుంది) అనేది ఆమె అభిప్రాయం. జ్ఞానేంద్రియ శూన్యురాలైన ఆమెని జ్ఞానేంద్రియవతిగా చేయాలంటే పరిష్కారం – ఆమెని వివాహమాడడమే – అని భావించిన కృష్ణుడు, రుక్మిణీదేవి చెప్పిన చోటుకి రానే వచ్చాడు.

ఆమెని తీసుకునిపోతున్న వేళ ఎదురొచ్చిన రాజులతో యుద్ధాన్ని చేయనే చేసి, వీరోచితంగా ఆమెని పరిగ్రహించాడు తప్ప, అది దొంగతనం కిందికి రానే రాదు. అంటే వివాహమనేది పంచేంద్రియాల ఇష్టంతో సాగాలనేది లో భావం.

## ఇంకా లో విశేషం

ప్రతి వ్యక్తికీ ఉండే మనసు పరిపరి విధాల ఆలోచింపచేస్తూ మనిషిని ఎటో తీసుకుపోతూ ఉంటుంది. అయితే ఈ మనసుని అదుపు చేయవలసిన బాధ్యత బుద్ధికుంది. ఆ బుద్ధి పరమేశ్వరుని మీదికి మళ్లితే ఏ వ్యక్తీ నేరానికి పాల్పడడు.

ఇక్కడ మనసు వంటివాడు రుక్మి. అందుకే అనేక ఆలోచనలు చేసి బుద్ధి వంటి రుక్మిణిని పరమాత్మవైపు కాక జీవాత్మ అయిన శిశుపాలుని వైపుకి మరల్చదలిచాడు. అయితే రుక్మిణి మాత్రం గురువుని ఆశ్రయించి పరమాత్మనే పొందగల్గింది. కాబట్టి బుద్ధి అనే గురువు ద్వారా పరమాత్మని పొందాలనేది దీనిలోని రహస్యం తప్ప కృష్ణుడు ఎత్తుకు పోయాడనేది ఈ కథా సారాంశం కాదు. శ్రీకృష్ణ శ్శరణ మ్మమ!!

– డాక్టర్ మైలవరపు శ్రీనివాసరావు

# కూలీ రైతుగా మారిన వేళ రతనాలు పండిన నేల

**బండలు, గచ్చపొదలతో నిండిన భూమిలో కర్రపెండలం గుబుర్లు పెంచగలమని వారేనాడూ కలగనలేదు. అసలు ప్రభుత్వం తమకొక భూమినిచ్చి ఆ భూమికి హక్కుదారులని చేసిందనే విషయాన్నే మర్చిపోయారా భూమి పుత్రులు. దొరికీ దొరకని పనులతో, చాలీచాలని కూలీతో రోజులు గడిపేవారు. 'ఇందిర ప్రభ' పథకంలో లబ్ధిదారులయ్యే వరకు తాము రైతులం అనిపించుకోగలమని వారు ఊహించలేదు. తూర్పు గోదావరి జిల్లా నీటియాజమాన్య సంస్థ అందించిన ప్రోత్సాహంతో ఉద్యమించి తమ భూములను బాగు చేసుకొన్నారు. ఎవ్వరూ ఊహించని విధంగా రాతినేలలో రతనాలు పండిస్తున్నారు రంగంపేట మండలం, కోటపాడు గ్రామం రెండవ బ్లాకుకి చెందిన మంది లబ్దిదారులు.**

ప్రభుత్వం తమకు కేటాయించిన 51.25 ఎకరాల భూమిని 4.34 లక్షల రూపాయిలతో అభివృద్ధి చేసుకొన్నారు. కొండపై కురిసిన వర్షాన్ని ఎక్కడికక్కడ ఆపుచేయడానికి నీటి కుంటలు తవ్వుకొన్నారు. సారవంతమైన మట్టి కొట్టుకొని పోకుండా వీరు నిర్మించుకున్న రాతికట్టలు చూపరులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. కర్రపెండలం, నువ్వులు, అరటి, కాయగూరల తోటలు వంటివి సాగు చేయడం ద్వారా తమ బతుకు తెరవులను మార్చుకుని ఎంతో మంది పేద రైతుకూలీలకు ఆదర్శప్రాయులయ్యారు.

## కల నిజమైంది - భూమి అభివృద్ధి చెందింది

ఇందిరప్రభ పథకానికి తేటగుంట ఒకటవ బ్లాకు ఎంపిక చేయబడినప్పుడు గుట్టలతో, బండరాళ్ళతో, దట్టమైన పొదలతో నిండివున్న భూమిలో అరటి తోట సాగు చేయగలనని ఆ రైతు అనుకోలేదు. జిల్లానీటి యాజమాన్య సంస్థ తనకు తోడ్పాటునందిస్తానని చెప్పినా నమ్మలేదు. కానీ నేడు అతని పొలంలో అతి సున్నితమైన అరటి మొక్కలు బారులుతీరి చూపరులను ఆకర్షిస్తూంటే అతను సాధించిన విజయంతో ఇతర రైతులకు ఆదర్శప్రాయుడైనాడు. అతనే కాకర కృపారావు.

ఎసైన్డ్ భూములు పట్టాదారులంతా రెండేళ్ళ క్రితం వరకూ ప్రభుత్వమిచ్చిన భూమి వున్నా లేనట్లే అనుకున్నారు. ఈ భూమికి చెందిన కాకర కృపారావు కూలిపనులకి వెళ్ళేవాడు. ఇందిరప్రభ పథకం మంజూరైనప్పుడు జిల్లానీటి యాజమాన్య సంస్థ ఇచ్చిన తోడ్పాటుతో, నమ్మకంతో పనులు ప్రారంభించాడు. ఎంతో కష్టపడి బండలు తొలగించాడు, తుప్పలు కొట్టుకున్నాడు. అతని కృషి ఫలించి గతంలో ఎన్నడూ లేని విధంగా నేడు అరటి తోట సాగు చేస్తున్నాడు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన రైతులు కూడా కాయగూరలు, ప్రత్తి, జొన్న పంటలు కూడా వేయగలిగారు. వృధాగా పోతున్న వాగుకు మధ్యలో రాక్‌ఫిల్ డ్యాంలు కట్టుకొని నీటి ప్రవాహవేగాన్ని దిశని మార్చుకొని తమ దశ మార్చుకోగలిగారు. కృపారావు లాంటి లబ్ధిదారులు మొత్తం 15 మంది తమ 6.19 హెక్టార్ల భూమిని 1.88 లక్షలతో అభివృద్ధి చేసుకొని బ్లాకుల వారికి ఆదర్శంగా నిలిచారు.

## ఒకప్పుడు కంటతడి - నేడు సిరుల మడి

ప్రభుత్వం పట్టాలిచ్చిన భూములు టేకు, జీడిమామిడి వంటి పండ్ల మొక్కలు పెంచుకోవడానికే గానీ లేత మొక్కలు పెంచడానికి అనువుగా ఉండవనే అపోహని తొలగించాడు తేటగుంట-1 బ్లాకుకి చెందిన కాకర కృపారావు అనే ఆదర్శ రైతు. రెండేళ్ళ క్రితం వరకు గచ్చపొదలతో, రాళ్ళతో చిందరవందరగా, ఎగుడు, దిగుడుగా ఉన్న తన 1.50 ఎకరాల భూమిలో క్రమశిక్షణతో నిల్చున్న సైనికుల వలే ప్రత్తి మొక్కలను వరుసగా నాటి ఇతర రైతులకి ఆదర్శప్రాయుడయ్యాడు.

తేటగుంట-1 బ్లాకులో మొత్తం 6.10 హెక్టార్ల భూమిని 15 మంది 1.88 లక్షల రూపాయలతో అభివృద్ధి చేసుకున్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ తోడ్పాటుతో భూమి అభివృద్ధి పనులు చేపట్టారు. కొండపై కురిసిన వర్షం క్రిందికి పోకుండా నీటికుంటలు, రాక్‌ఫిల్‌డ్యాంలు నిర్మించుకున్నారు. రాతి కట్టలు కట్టుకుని నేలకోత నివారించుకున్నారు. కృపారావు చేసిన కృషి చూసిన మిగిలిన రైతులంతా తమ భూములలో సాంప్రదాయసిద్ధమైన పంటలు కాక, వినూత్న పంటలు వేశారు. ఒకప్పుడు



బీడుభూమిగా ఉన్న తేటగుంటని నేడు ప్రతి పంటను సాగుచేయగల భూమిగా మార్చుకున్నారు.

### పరిగెత్తే నీటికి పగ్గాలు - బంజరు భూమిలో లాభాలు


కొండపై కురిసిన వర్షం వాగుద్వారా వృధాగా క్రిందికి పోవడం ఏళ్ళ తరబడి చూస్తున్నారా రైతులు. అసలే వర్షపాతం తక్కువగా ఉండటం, పైగా కొద్దోగొప్పో కురిసిన వర్షం కూడా వృధాగా పోవడం చూసి నిట్టూర్చడమే తప్ప నీటి వృధాని ఏ రకంగా అరికడదాము. ఆ నీటిని ఏ విధంగా ఉపయోగించుకుందామనే ఆలోచన ఎవ్వరూ చేయలేదు.

బంజరు భూముల అభివృద్ధి పథకం-2 కి ఎంపికైన గంగవరం మండలం నెల్లిపూడి గ్రామానికి చెందిన వాటర్‌షెడ్ లబ్ధిదారుడైన గొర్రుముచ్చి కనకం ముందడుగువేసి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రోత్సాహంతో తన పొలంలో 16 వేల రూపాయలతో చిన్న ఊట కుంట (మినీ పెర్క్యులేషన్ టాంకు) తవ్వుకుని వృధాగా పోతున్న వాగునుండి మళ్ళింపు కాలువ ద్వారా నీటిని మళ్ళించి తన ఊట కుంట నింపుకున్నాడు. దాని ఫలితంగా బీడువారిన అతని 14 ఎకరాల భూమిలో పొగాకు, కర్రపెండలం పంటలను వేసుకున్నాడు. దానితో ఎన్నడూ లేని విధంగా అతని భూమి కళకళలాడింది. ఇతని కృషిని స్ఫూర్తిగా తీసుకొని మరో నలుగురు రైతులు కూడా తమ భూములలో చిన్న ఊట కుంటలు తవ్వుకుని నీటిని నిల్వ చేసుకున్నారు. వీరందరి కృషి వలన ఎన్నో ఏళ్ళుగా వృధాగా పోతున్నా వాగు నీటిని తమ పొలాల వైపు మళ్ళించుకుని, నిల్వ చేసుకొని తమ భూములకు నీరందించుకోగలగడమే గాక, భూగర్భంలో తేమని పెంచుకోగలిగారు. దీనివలన వారి పంటభూములే గాక చుట్టుపక్కల వున్న భూములకు కూడా నీటిని అందించగలిగారు.

### సమిష్టి కృషి ఫలితమే పచ్చటి తివాచీ

పచ్చని తివాచీ పరచినట్లుండే ఈ నువ్వుచేను జగ్గంపేట మండలం రామవరం ఒకటవ బ్లాకు రైతులు ముగ్గురు ఉమ్మడిగా చేసిన కృషి ఫలితం. పైకి పల్లపునేలలా కనిపిస్తున్నప్పటికీ, ఒకప్పుడు ఎత్తుపల్లాలతో, గుట్టలు, పొదలతో కూడి, నీటి సదుపాయం ఏ మాత్రం లేని ఈ భూమిని ముగ్గురు కార్యసాధకులు పట్టుదలతో కృషిచేసి సాగు భూమిగా మార్చారు. వారే ఇజ్జిన బుల్లి వీర్రాజు, ఇజ్జిన కాటం స్వామి, ఇజ్జిన చిన్న కాటం స్వామి. ఇందిర ప్రభ పథకానికి తమ 6 ఎకరాల భూమి ఎంపికైనప్పుడు వారిలో ఆశ చిగురించింది. పట్టుదల పెరిగింది. కలసికట్టుగా కృషిచేస్తే సాధించలేనిదేదీ లేదని నిరూపించారీ రైతులు.

ఎందుకూ పనికిరాని బీడు భూమిని కష్టపడి చదును చేశారు. దుక్కి దున్నారు. కురిసిన వాననీటిని నీటికుంటలు తవ్వుకొని ఎక్కడికక్కడ ఇంకింపచేశారు. దానితో నువ్వుపంట వేయడానికి సాహసించారు. ఎండిన మోళ్ళతో నిండి ఉన్న ఆ భూమిని పచ్చని తివాచీలా మార్చారు. ఇతర రైతుల కి మార్గదర్శకులయ్యారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహకారంతో రామవరం బ్లాకులో ఉన్న 27 మంది రైతులు తమ 13.80 హెక్టార్ల భూమిని 4.35 లక్షల రూపాయలతో అభివృద్ధి చేసుకోవడానికి సిద్ధమయ్యారు. సమిష్టికృషితో సాధించలేనిదేదీ లేదని నిరూపించారు.




### పేదల చెలకల్లో తీపి మొలకలు

ఇందిర ప్రభ పథకంలో లబ్ధిదారులంతా ఉమ్మడి కృషి చేస్తూ అద్భుతాలు సాధిస్తున్నారు. పెద్దాపురం, గండేపల్లి మండలాలలో 541 మంది షెడ్యూలు కులాల లబ్ధిదారులు 750 ఎకరాల భూమిలో రూ.1,27,78,000 నిధులతో భూమి అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. దీనిలో ఎస్.సి. కార్పోరేషన్ సౌజన్యంతో 71 బోర్ల సదుపాయం కల్పించడం జరిగింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఎస్.సి. కార్పోరేషన్‌ల ఉమ్మడి సహకారంతో ఈ బోర్లకు విద్యుత్ సదుపాయం కల్పించడానికి పనులు జరుగుతున్నాయి. ఏ.పి. ఎం.ఐ.పి. నిధులతో ఈ బోర్లకు పైపులైనులను ఏర్పాటుచేసి బిందుసాగు పద్ధతిలో చెరకు పంట సాగు చేయడం జరుగుతుంది. సామర్లకోటలోని దక్కన్ సుగర్స్ వారు రాయితీపై ప్రోత్సాహకాలు (ఇన్ పుట్స్) అందించడానికి ముందుకు వచ్చారు. వచ్చే రెండు నెలల్లో మొత్తం 750 ఎకరాలు చెరకు సాగుతో భూమి బంగారం కానుంది.

పెద్దాపురం మండలంలోని వాలు తిమ్మాపురం గ్రామంలో 11 మంది లబ్ధిదారులు 15 ఎకరాల భూమిలో ప్రయోగాత్మకంగా బిందు సాగు పద్ధతిలో చెరకు పంటను సాగు చేస్తున్నారు. ఆర్థిక భారం తక్కువగా ఉండటంతో ఇందిరప్రభ భూముల్లో ఈ బిందుసాగు ద్వారా చెరకు పండించుకోవటానికి సిద్ధపడ్డారు. ఈ బ్లాకులో చేసిన ఈ అద్భుత ప్రక్రియ ఇతర మండలాల్లోని రైతులను కూడా ఆకర్షించి వారు కూడా మెట్టభూముల్లో చెరకు పండించడానికి ముందుకొచ్చారు.

*Printed & published by Phanikumar, Commissioner, on behalf of Andhra Pradesh Academy of Rural Development, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. A.P. Published at Andhra Pradesh Academy of Rural Development, Rajendranagar, Hyderabad-30, Rangareddi. Editor : Phani Kumar*


కృష్ణాష్టమి పండుగలో దాగిన రహస్యాల కోసం
ల ఎలి ఎజీల్ల ....



Printed at: Caxton Offset Pvt. Ltd., Hyd.